మాయలేక గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
20-10-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 262 పేజీలు: 12 వెల: 8.00

ఇండియా కూటమికి సీట్ల కేటాయింపులు

కిమ్ రాజ్యంలోకి ద.కొరియా డ్రోన్ 5లో

# విశాఖను ఆర్థిక రాజధాని చేస్తా

## అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దుతా

## ఒక చరిత్రను తిరిగి రాస్తున్నాం

## సిఆర్‌డిఎ బిల్డింగ్ పనులను పునఃప్రారంభించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను సిఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. సిఆర్‌డీఎ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండ రాయుని పాలెం వద్ద పనులు ప్రారంభించారు. భవన ప్రాంగణంలో సిఎం చంద్రబాబు మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. రూ.160 కోట్లతో గతంలో టిడిపి హయంలో ఏడంతస్తుల్లో సిఆర్‌డిఎ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటా యించారు. ఆర్కిటెక్చరల్ పినిషింగ్స్ , ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు.


శనివారం అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభ కార్యక్రమంలో పూజలు చేస్తున్న చంద్రబాబు

చరిత్రను తిరగరాసేందుకు మనమంతా ఇక్కడ సమావేశ మయ్యాం. రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దిన ఘనత మాదే. శంషాబాద్ విమానాశ్రయానికి 5వేల ఎకరాలు ఎందుకని అందరూ ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డు పడే వారు ప్రతిచోటా ఉంటారు. అమరావతి రైతులను ఒప్పించి భూమి సేకరించాం. రాజధాని సమాజహితం కోసం మీరంతా భూములు ఇచ్చారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరించాం. మహిళా రైతులు వైఎస్సార్సీ ప్రభుత్వంపై గట్టిగా పోరాడారు. రాష్ట్రానికి మధ్యలో >>2


శనివారం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న లంకా దినకర్

## స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలతో

# 20 సూత్రాల కార్యక్రమం

### - చైర్మన్ లంకా దినకర్

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047 అమల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో రూపొందిస్తున్న స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల సాధన దిశగా 20సూత్రాల కార్యక్రమం అమలు చేయడం జరుగు తుందని ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్‌గా >>2

# ఇసుక సినరేజి విధానం రద్దు: సిఎం

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు లభ్యత పెంచేందుకు సినరేజి రద్దు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికలో ప్రకటించారు. ట్రాక్టర్లు, ఎడ్లబళ్లలో నదులు, వాగులు, వంకల నుంచి ఎవరైనా ఎంత ఇసుక కావాలంటే అంత తీసుకుని వెళ్లవచ్చని స్పష్టంచేశారు. సినరేజి రద్దు వల్ల ప్రభుత్వానికి రూ.200 కోట్ల నష్టం వస్తుందని కానీ ప్రజలకు ఉచితంగా ఇవ్వాలనే లక్ష్యం ముందు ఆ భారం చిన్నదేనని ఆయన పేర్కొన్నారు. పైగా ఇసుక బాధ్యత లభ్యత పెరిగితే నిర్మాణరంగం వేగం పుంజుకుంటుందన్నారు.

సినరేజి వల్ల ప్రభుత్వానికి ఏర్పడే నష్టం నిర్మాణరంగ కార్యకలాపాలు పెరగడం వల్ల వచ్చే జీఎస్టీ రూపంలో భర్తీ అవుతుందని తెలిపారు. లారీల్లో 40 టన్నులకు మించి ఇసుక తీసుకెళుతున్నా అధిక లోడ్ పేరుతో జరిమానాలు విధజంచబోమని తెలిపారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో జరిగిన పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఇసుక, మద్యంలో ఎవరూ వేలు పెట్టవద్దని ఆయన మరోసారి స్పష్టంచేశారు. సహకార సంఘాలకు ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. అప్పటి వరకు రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర >>2

# పాఠశాల విద్య జిఒ 117 రద్దు

## వచ్చే విద్యా సంవత్సరంనుంచి అమలు

## ప్రతి మేజర్ పంచాయతీలో ఒక మోడల్ ప్రాథమిక పాఠశాల

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో పాఠశాల విద్యలో అల్లకల్లోలం సృషించిన జిఒ-117ను వచ్చే విద్యా సంవత్సరం నుంచి రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తరగతుల విలీనం, ఉపాధ్యాయుల సర్దుబాటు టీచర్లకు వారానికి 42 పీరియడ్ల బోధన, ప్రాథమిక స్థాయిలో 20 మందికి ఒక టీచర్ లాంటి వాటిని అమలు చేసేందుకు తీసుకొచ్చిన ఈ జిఒతో పాఠశాల విద్య సర్వనాశనమైంది. గత ఎన్నికల సమయంలో ఈ జిఒను రద్దు చేస్తామని ఎన్డీయే కూటమి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి దీన్ని రద్దు చేసి, ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుసుకునేందుకు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో డైరెక్టర్ విజయరామరాజు శుక్రవారం ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో విలీనం చేసిన 3,4,5 తరగతులను వెనక్కి తీసుకుంటే విద్యార్థులు, ఉపాధ్యాయులకు కలిగే ఇబ్బందులు తల్లిదండ్రులనుంచి వచ్చే అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ప్రతి మేజర్ పంచాయతీలోనూ ఒక మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు డైరెక్టర్ వెల్లడించారు. యాప్‌లను వీలైనంత వరకు సరళీకరించి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. నవంబరు 11న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల దినోత్సవం, నవంబరు 14న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల మెగా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని వెల్లడించారు.

**విద్యాహక్కు చట్టం 2009 పటిష్టంగా అమలు చేయాలి**

రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం 2009 అమలుకు సంబంధించి గత ప్రభుత్వ జిఒ నెంబర్ 24 రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు సంబంధించి నూతన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఎపి తల్లిదండ్రుల సంఘం అధ్యక్షుడు మలిరెడ్డి కోటా రెడ్డి, అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్,నరహరి, జి.ఈశ్వరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత విద్య అందించే విద్య హక్కు చట్టం 2009 రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేసేందుకు పూనుకోవాలని ఇందుకు సంబంధించి వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాము. విద్యా హక్కు చట్టం 2009 ని రద్దు చేస్తున్నట్లు విద్యార్థి తల్లిదండ్రులు ఫీజులు చెల్లించాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు చేస్తున్న బూటకపు ఈ ప్రచారాన్ని విద్యార్థి తల్లిదండ్రులు గమనంలో ఉంచుకోవాలని డబ్ల్యూఆర్‌ఐటి పెటిషన్ నెంబరు. 5264 ,5333 ఆఫ్ 2023 రాష్ట్ర హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పులో అడ్మిషన్లు పొందిన పిల్లలకు తల్లిదండ్రులను పీజులు చెల్లించమని ఎక్కడ ఆదేశించలేదు. ఏ ప్రైవేటు విద్యా సంస్థ అయినా విద్యార్థి తల్లిదండ్రులను బలవంతం, ఒత్తిడి, చేస్తే సంబంధిత డిఇఒ ఎంఇఒలకు చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్ క్రింద ఫిర్యాదు చేయాలని విద్యార్థి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

గత ప్రభుత్వం విద్యా హక్కు చట్టం 2009 పథకం రాష్ట్రంలో అమలుకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు విద్యార్థి తల్లిదండ్రుల ఒత్తిడితో అమలుకు పూనుకుంది. నూతన ప్రభుత్వాన్ని విద్యార్థి తల్లిదండ్రులుగా మా విన్నపం ప్రభుత్వం రంగ విద్య సంస్థలను బలోపేతంచేయాలని, పాఠశాల విద్యాశాఖ, విద్య హక్కు చట్టం 2009 నిబంధనలకు వ్యతిరేకంగా ట్రస్టు సొసైటీ యాక్ట్ విరుద్ధంగా వేల రూపాయల పీజులు వసూలు చేస్తూ పాఠశాలలు నడుపుతున్న, లేబర్ యాక్ట్ విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై ఉక్కుపాదం మోపాలని విద్య హక్కు చట్టం 2009 ద్వారా పేద మధ్యతరగతి పిల్లలకు ఉచిత విద్య చట్టాన్ని పకడ్బంధీగా ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నామన్నారు.



## మానవ వనరుల సృష్టి

# ఎన్డీఏ లక్ష్యం

### జాతీయ అభ్యాస సప్తాహ సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** జాతీయ అభ్యాస వారోత్సవాల సందర్భంగా శిక్షార్థులు కొత్తకొత్త ఆలోచనలు, ఒరవడులను సృష్టించుకోవాలని, మిషన్ కర్మయోగి ద్వారా దేశ అభివృద్ధికి చోదకశక్తిగా మారే మానవవనరులను సృష్టించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని ప్రధానిమోడీ అన్నారు. వారంరోజులపాటు కొనసాగే అభ్యాస సప్తాహం ద్వారా వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు అనువైన ఒరవడులను అలవరుచుకోవాలని 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా భారత్ నిలవాలన్న ఆకాంక్ష ప్రతి ఒక్కరిలో నిలవాలని ఆయన సూచించారు. సృజనాత్మక ఆలోచనలు, ప్రజా ప్రయోజనాల వైఖరికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అభ్యాసకులకు సూచించారు.

పౌరసేవల శిక్షణా సంస్థలు అంటే సివిల్ సర్వీసెస్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్‌లు తాము నేర్చుకున్న అంశాలను ప్రతి ఒక్కరికి అందించాలని, ప్రపంచంలోనే అత్యుత్తమమైన కార్యాచరణలు అమలు చేయాలనికోరారు. ప్రపంచాన్ని ఏలుతున్న కృత్రిమ మేధను వినియోగించుకోవాలని, స్ఫూర్తిప్రదాయక భారత్ నిర్మాణానికి కృత్రిమ మేధ అవసరమన్నారు. ప్రపంచానికి నేడు ఒక్కటే ఎఐ అయితే భారత్‌కు మాత్రం రెండు ఎఐలని అన్నారు. ఒకటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాగా రెండోది యాస్పిరేషనల్ ఇండియా అని రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ఆధునిక పరిజ్ఞానం అలవరుచుకోవాలన్నారు. అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగిన కర్మయోగి సప్తాహ్ కార్యక్రమంలో ఆయన ప్రధాన ప్రసంగంచేసారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తే మన దేశ పురోగతిని ఆపడం ఎవరి తరం కాదన్నారు. పదేళ్లలో ప్రభుత్వ ఆలోచనా విధానం మార్చేందుకు అనేక చర్యలు తీసుకున్నామని, ఆప్రభావం ఇపుడు ప్రజల్లో కనిపిస్తోందన్నారు. డిజిటల్ విప్లవం, సోషల్‌మీడియా ప్రభావం వల్ల సమాచార సమానత్వం అనవాయితీ అయిందని ప్రధాని అన్నారు.

కృత్రిమ మేధలో సమాచార ప్రాసెసింగ్‌కూడా పౌరులకు సమాచారం అందించడం కూడా అంతే సులువుగా మారుతోందన్నారు. పెరుగుతున్న అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సివిల్ సర్వెంట్‌లు తమను తాము ఆధునిక సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఇందుకోసం మిషన్ కర్మయోగి ఎంతో సాయపడుతుందని చెప్పారు. మిషన్ కర్మయోగి ప్లాట్‌ఫామ్‌పై ప్రారంభించిన ఐగాట్ ప్లాట్‌ఫామ్‌ను ప్రశంసించారు. 40 లక్షలమందికిపైగా ప్రభుత్వ ఉద్యోగులు ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసుకున్నారని, 1400కిపైగా కోర్సులు అందు >>2

## కర్నూలు జిల్లాలో విద్యార్థినిపై

# ప్రేమోన్మాది ఘాతుకం

### బాలికచేత పురుగుల మందు తాగించి యువకుడు పరార్

### ఆస్పత్రికి తరలిస్తుండగా బాలిక మృతి, దర్యాప్తు చేస్తున్న పోలీసులు


అశ్వని(ఫైల్)

**ఆదోని,అక్టోబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెండు చోట్ల మహిళలపై దాడి జరగడం దారుణం. ఒకటి కడప జిల్లాలో ఇంటర్ విద్యార్థినిపై విఘ్నేష్ అనే విద్యార్థి పెట్రోల్ పోసి నిప్పంటించాడు. మరొకటి కర్నూలు జిల్లా ఆదోని డివిజన్‌లోని ఆస్పరి మండలం నగరూరు గ్రామంలో విద్యార్థినికి పురుగుల మందు పట్టించి ప్రేమోన్మాది హత్య చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. నగరూరు గ్రామానికిచెందిన అశ్విని అనే అమ్మాయి పత్తికొండ మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంచదువుతుంది. దసరా పండుగ విద్యార్థిని ఇంటికి వచ్చింది. ఆ విద్యార్థినిని సన్నీ అనే విద్యార్థి ప్రేమపేరుతో వేధించేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో కూడా ఆ విద్యార్థిని నేను చదువుకోవాలి ప్రేమించనని స్పష్టంగా చెప్పి పలుమార్లు మందలించడం జరిగింది. దీంతో కోపంతో రగిలిపోయిన విద్యార్థి అదునుచూసి దారుణా నికి పాల్పడ్డాడు. ఆ శనివారం విద్యార్థిని తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లడంతో ఇంట్లో విద్యార్థిని ఒంటరిగా ఉందని తెలుసుకుని సన్నీ ఆమె ఇంట్లోకి ప్రవేశించి నన్ను ప్రేమించకపోతే చంపేస్తానని వెంటతెచ్చుకున్న పురుగుల మందు డబ్బాతో బెదిరించాడని అప్పటికీ ఆ విద్యార్థిని ఆ ప్రేమోన్మాది మాటలు లెక్కచేయకపోవడంతో ఆమె నోట్లో బలవంతంగా పురుగుల మందుపోసి అక్కడి నుంచిపరారయ్యాడు. తల్లిదండ్రులు ఇంటికి వచ్చి చూసేసరికి కుమార్తె చావుబతుకుల్లో అపస్మారక స్థితిలో పడిఉంది. జరిగిన సంఘటన గురించి విద్యార్థిని తల్లిదండ్రులకు సన్నీ అనేవాడు బలవంతంగా పురుగుమందు తాగించాడని చెప్పింది. దీంతో తమ కూతురిని వైద్యం కోసం తల్లిదండ్రులు ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

విద్యార్థిని మృతదేహాన్ని పరిశీలించేందుకు వచ్చిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌తో విద్యార్థిని తండ్రి వీరేష్ మాట్లాడుతూ తమ కూతురు అశ్వినిని సన్నీ అనే విద్యార్థి గత కొద్దిరోజులుగా ప్రేమించాలని వేధించేవాడని తమ కూతురు ప్రేమించకపోవడంతో ఈ సంఘటన జరిగిందని వివరించాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుని పోలీసులు గాలిస్తున్నారు.

## కడప జిల్లాలో బాలికకు నిప్పంటించిన యువకుడు 3లో

# దేవుని దర్శనాలకు ధోకా లేదు!

## ఇక వారంలో ఆరు రోజులు సిఫార్సులే 6లో

## ఎమ్మెల్యే లేఖలకు టిటిడిలో మరింత ప్రాధాన్యత

# కొండపై 'దారి'లేని వాహనాలు

## ఎక్కడ నిలపాలో తెలియక భక్తుల అవస్థలు

## ప్రతిపాదనల్లోనే పదేళ్లుగా మల్టీలెవెల్‌పార్కింగ్ నిర్మాణం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండి ప్రతిరోజూ వస్తున్న భక్తుల సంఖ్య లక్షమందికిపైగా చేరింది.ఇదే సమయంలో కొండపైకి చేరుతున్న యాత్రికుల వాహనాలు రెట్టింపవుతున్నాయి. ఎప్పుడో మూడుదశాబ్దాల క్రిందట తిరుమలలో పార్కింగ్ ప్రాంతాలే నేటికీ అరకొరగా ఉండటంతో వాహనాల సంఖ్యకు తగ్గట్లు పార్కింగ్ స్థలాలు లేకపోతోంది. దీంతో ఉన్న నిర్దేశిత స్థలాల్లోనే యాత్రికులు వాహనాలు పార్కుచేస్తే ఆ తరువాత వచ్చే వాహనాలను రోడ్లపైనే నిలిపి దర్శనాలకు వెళ్లడం, వసతి కోసం విచారణ కార్యాలయాల వద్ద వేచివుండటం జరుగుతుంది. దీనివల్ల ప్రధాన ప్రాంతాల్లో నిత్యం వాహనాల అడ్డదిడ్డపార్కింగ్‌తో అటు యాత్రికులేగాక ఇటు టిటిడి అధికారులు కూడా రాకపోకలు సాగించేందుకు తలనొప్పి ఎదుర్కోవాల్సివస్తోంది. ఈ నేపథ్యంలో తిరుమలకొండపైకి యాత్రికుల రద్దీని దశాబ్దకాలం క్రిందటే (2013వ సంవత్సరంలోనే)గుర్తించిన అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ కనుమూరి బాపిరాజు తిరుమలలో మల్టీలెవల్‌పార్కింగ్ సదుపాయం కల్పించాలని ప్రతిపాదించారు. దీనిపై అప్పటి టిటిడి ఇంజనీర్లు కూడా కార్యాచరణ రూపొందించి ప్రణాళికలు సిద్ధంచేశారు. ఆ తరువాత ఆ ధర్మకర్తలమండలి రద్దవ్వడంతో ఈ ప్రతిపాదనలు చెత్తబుట్టలోకి వెళ్లాయి. ఆ తరువాత వచ్చిన టిటిడి ధర్మకర్తలమండళ్లు ఎవరూ కూడా యాత్రికుల వాహనాల పార్కింగ్ పై దృష్టి సారించలేదు. దీంతో యధాతధంగా కొండపై ట్రాఫిక్ సమస్యతోబాటు పార్కింగ్ సమస్య కూడా యాత్రికులు ఎదుర్కొంటున్నారు. అప్పట్లోనే యాత్రికుల రద్దీని బట్టి తిరుమలలో సప్తగిరి విశ్రాంతి భవనం, పిఎసి 1ప్రాంతం, ఏటిసి, ముళ్లగుంట, మేదరమిట్ట, పాపవినాశనం మార్గంలో మల్టీలెవల్ పార్కింగ్ నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు చేశారు. ఆ తరువాత ఇదేమీ కార్యరూపం దాల్చలేదు.

**సరైన పార్కింగ్ ప్రాంతాలే కరువు!:**

తిరుమల ప్రపంచప్రసిద్ధ పుణ్యక్షేత్రం, యాత్రాస్థలం కూడా. ఇక్కడకు దేశవిదేశాలనుండి భక్తులు నిత్యం సాధారణ రోజుల్లోనూ ఒకలక్షమంది వరకు వస్తున్నారు. ప్రత్యేక పర్వదినాల్లో,విశేషమైన రోజుల్లో 1.30లక్షలమందివరకు వస్తుంటారు. తిరుమలకువస్తున్న భక్తులు తమ మొక్కుబడుగా కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకుంటారు. భక్తుల కానుకల ద్వారానే ఏటా టిటిడి వార్షిక ఆదాయం బడ్జెట్ రూపొందిస్తారు. ఏటా 5వేలకోట్ల పైమాటగానే ఉన్న టిటిడిబడ్జెట్‌లో యాత్రికుల అవసరాలకు >>2

## విశాఖ శారదాపీఠం స్థలం

# అనుమతి రద్దు

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ శారదా పీఠాన్ని ఎపి ప్రభుత్వం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ పీఠానికి గత ప్రభుత్వంలో కేటాయించిన 15 ఎకరాల స్థలం అనుమతిని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.విశాఖలో 15 ఎకరాల స్థలాన్ని శారదా పీఠానికి అప్పటి ప్రభుత్వం నామ మాత్రపు ధరకు అందించింది. అక్కడ 15 ఎకరాల స్థలం విలువ మార్కెట్ రేటును బట్టి రూ.15లక్షల నామమాత్రపు ధరకు శారదా పీఠానికి జగన్ ప్రభుత్వం ఇచ్చింది.అప్పట్లో ఈ వ్యవహారంపై తీవ్ర విమర్శలు తలెత్తాయి.ఈ క్రమంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈస్థలంపై దర్యాప్తుచేపట్టింది. దర్యాప్తు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా స్థలం అనుమతులను ప్రభుత్వం రద్దు చేసింది.ఈ అనుమతులు రద్దుతో పాటు తిరుమల కొండపై నిబంధనలకు విరుద్ధంగా శారదా పీఠం చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టిటిడి ఆదేశించింది.

## బద్వేలు దుర్ఘటనపై

# సిఎం ఆగ్రహం

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** బద్వేల్‌లో ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్‌తో దాడి ఘటనపై సిఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. డిజిపితోను, బద్వేలు పోలీసు అధికారులతో సిఎం చంద్రబాబు ఫోన్లో మాట్లాడారు. దాడిలో గాయపడిన విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని, నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు.ఈ ఘటనలో ఇంకా ఎవ్వరి ప్రమేయం ఉన్నా వదిలి పెట్టవద్దన్నారు. బద్వేల్‌లో ఇంటర్ విద్యార్థినిపై పెట్రోలు పోసి తగలబెట్టిన ఘటన పట్ల >>2



శనివారం మలావిలోని రాధాకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## బీమాపై జిఎస్టీ హేతుబద్ధీకరణకు
# జిఓఎం సిఫారసు
### జిఎస్టీ మండలిదే ఇక తుదినిర్ణయం

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** జీఎస్టీ పన్నుశ్లాబుల హేతుబద్దీకరణపై నియమించిన మంత్రుల బృందం(జిఓఎం) సుదీర్ఘ అధ్యయనంతర్వాత తన నివేదికను అందచేసింది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఉన్న జీఎస్టీ మండలి ఈ నివేదికను వచ్చే సమావేశంలో చర్చించి తుదినిర్ణయం ప్రకటిస్తుంది. ఐదులక్షల కవరేజి వరకూ ఉన్న బీమా ప్రీమియంకు జిఎస్టీని మినహాయించాలని నిర్ణయించారు. అలాగే 20 లీటర్ల ప్యాకేజ్డ్ తాగునీటి సీసాలు, సైకిళ్లపై పన్నురేట్లు తగ్గించాలనిసూచించింది. అలాగే పాఠశాల విద్యార్థులు వినియోగించే ఎక్స్‌ర్‌సైజ్ నోట్‌బుక్స్‌పై జీఎస్టీని ఐదుశాతానికి తగ్గించాలని సూచించింది. అలాగే హైఎండ్ రిస్ట్‌వాచీలు, ఖరీదైన బూట్లపై 28శాతం జీఎస్టీ విధించాలని సూచించింది. బీహార్ డిప్యూటి సిఎం సామ్రాట్ చౌదరి అధ్యక్షతన ఉన్న మంత్రుల బృందం కొన్ని ఉత్పత్తులపై పెంచాలని, మరికొన్నింటిని హేతుబద్దీకరించాలని సూచించింది. ఈ ప్రక్షాళనతో సుమారు 22 వేల కోట్ల రాబడి మిగులు ఉంటుందని అంచనా వేసింది. ఆరోగ్యబీమా ఐదులక్షల కవరేజి ఉన్న ప్రీమియంలపై పూర్తిగా తొలగించాలని సూచించిన జిఓఎం సీనియర్ సిటిజన్లకు ఉన్న బీమా ప్రీమియంలపై ఎలాంటి పన్నులు వేయకూడదని వెల్లడించింది. తుదినిర్ణయం మాత్రం జిఎస్టీ మండలి తీసుకోవాలి. అలాగే జీవితబీమా ప్రీమియంలపై 18శాతం జీఎస్టీని వసూలుచేస్తున్నారు. మంత్రుల బృందంలోని ప్రతిసభ్యుడు కూడా ప్రజలకు పన్నులనుంచి ఉపశమనం కల్పించాలని చూస్తున్నారని సీనియర్ సిటిజన్లపై ఎక్కువ ఫోకస్ పెంచామన్నారు. ఇందుకు సంబంధించి జీఎస్టీ మండలికి సమగ్ర నివేదిక ఇచ్చామని, నిర్ణయం మండలిదేనన్నారు. రూ.15వేలకుపైబడి ఉన్న పాదరక్షలు ప్రత్యేకించి షూలపై జీఎస్టీని పెంచాలనిసూచించింది. అలాగే 25 వేలకు పైబడిన రిస్ట్ వాచ్‌లపై 18నుంచి 28శాతానికి జీఎస్టీని విధించాలని సూచించింది. ఇక ప్యాకేజి డ్రింకింగ్ వాటర్ 20 లీటర్ల సీసాలూపైవాటికి కేవలం ఐదుశాతంమాత్రమే విధించాలని, ప్రస్తుతం ఉన్న 18శాతాన్ని కుదించాలని సూచించింది. సైకిళ్లపై ఉన్న 12శాతం రేటు నుకూడా ఐదుశాతానికి తగ్గించాలని, అయితే ఆ సైకిల్‌ధర పదివేలరూపాయలకు మించకూడదని సూచించింది. ఇక విద్యార్థులు ఎక్కువగా వినియోగించే నోట్‌పుస్తకాలపై 12 శాతంనుంచి ఐదుశాతానికి జీఎస్టీని కుదించాలని కూడా జీవోఎం సూచించింది. గత జిఎస్టీ మండలి సమావేశంలో 13 మంది సభ్యుల జీవోఎంను ఏర్పాటుచేసారు. జీవితబీమా,ఆరోగ్యబీమా ప్రీమియంలపై జీఎస్టీ విధానాన్ని హేతుబద్దీకరించేందుకు ఈ కమిటీ అధ్యయనంచేసింది. జివోఎంకు కన్వీనర్ బీహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరికాగా ప్యానెల్‌లో యుపి, రాజస్థాన్, పశ్చిమబెంగాల్; కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, గోవా, గుజరాత్; మేఘాలయ, పంజాబ్, తమిళనాడు, తెలంగాణలనుంచి ఆర్థికమంత్రులు సభ్యులుగా ఉన్నారు. ఈనెలాఖరునాటికి సమగ్ర నివేదిక అందిస్తామని జివోఎం వెల్లడించింది. ఐదు శాతం, 12శాతం, 18శాతం, 28శాతంగా ఉన్నాయి. వీటిని కొన్ని ఉత్పత్తులపై విధించేందుకు హేతుబద్దీకరించినట్లు మంత్రులకమిటీ కృషిచేసింది.

# ఆర్థిక రాజధాని చేస్తా

>> ఉండే ప్రాంతం అమరావతి ఒక రాష్ట్రం ఒక రాజధాని అని ప్రతిపాదన చెప్పాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు వెల్లడించారు. అమరావతికి విట్ ఎస్ఆర్ఎం, అమృత్ వర్సిటీలు వస్తున్నాయి. దేశంలోని టాప్ 10 విద్యాసంస్థలు బ్రాంచ్‌లు ఇక్కడికి రావాలి. బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరా. హైదరాబాద్ బెంగళూరు, చెన్నై అమరావతి మీదుగా బుల్లెట్ రైలు రావాలి. అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు అంగీకరించింది. అమరావతిలో నిర్మాణ పనులు జెట్ స్పీడ్‌తో జరగాలి అని చంద్రబాబు అన్నారు. నేను హైదరాబాద్‌లో డబ్బులు ఖర్చు పెట్టలేదు. సంపద సృష్టించాను. 30వేల కోట్లు రాష్ట్రానికి ఆదాయం వస్తుందని చెప్పాను. సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్, ఉపాధికి ఒక కేంద్రం అన్నారు చంద్రబాబు. 1631 రోజులు ఇక్కడి రైతులు ఉద్యమించారు. ఎక్స్ఎల్ఆర్ఐ లా యూనివర్సిటీ బిట్స్ పిలానీ కూడా ఇక్కడికి వస్తాయి 10 టాప్ బెస్ట్ స్కూల్స్, 10 టాప్ బెస్ట్ తేవాలని చెప్పాం అన్నారు. 52 వేల కోట్ల రూపాయలు పనులు వస్తున్నాయి. కేంద్రం సహకారానికి అభినందిస్తున్నా మన్న బాబు, ముఖ్యమైనవన్ని బిల్డింగ్‌లు పూర్తి చేస్తాం. మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ మీన మేషాలు లెక్కేయొద్దన్నారు. జెట్ స్పీడ్‌తో పనులు జరగాలని ఆదేశించారు. త్వరలో మొత్తం అంతా గ్రీన్ ఎనర్జీ వినియోగంలోకి తేవాలని చూస్తున్నా మూడు సంవత్సరాలలో పూర్తి వ్వాలి ఆ తరువాత ఒక్క క్షణం కూడా ఎదురు చూడను. దేశంలో ఏపీని నంబర్ వన్ రాష్ట్రంగా తయారు చేయాలని నేను చూస్తున్నా అన్నారు. వంశధార, గోదావరి, కృష్ణా పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. 1631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం పోయింది నిర్మాణం ప్రారంభమైంది. విధ్వంసం శాశ్వతం కాదు. అరాచకంశాశ్వతం కాదు మనం చేసే మంచి పనులే శాశ్వతం. దేశ చరిత్రలో అమరావతి ఒక్కటే సుందరంగా ఉంటుంది. గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7వేల కోట్లు అదనంగా భారం పడుతోంది. రూ.52 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15వేల కోట్లు అందించేందుకుముందుకొచ్చింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా అధికారులు, న్యాయమూర్తుల కోసం రెసిడెన్షియల్ టవర్స్ పూర్తి చేస్తాం. 8603 కి.మీ సీఆర్డీఏ 217 చ.కిమీ పరిధిలో కోర్ కేపిటల్ ఉంటుంది. ఇదంతా అభివృద్ధి చేసేందుకు అమరావతి ప్రాంతంలో 183 కి.మీ.తో ఓఆర్ఆర్ వస్తుంది. పోలవరం 72 శాతం పూర్తి చేసే వాళ్లొచ్చాక దయ్యం వాల్ దెబ్బ తీశారు. గోదావరి కృష్ణా పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. రాష్ట్ర భవిష్యత్తు కోసం 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు. కాని విమర్శించిన వాళ్లే 420లు అయ్యారు. నా విజన్ ఏంటో 420 లకు అర్థం కాదు. తెలీదు, ప్రపంచంలోనే తెలుగు వారు అగ్రగాములుగా ఉండాలన్నది నా ధ్యేయం. మీ ఆదాయాలు పెంచుతా. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్ యాక్ట్ లోకల్ ఇప్పుడు థింక్ గ్లోబల్ యాక్ట్ గ్లోబల్‌గా ఉండాలి. ప్రజలు ఇచ్చిన గెలుపుతో రాష్ట్ర పరపతి పెరిగింది. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీచేశాయి. మేం ఆలోచించింది కేవలం రాష్ట్రాన్ని పరిరక్షించుకోవాలని. నా రాజకీయ జీవితంలో చూడని విజయాన్ని ప్రజలు ఇచ్చారు అని సీఎంచంద్రబాబు వ్యాఖ్యానించారు.

## జమ్ముకాశ్మీర్‌కు తక్షణమే రాష్ట్రహోదా కల్పించాలి
### కేంద్రానికి ఓమర్ అబ్దుల్లా కేబినెట్ తొలి తీర్మానం
### లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోద ముద్ర

**శ్రీనగర్, అక్టోబరు 19:** జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం తెలిపారు. ఈ అంశాన్ని ప్రధానితోపాటు కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు కేబినెట్ సమావేశంలో ఒక అంగీకారం కుదిరింది. రాష్ట్రహోదా పునరుద్ధరణపై ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులతో భేటీ అయ్యేందుకు సిఎం ఓమర్ త్వరలోనే ఢిల్లీ వెళ్లనున్నట్లు అధికారులు వెల్లడించారు. మొట్టమొదటి అసెంబ్లీ సమావేశం నవంబరు నాలుగో తేదీ జరుగుతుందని కేబినెట్ తెలిపింది. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ ఎమ్మెల్యేలతోప్రమాణం చేయిం చేందుకు ముబారిక్ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీచేసారు. కాగా ఓమర్ అబ్దుల్లా సీఎంగా ప్రమాణంచేసారు. 2009నుంచి 2014వరకూ ముఖ్యమంత్రిగా ఉన్న ఓమర్ అబ్దుల్లా మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసారు. 2019లో అధికరణం 370తోపాటు జమ్ముకాశ్మీర్‌రాష్ట్ర ప్రత్యేక హోదాను కేంద్రం రద్దుచేయడంతో అప్పటినుంచి తొలిసారిగా ఎన్నికలు జరిగాయి. ఎన్సీ కాంగ్రెస్‌కూటమి అధికారంలోకి వచ్చింది.



శనివారం న్యూఢిల్లీలో జార్ఖండ్ సిఎం సోరెన్‌తో భేటీ అయిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ఎంపి రాహుల్

# 20 సూత్రాల కార్యక్రమం

>> బాధ్యతలు చేపట్టిన అనంతరం పాత్రకేయులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర బిజెపి పెద్దల సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఈ బాధ్యతలను చేపట్టడం జరిగిందంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ 2047 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దేశంగా భారత దేశాన్ని అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని చేపడితే 2.40 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో నారా చంద్రబాబు నాయుడు అమలుచేయాలనే లక్ష్యంతో ఉన్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజన్ సర్కార్ కృషితో ఈ లక్ష్య సాధనను ఎంతో సునాయాసంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాధిస్తారు అనే ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఇందుకై కేంద్ర ప్రాయోజిక పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఈ లక్ష్య సాధనకు అనుగుణంగా రాష్ట్రంలో 20 సూత్రాల కార్యక్రమాన్ని అందరి సహకారంతో అమలు చేసే దిశగా తాను ముందుకు అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎన్డీఏ లక్ష్యం

>> బాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే వివిధ కోర్సుల్లో 1.5 కోట్లకుపైగా సర్టిఫికేట్లు పంపిణీ చేసామన్నారు. కొత్త ఆలోచనలు, లక్ష్యాలు సాధించేందుకు స్టార్టప్‌లు రీసెర్చి ఏజెన్సీలు యువకులనుంచి మద్దతు పొందాలన్నారు. ఫీడ్‌బ్యాక్ యంత్రాంగాన్ని మరింతగా ఏర్పాటుచేసుకోవాలని కోరారు. సివిల్ సర్వెంట్ల వ్యక్తిగత సంస్థాగత సామర్థ్యాల పెంపుదలకోసం అవసరమైన కొత్త పరిజ్ఞానం పొందేందుకే మిషన్ కర్మయోగిని 2020 సెప్టెంబరులోప్రారంభించారు. జాతీయ లక్ష్యాలతో మిషన్ కర్మయోగి కార్యాచరణ ఆశించినఫలితాలిస్తోందని ప్రధానిమోడీ అన్నారు.

## తెలంగాణలో సిసిఎస్‌కు చిక్కిన చీటర్ దంపతులు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తమ పరిశ్రమలో పెట్టుబడులుపెడితే దండిగా లాభాలు ఇస్తామని నమ్మించి అనేక మందిని మోసం చేసిన చీటర్ దంపతులను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. చిక్కడపల్లికి చెందిన హెచ్ దినేష్ (50), అతని భార్య జ్యోతి (47) అనే దంపతులు సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్‌లో శ్రీరామా ఇంటర్ పేరుతో హోల్‌సేల్ కిరాణా దుకాణం వుంది. దీంతో పాటు కీసరలో అభినవ్ ఇండస్ట్రీస్ పేరుతో పేపర్ తయారీ పరిశ్రమ కూడా వుంది, అయితే తమ వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టాలని తెలిసిన వారిని బురుడి కొట్టించి పది కోట్ల రూపాయలకు పైగా వీరు దండుకున్నారు. వీరిని నమ్మి సికింద్రాబాద్‌కు చెందిన లక్ష్మణ్ అనే వ్యాపారి కోటీ పది లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టి మోసపోయాడు. తమకు డబ్బులు ఇచ్చిన వారికి ఈ దంపతులు చెక్కులుఇవ్వగా అవన్నీబౌన్స్ అయ్యాయి. దీంతో బాధితులు సిసిఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు చీటర్ దంపతులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈకేసులో బాధితులకున్యాయం జరిగేలా చూస్తామని సిసిఎస్ పోలీసులు తెలిపారు.

## సిఎం ఆగ్రహం

>> హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. ఈ ఘటనలో నిందితుడిని, అతనికి సహకరించిన వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ఆడపిల్లలపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. పోలీసులు ఇటువంటి ఘటనలు జరుగకుండా నిఘా పెంచాలన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 895313
2nd Prize Rs.7000/- 35257
3rd Prize Rs.3500/-
01570 28859 33887 51154 59810
68548 73128 74654 86282 87785
4th Prize Rs.200/-
0027 0432 1944 2426 2899
3695 5410 5582 6568 8427
5th Prize Rs.100/-
0384 0579 0608 3005 3268
4762 5091 6998 9599 9977
6th Prize Rs.50/-
0126 1988 4246 5989 7723 8976
0155 2157 4277 5999 7747 8989
0202 2429 4434 6236 7927 9144
0626 2528 4559 6437 7951 9173
0644 2598 4610 6567 8047 9177
0864 2778 4828 6763 8156 9226
1031 3055 4910 6950 8196 9231
1059 3103 4945 7066 8208 9280
1093 3413 5013 7144 8320 9390
1297 3470 5075 7164 8387 9592
1423 3518 5205 7188 8477 9791
1424 3816 5260 7197 8482 9884
1425 3947 5279 7320 8543 9945
1636 3970 5441 7347 8655 9957
1666 4082 5442 7462 8670 9998
1674 4217 5671 7625 8908
1764 4223 5956 7647 8959

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 156785
2nd Prize Rs.7000/- 13139
3rd Prize Rs.3500/-
09608 11720 23374 25723 33212
36896 54934 73991 84254 91641
4th Prize Rs.200/-
0079 0448 1183 3786 3806
4808 5500 5956 6755 8081
5th Prize Rs.100/-
0409 2518 2738 4961 5505
5635 6123 6153 7648 8975
6th Prize Rs.50/-
0011 1909 3530 5786 7875 9088
0039 1972 3768 5906 8021 9157
0251 2143 3842 6229 8115 9202
0468 2160 4097 6449 8128 9257
0572 2337 4115 6581 8230 9268
0586 2520 4220 6659 8329 9302
0737 2748 4266 6802 8369 9319
0786 2805 4442 7067 8447 9341
0839 2897 4468 7169 8509 9396
0852 3008 4537 7288 8787 9404
0909 3057 4741 7346 8790 9553
0923 3095 5163 7501 8840 9799
1145 3100 5259 7661 8868 9845
1156 3207 5460 7715 8907 9912
1291 3335 5508 7749 8949 9993
1541 3365 5655 7759 8971
1630 3391 5770 7840 8995

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 994669
2nd Prize Rs.7000/- 69973
3rd Prize Rs.3500/-
03325 40103 42744 49458 64301
84929 85371 86465 92401 93139
4th Prize Rs.200/-
0532 2747 3732 3861 4554
5335 6791 6848 9337 9462
5th Prize Rs.100/-
0662 2633 3741 4926 5025
5029 6041 6387 6936 8110
6th Prize Rs.50/-
0018 1604 2859 5033 6634 8282
0025 1710 2870 5261 6701 8379
0056 1813 2981 5442 6761 8551
0166 1877 3067 5477 6919 8676
0235 1945 3201 5627 7113 8912
0276 1978 3228 5677 7242 9128
0744 2169 3750 5800 7248 9213
0750 2220 3928 5873 7351 9316
0957 2248 3972 5895 7360 9464
1174 2249 4024 5974 7418 9542
1264 2448 4099 5992 7449 9743
1292 2607 4161 6146 7634 9804
1374 2628 4176 6271 7637 9902
1401 2687 4312 6303 7716 9922
1407 2742 4524 6398 7836 9952
1412 2782 4552 6525 8092
1518 2793 4934 6537 8160

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 334520
2nd Prize Rs.7000/- 77782
3rd Prize Rs.3500/-
03938 25174 32409 37005 55855
57384 62304 67306 76930 93127
4th Prize Rs.200/-
1104 1499 1543 2019 3184
4040 5939 6163 8717 9310
5th Prize Rs.100/-
0012 0184 0931 1763 3554
7991 8791 9021 9030 9578
6th Prize Rs.50/-
0040 2094 3671 4940 6862 8793
0043 2128 3701 4947 7002 8858
0123 2137 3851 5016 7189 8936
0132 2190 3962 5099 7242 9055
0247 2202 4047 5111 7373 9081
0411 2458 4065 5272 7620 9124
0566 2513 4085 5365 7891 9145
0601 2544 4160 5474 7953 9171
0790 2759 4193 5546 8039 9333
0812 2815 4237 5549 8053 9391
0862 2890 4333 5615 8144 9405
1110 2967 4351 5824 8161 9558
1304 3197 4358 5889 8175 9567
1309 3225 4506 6363 8352 9748
1448 3338 4535 6456 8541 9762
1482 3485 4737 6654 8691
1563 3670 4881 6762 8771

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/10/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 485441
2nd Prize Rs.7000/- 68171
3rd Prize Rs.3500/-
11895 13446 18915 45515 46900
61908 65554 75508 88566 93813
4th Prize Rs.200/-
0331 0453 0720 1250 3758
4875 5905 6779 7525 9999
5th Prize Rs.100/-
1489 2242 2893 2979 4228
4297 5445 5617 7324 8615
6th Prize Rs.50/-
0173 1106 2723 4461 5906 7868
0195 1172 2767 4538 5941 8040
0280 1189 2908 4574 6122 8087
0406 1210 2920 4693 6167 8525
0416 1326 2921 4740 6213 8593
0445 1517 2922 4862 6588 8682
0481 1785 2937 4956 6686 8903
0598 1933 2965 5099 7012 9015
0640 2005 3320 5122 7041 9130
0653 2133 3359 5344 7113 9365
0879 2158 3414 5364 7411 9608
0923 2209 3430 5476 7540 9773
0930 2222 3459 5518 7562 9821
1022 2232 3476 5639 7615 9970
1037 2287 3798 5700 7620 9976
1069 2360 4285 5715 7652
1097 2656 4385 5743 7659

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 171868
2nd Prize Rs.7000/- 94802
3rd Prize Rs.3500/-
09821 13715 24514 39690 48474
72952 73450 76304 87657 92598
4th Prize Rs.200/-
0260 1925 2435 3079 4605
6960 7348 8710 9419 9985
5th Prize Rs.100/-
1223 3435 4458 4929 5797
8352 8557 9390 9434 9898
6th Prize Rs.50/-
0163 2087 3083 4782 6197 8151
0185 2127 3401 4786 6301 8409
0275 2131 3447 4854 6424 8726
0320 2137 3570 4879 6501 8765
0468 2151 3583 4883 6886 8931
0533 2186 3604 4909 7011 8969
0551 2329 3708 4936 7015 9057
0984 2372 3845 5427 7025 9075
1144 2571 3847 5477 7222 9094
1162 2673 3906 5595 7500 9211
1253 2702 4108 5607 7732 9525
1317 2716 4205 5619 7791 9681
1390 2845 4497 5682 7869 9686
1729 2863 4553 5871 8011 9783
1820 2869 4582 5883 8031 9900
1987 2878 4638 5989 8058
2051 3036 4697 6052 8131

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 963683
2nd Prize Rs.7000/- 47230
3rd Prize Rs.3500/-
01586 09162 15992 16002 26148
28123 33593 41485 54044 60600
4th Prize Rs.200/-
0272 2931 3879 5196 5602
6828 7068 7787 8041 9855
5th Prize Rs.100/-
0310 1149 3967 5665 5690
7193 7730 8047 9252 9300
6th Prize Rs.50/-
0044 1397 3055 5450 7059 8687
0082 1519 3349 5465 7295 8928
0097 1677 3465 5625 7310 8997
0240 1705 3716 5926 7351 9041
0592 1825 3897 5979 7564 9053
0624 1830 3951 6067 7724 9163
0672 1833 4049 6078 7731 9244
0795 1872 4387 6241 7785 9423
0809 1873 4395 6282 7856 9429
0913 2291 4402 6343 7974 9628
0947 2376 4643 6379 8011 9666
0973 2636 4645 6660 8159 9695
1112 2659 4678 6839 8262 9815
1115 2737 4798 6854 8409 9939
1245 2823 4849 6893 8620 9975
1258 2917 4913 6962 8621
1335 3010 5404 7042 8630

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 712143
2nd Prize Rs.7000/- 29257
3rd Prize Rs.3500/-
02266 19951 26920 36266 51277
57265 60806 67681 83673 89652
4th Prize Rs.200/-
0270 0536 0956 1193 1529
2279 3931 4228 6515 7733
5th Prize Rs.100/-
0743 1435 1887 2739 2960
4360 4386 5208 7992 8303
6th Prize Rs.50/-
0004 1792 3558 4723 6491 8025
0090 1863 3569 5055 6562 8306
0139 1986 3603 5068 6634 8352
0298 2042 3637 5148 6812 8544
0309 2191 3754 5246 6818 8922
0437 2218 3866 5373 6854 8952
0552 2381 3914 5611 6872 9003
0561 2446 4108 5636 6875 9016
0599 2531 4139 5644 6879 9056
0843 2566 4237 5846 6993 9109
0902 2601 4276 5945 7015 9209
0962 2614 4314 6205 7111 9447
1014 2737 4334 6336 7484 9488
1197 2849 4337 6423 7577 9498
1433 2857 4520 6441 7582 9945
1635 3069 4645 6448 7866
1787 3165 4670 6469 8013

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/10/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 328444
2nd Prize Rs.7000/- 29154
3rd Prize Rs.3500/-
07930 15889 21976 24803 33665
41325 56783 61194 75771 86973
4th Prize Rs.200/-
1183 1366 1549 1854 5349
6254 6640 7926 8170 9917
5th Prize Rs.100/-
0552 1661 2646 3158 6090
6639 8073 9353 9671 9938
6th Prize Rs.50/-
0206 1705 3662 5429 7358 8569
0314 1786 3936 5441 7376 8586
0485 1812 3958 5448 7394 8635
0496 1828 4038 5632 7494 8673
0518 2040 4099 5741 7507 8716
0526 2285 4236 5824 7662 8913
0572 2477 4237 5997 7791 9056
0691 2526 4238 6005 7824 9082
0854 2542 4315 6257 7850 9156
0988 2787 4384 6573 7960 9172
1012 2977 4751 6635 7998 9311
1116 3196 4892 6644 8017 9390
1286 3208 4917 6654 8131 9446
1307 3284 4977 6835 8218 9737
1477 3321 5202 6891 8242 9996
1597 3572 5293 6933 8414
1693 3647 5297 6957 8430

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 467688
2nd Prize Rs.7000/- 38975
3rd Prize Rs.3500/-
11339 17399 19233 21875 21909
27598 50586 51463 53300 78601
4th Prize Rs.200/-
0889 1223 2261 2903 3580
3873 4112 8386 8618 9081
5th Prize Rs.100/-
1198 1399 1614 2787 4238
6487 7510 8648 9393 9918
6th Prize Rs.50/-
0009 1997 3695 5674 7140 8280
0039 2208 3726 5675 7252 8326
0064 2240 3770 5901 7293 8397
0141 2387 4020 5941 7382 8483
0161 2410 4094 5954 7479 8831
0213 2454 4104 6064 7529 8982
0674 2663 4342 6109 7585 9126
0738 2734 4379 6137 7754 9340
0740 2832 4671 6161 7810 9397
0962 2951 5040 6353 7852 9726
1212 3057 5045 6469 7886 9731
1301 3258 5085 6475 7908 9742
1390 3310 5177 6513 7948 9745
1613 3366 5311 6569 8069 9807
1637 3392 5326 6570 8132 9904
1653 3447 5543 6694 8184
1872 3599 5628 6845 8274

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 475718
2nd Prize Rs.7000/- 97572
3rd Prize Rs.3500/-
18652 29533 31407 31986 42795
53296 53932 64650 64994 86317
4th Prize Rs.200/-
1358 2488 3534 4760 5625
7189 7249 7464 8324 8707
5th Prize Rs.100/-
0349 2007 2101 2824 3564
6093 7368 7764 9297 9562
6th Prize Rs.50/-
0008 1190 2745 4498 6576 8759
0113 1286 2937 4517 6585 8816
0133 1319 2960 4679 6613 8905
0146 1456 3075 4706 6738 9101
0162 1490 3080 4785 6751 9123
0271 1597 3095 4811 6836 9222
0326 1929 3196 4967 7174 9512
0360 1975 3283 5216 7235 9554
0462 1998 3406 5237 7255 9579
0710 2036 3454 5268 7340 9680
0739 2042 3490 5516 7355 9810
0740 2165 3754 5650 7633 9834
0842 2298 3770 5692 7929 9862
0865 2377 3785 5772 8129 9889
0872 2466 4105 6197 8207 9900
1100 2468 4196 6447 8328
1184 2657 4367 6529 8669

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 863634
2nd Prize Rs.7000/- 96322
3rd Prize Rs.3500/-
17322 28533 39375 39757 41486
52291 63415 74156 74427 85647
4th Prize Rs.200/-
0037 0559 2829 4370 4468
5960 6326 6753 6825 8253
5th Prize Rs.100/-
0779 1577 4140 5044 5067
6506 6561 6920 7060 8364
6th Prize Rs.50/-
0065 1025 3105 5433 6915 8513
0128 1189 3129 5440 7050 8545
0131 1458 3272 5565 7063 8739
0182 1839 3411 5653 7071 8825
0259 1968 3418 5774 7185 8828
0303 2032 3484 5835 7192 9171
0316 2231 3612 5854 7273 9327
0337 2285 3698 5904 7290 9343
0345 2345 4492 6003 7312 9351
0366 2500 4590 6138 7336 9411
0563 2644 4689 6220 7769 9421
0596 2715 4797 6369 7782 9632
0616 2790 4905 6378 8105 9806
0785 2806 4913 6645 8217 9866
0867 2817 5130 6710 8290 9930
0882 3007 5294 6855 8301
1016 3008 5314 6898 8378

## ఇజ్రాయెల్ ప్రధాని లక్ష్యంగా
# లెబనాన్‌నుంచి డ్రోన్‌దాడి

**జెరూసలెం, అక్టోబరు 19:** పశ్చిమాసియాలో తీవ్రఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే ఒక సంచలన సంఘటన చోటుచేసుకుంది. ఇజ్రాయెల్‌ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఇంటిపైకి డ్రోన్ దూసుకువచ్చింది. సిజేరియాలోని ఆయన నివాసం లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో ఎవరూ గాయపడలేదని ఇజ్రాయెల్‌ప్రభుత్వం ప్రకటించింది. ఆసమయంలోప్రధాని, ఆయన సతీమణి ఆ నివాసంలో లేరని వెల్లడించింది. శనివారం ఉదయం లెబనాన్‌వైపునుంచి డ్రోన్లు దూసుకొస్తున్న తరుణంలో ఇజ్రాయెల్‌లో సైరన్లు మోగాయి. ఇపుడు ఇజ్రాయెల్ హమాస్, హెజ్‌బొల్లా గ్రూప్‌ల అంతమే లక్ష్యంగా దాడులు చేస్తోంది. హమాస్ అగ్రనేత యాహ్యాసిన్వర్‌తో సహా నాయకత్వ హోదాలో ఉన్న పలువురిని నెతన్యాహు దళాలు హతమార్చాయి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా సహా పలువురు కీలక కమాండర్లనుమట్టుబెట్టింది. సిన్వర్‌మృతి తర్వాత స్పందించిన హెజ్‌బొల్లా తమ పోరాటదశను మార్చేలా ప్రణాళికలున్నాయని తెలిపింది.

క్షిపణులు, డ్రోన్లతో దాడులు తీవ్రం చేసానతమని తెలిపింది. ఈ క్రమంలో హెజ్‌బొల్లా కేంద్రమైన లెబనాన్‌వైపునుంచి మూడుడ్రోన్లు దూసుకువచ్చాయనిఇజ్రాయెల్ సైనికదళాలు వెల్లడించాయి. సిజేరియాలోకి వచ్చిన ఒక డ్రోన్ ఒకభవనాన్ని ఢీకొట్టినట్లు తెలిపాయి. మరో రెండింటిని అడ్డుకున్నట్లు సైనికదళాలు తెలిపాయి.

# సినరేజి విధానం రద్దు

>> స్థాయి వరకు సహకారం సంఘాలకు ముగ్గురు సభ్యులతో కమిటీలను నియమిస్తామన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్ని కూడా త్వరలోనే నిర్వహిస్తామని తెలిపారు. టిడిపి సభ్యత్వ నమోదు ఈ నెల 26 నుంచి మొదలవుతుందని చంద్రబాబు తెలిపారు. ప్రతి నలుగురు ఓటర్లలో ఒకర్ని సభ్యులుగా చేర్పించాలనేది లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. ఈ ఏడాది నుంచి కొత్తగా జీవితకాల సభ్యత్వాన్ని ప్రవేశపెడుతున్నామని రూ.లక్ష రుసుంగా నిర్ణయించామని తెలిపారు. పార్టీ సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఇచ్చే బీమా మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. చనిపోయిన కార్యకర్తల అంత్యక్రియలకు రూ.10వేలు చొప్పున తక్షణ సాయం అందిస్తామని తెలిపారు. సాధారణ మరణం పొందిన కార్యకర్తలకూ బీమా వర్తింపజేయాలని కొందరు ఎమ్మెల్యేలు కోరారు. అలాంటివారిని పార్టీపరంగా ఆదుకుంటామని, గతంలో బీమా రాని 73 మందికి రూ. రెండు లక్షల చొప్పున అందించాలని నిర్ణయించామని పేర్కొన్నారు.

ఇప్పటివరకు ప్రమాద బీమా కింద రూ.102 కోట్లు సహజ మరనం, ఇతర సమస్యలకు రూ.18 కోట్లు, విద్యార్థుల చదువు కోసం రూ. 2.35 కోట్లు అందించినట్లు గుర్తుచేశారు.

# 'దారి'లేని వాహనాలు

>> సౌకర్యాలు కల్పించడంపై ఆలోచన చేయడంలేదు. తిరుమలలో ప్రధానంగా ఉన్న పార్కింగ్ ప్రాంతాల్లో 4వేలునుండి 5వేలవాహనాల వరకు పార్కింగ్ చేసే సదుపాయం మాత్రమే ఉంది. ఆ పై వాహనాలు వచ్చినా ఇష్టానుసారంగా, భక్తుల అవసరాలకు తగ్గట్లు పద్మావతివిచారణ కార్యాలయం, ఏటిసి, ఎంబిసి, మేదరమిట్ట, రాంభగీచా విశ్రాంతి భవనాలు,సిఆర్ఓ ప్రాంతాల్లో రోడ్లపైనే వాహనాలు ఆపేయాల్సిన పరిస్థితి ఉంది. పూర్తిగా ఉచిత పార్కింగ్‌నే టిటిడి అమలుచేస్తోంది. రోజూ 8వేలవరకు యాత్రికుల వాహనాలు తిరుమలకు వస్తుంటాయి. ఇదేగాక తిరుమల-తిరుపతి మధ్య తిరిగే 4వేల వరకు ట్యాక్సీలు, తిరుమలలోనే 1,500వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి.ఇవన్నీ సరైన ప్రాంతాల్లో పార్కింగ్ చేసే వీలులేదే. ఈ నేపథ్యంలో తిరుమలలో నిత్యం పద్మావతి విచారణ కార్యాలయం, ఏటిసి, రాంభగీచా ప్రాంతాల్లో వాహనాలు రద్దీ ఎక్కువైంది. దీన్ని గుర్తించిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కొంత చొరవచూపుతున్నారు. తిరుమలలో భక్తులకు సరైన పార్కింగ్ వసతి కల్పించాలని ధృఢసంకల్పంతో నిర్ణయించారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణతో సమీక్షించి, మల్టీలెవల్ పార్కింగ్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలు, ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రాబోయే రోజుల్లో యాత్రికులకు పార్కింగ్ సమస్య లేకుండా చూసేందుకు అదనపు ఇఒ తీసుకున్న ఆలోచనపై అధికారులేగాక యాత్రికులు కూడా ఒకింత సదభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తిరుమలలో యాత్రికుల అవసరాలకు తగ్గట్లు ఖచ్చితంగా వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-10-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
తదియ ఉ.6.47.
చవితి తె.4.16, కృత్తిక ఉ.8.31
వర్జ్యం : 11.23-12.52
దు.సా.4.14-5.01
శుభసమయం: ఉ.7.50-8.30, (2) 4.30-5.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకు పరుస్తాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**వృషభం :** కోర్టుకేసుల నుండి బయట పడతారు. ఆర్థికపరిస్థితి మెరుగు పడుతుంది.

**మిథునం:** ఉద్యోగాల్లో పదోన్నతులు పొందుతారు. రాజకీయ, కళారంగాల వారికి అనుకూల పరిస్థితులు.

**కర్కాటకం :** సంతానం నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**సింహం:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**కన్య :** వివాహ యత్నాలు అనుకూలిస్తాయి. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు అనుకూలిస్తాయి.

**తుల :** ఆదాయ మార్గాలు పెరుగుతాయి. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** శ్రమాధికంతో కార్యక్రమాలు పూర్తికాగలవు. భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు అవకాశాలున్నాయి. నూతన భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** దైవకార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పివి సింధుకు మరో యేడాది ఆన్‌డ్యూటీ

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీ ప్రభుత్వంలో డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్న ప్రఖ్యాత షటిల్ క్రీడాకారిణి పీవీ సింధుకు ఆన్ డ్యూటీ సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరో ఏడాది పొడిగించింది. ఆసియా, కామన్వెల్త్ క్రీడలతో పాటు 2025-26లో వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ నిమిత్తం ఆమె విధుల్లో పనిచేస్తున్నట్లుగానే అవకాశం కల్పించారు. ఈ అవకాశం ఆమెకు సెప్టెంబరు 30వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సింధు ప్రస్తుతం హైదారాబాద్‌లో ఏపీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న లేక్‌వ్యూ అతిథి గృహం ఎస్డీగా విధులు నిర్వహిస్తున్నారు.

# 21 న కర్నూలులో ట్రాన్స్ కో స్టేట్ కో - ఆర్డినేషన్ ఫోరమ్ సమావేశం

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 21న కర్నూలులో ఏపి ట్రాన్స్‌కో స్టేట్ కో -ఆర్డినేషన్ ఫోరమ్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపి ట్రాన్స్ కో సీఎండీ కె.విజయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఏ.పి.ఈ.ఆర్.సి చైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి అధ్యక్షతవహిస్తారని, ఈ సదస్సులో ఏపీ జెన్ కో ఎండి చక్రధర్ బాబు ఏపి ట్రాన్స్కో జేఎండీ కీర్తి చేకూరి, డిస్కమ్‌ల సీఎండీలు పట్టన్ శెట్టి రవి, పృధ్వి తేజ్ ఇమ్మడి, సంతోష్ రావు, ఎన్టీపీసీ, సెకి తదితర సంస్థలకు సంబంధించిన ఉన్నతాధికారులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్టేట్ ఎలెక్ట్రిసిటీ ప్లాన్ ఆమోదం కోసం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చైర్మన్ అనుమతితో ఇంకా ఏమైనా ఇతర అంశాలు చర్చించ వచ్చుని ఏపీ ట్రాన్స్కో సీఎండీ, స్టేట్ కో-ఆర్డినేషన్ ఫోరమ్ మెంబర్ కన్వీనర్ పేర్కొన్నారు.

# అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ 10వ ట్రేడ్స్‌మన్, అగ్నివీర్ 8వ ట్రేడ్స్‌మన్ సంబంధించి నవంబర్ 10 నుండి 15వతేదీ వరకు గుంటూరు డిఎస్ఎ స్టేడియంలో కడప రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నారు. అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ 8వ తరగతి ఉత్తీర్ణత, సబ్జెక్ట్ ర్యాలీకి అడ్మిట్ కార్డులు పొందిన కర్నూల్, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు. అనంతపురం, వైఎస్ఆర్ కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు. బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకరావాలన్నారు. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడిన 12 ఫిబ్రవరి 2024 నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం ర్యాలీ సైట్‌కు సంబంధించిన అన్ని పత్రాలు, రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ఆటోమెటిక్, ఫెయిర్, పారదర్శకంగా వుంటుందని, అభ్యర్థులు ఎవరైనా ఉత్తీర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోవడానికి సహాయం చేయగలరని క్లెయిమ్ చేసి టౌట్స్/మోసగాళ్ల నుండి జాగ్రత్తగా వుండాలి, హార్డ్‌వర్క్, ప్రిపరేషన్ మాత్రమే మెరిట్ ప్రకారం వారి ఎంపికను నిర్ధారిస్తుంది. టౌట్‌లు, ఏజెంట్లకు ఎలాంటి పాత్ర వుండదు. అభ్యర్థులు అటువంటి ఏజెంట్లు/ఏజెన్సీల ద్వారా ఆకర్షించబడవద్దని సూచించారు.



ఐఐటిలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వరన్

# తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీలో గ్రోత్ 15శాతం ఉండాలి

## ఐఐటిలో కన్సల్టేటివ్ వర్క్ షాప్‌లో కలెక్టర్ వెంకటేశ్వరన్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 19 ప్రభాతవార్త:** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారిలో జిల్లా గ్రోత్‌రేట్ 15శాతం పైన ఉండేలా ఇంజనీర్లతో ఆచరణాత్మక జిల్లా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. శనివారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటిలో జిల్లా కలెక్టర్ ప్రముఖ యనివర్సిటీలు విషయ పరిజ్ఞానం ఉన్న నిష్ణాతులతో సమావేశం నిర్వహించారు. ప్రముఖుల సూచనలు ఎంతో అమూల్యమైనవని అవి ఫలవంతమైన జిల్లా విజన్ డ్యాక్యుమెంట్ తయారికి ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ అభిప్రాయపడ్డారు. కన్సల్టెటివ్ వర్క్ షాప్‌ను డైరెక్టర్ సత్యనారాయణ సారధ్యంలో 'మేధో మథనం' నిర్వహించారు.

**ఆచరణాత్మక జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి: కలెక్టర్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు పుణ్యక్షేత్రంలో ఏర్పడ్డ తిరుపతి ఐఐటిలో ఏర్పాటు చేసిన విజన్ 2047 కు సంబందించి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ జిల్లా గ్రోత్‌రేట్‌ను 15శాతానికి తగ్గకుండా మన జిల్లా పొటెన్షియల్ గ్రోత్ రేట్ ఉండేలా పలు అంశాలపైన పర్యాటక ఆతిధ్య రంగం, విద్యా, పరిశ్రమలు, మ్యానుఫ ఫ్యాక్చరింగ్ యూనిట్స్ ప్రమోషన్,ఎలక్ట్రానిక్ హబ్‌గా ఇన్‌ఫ్రాక్చర్,లిథియం బ్యాటరీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు జిల్లా లోని వెంకటగిరి చీరలు, శ్రీకాళహస్తి కలంకారి ఎంతగానో ప్రసిద్ధి చెందినవని తదితర అంశాలపై నిపుణులు ఇచ్చిన సలహాలు పూర్తి స్థాయిలో ఆచరణాత్మక జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారికి ఎంతగానో ఉయపోగపడతాయని కలెక్టర్ వెంకటేశ్వరన్ అన్నారు. మైస్ టూరిజం, స్పిరిచ్యువల్ టూరిజం, లీజర్ టూరిజం, జిల్లాలోని ట్రెక్కింగ్, జలపాతాలు, పులికాట్ లేక్, పులికాట్ బర్డ్ అభయ్యారణ్యంలో ఫ్లేమింగో పక్షులు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. నేలపట్టు అభయారణ్యం గ్రే ఫెలికాన్ తదితర వలస పక్షులు ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేస్తున్నామని ఇరకందీవి, హిస్టారికల్ చంద్రగిరి కోట వంటివి పర్యటకంగా ఎంతగానో మెరుగైన అవకాశాలున్నాయని తెలిపారు. పలువురు నిపుణులు పై అంశాలపై మాట్లాడుతూ ఉత్పత్తి చేసిన వాటికి మార్కెటింగ్ లింకేజ్ ఉండాలని కోరారు. జిల్లా వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించిన మేరకు మరింత అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం వ్యవసాయంపై పూర్తి స్థాయి రైతులకు అవగాహన కల్పిస్తూ వారికి వ్యవసాయశాఖ అధికారులు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు అందిస్తారని తెలిపారు.

**పరిశ్రమల ఏర్పాటుకు సాంకేతిక నైపుణ్యం అవసరం:** ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు సరిపడా టెక్నికల్ నైపుణ్యం ఎందులో అవసరమో వాటిని గుర్తించి అందులో నిపుణులను తయారు చేసేలా కృషి చేయాల్సి ఉందన్నారు.కళాశాలలకు పరిశ్రమలకు లింకేజెస్ అవసరం అని అభిప్రాయపడ్డారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా పరిశ్రమల అవసరాల మేరకు నిపుణులను తయారు చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే గ్రామాలు, విద్యాసంస్థలకు లింకేజ్ చేయటం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ ప్రొఫేసర్ అరవింద్‌కుమార్‌పాండే, రాహుల్ సిరోహి, చంద్రశేఖర్, హేమంత్‌కుమార్, ఉమాశంకర్, సత్య, క్రియా యూనివర్శిటి సిఎఓ నాగరాజారామారావు, విసి మోహన్ బాబు యూనివర్శిటి వైస్ చాన్సలర్, పద్మావతి మహిళా యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ ఉమా, ఎస్‌వి యూనివర్శిటి విసి అప్పారావు, ఐజర్ డైరెక్టర్ అనిల్‌కుమార్, ఎస్ఆర్‌సి యూనివర్శిటీ బలరామన్,రజని, త్రిపుర సుందరి, కే.త్రిపాఠి, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రణాళికా అధికారి వెంకటేశ్వరులన, జిలాన్ల తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## నవంబర్ 4నుండి కార్తీకమాస ప్రత్యేక అభిషేకాలు

- కపిలేశ్వరస్వామి ఆలయం ముస్తాబు



**తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర కార్తీకమాసం సందర్భంగా తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. నవంబర్ 4వతేదీ నుండి కార్తీకమాసం సోమవారాలు ప్రారంభమవుతున్నాయి. నవంబర్ 4,11,18,25తేదీలు కార్తీకమాస సోమవారాలు కావడంతో తెల్లవారుజామున 2గంటలకు సుప్రబాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ,సాయంత్రం 4.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు భక్తులకు దర్శనం కల్పిస్తారు. మధ్యాహ్నం2.30గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు అభిషేకం, సహస్రనామార్చన నిర్వహించనున్నారు. డిసెంబర్ 1న మధ్యాహ్నం 12గంటల నుండి 1గంట వరకు చండికేశ్వరస్వామికి అభిషేకం, త్రిశూల స్నానం జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు లక్షదీపారాధన, పంచమూర్తులు విఘ్నేశ్వరస్వామి, వల్లీదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి, కపిలేశ్వరస్వామి, కామాక్షిఅమ్మవారు, చండికేశ్వరస్వామికి ఆరాధన నిర్వహిస్తారు. ఆ తరువాత పంచమూర్తులను పురవీధుల్లో ఊరేగిస్తారు. కార్తీకమాసంలో కపిలేశ్వరస్వామిని ఆవు పాలతో అభిషేకించి,జాజిపూలతో అర్పించినట్లయితే శివస్థానాన్ని పొందుతారని పురాణప్రశస్తి.

## శ్రీవారి దర్శనంతో మనసు సంతోషం

- సఫారీ కర్మచారీస్ కమిషన్ ఛైర్మన్ వెంకటేశన్



**తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఎంతో ఆనందంగా ఉందని, అందరికీ మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు జాతీయ సఫారీస్‌కరమచారీస్ కమిషన్ ఛైర్మన్ వెంకటేశన్ హోనార్బుల్‌తెలిపారు. శనివారం ఉదయం ఆయన రుమలకు వచ్చి విఐపి బ్రేక్‌లో స్వామివారి దర్శనం చేసుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# బాలికకు నిప్పంటించిన యువకుడు

## ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాలిక

## ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎస్పీ




విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ

**బద్వేలు , అక్టోబర్ 19 ప్రభాతవార్త:** కడప జిల్లా , గోపవరం మండలం సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ సమీపంలోని అటవి ప్రాంతంలో దస్తగిరమ్మ అనే మైనర్ బాలికకు నిప్పంటించిన ఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలలోకెళితే బద్వేలు పట్టణంలోని రామాంజనేయనగర్‌కు చెందిన దస్తగిరమ్మ పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. అదేవీధికి చెందిన విఘ్నేష్ అనే యువకుడితో కొన్ని సంవత్సరాల నుంచి పరిచయముంది. కొన్ని నెలల క్రితం విఘ్నేష్ మరో అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ మధ్యకాలంలో దస్తగిరమ్మతో మాట్లాడి నేను పెళ్లి చేసుకున్న మాట వాస్తవమే ఆమెను వదిలేస్తాను, నువ్వురావాలని పట్టుబట్టినట్లు దస్తగిరమ్మ తన వాంగ్మూలంలో తెలిపింది. ఈ మధ్య తరచూ దస్తగిరమ్మతో మాట్లాడుతూ రమ్మని చెప్పేవాడని, శుక్రవారం సాయంత్రం ఫోన్ చేసి శనివారం కలవాలని తెలిపాడు. ఈ మేరకు దస్తగిరమ్మ శనివారం ఉదయం 11 గంటల సమయంలో ఆటో తీసుకుని వెళ్లి పాలిటెక్నిక్ కళాశాల వద్ద విఘ్నేష్‌ను ఎక్కించుకుని ఇరువురు సెంచరీ ప్లైవుడ్ సమీపంలోని అటవి ప్రాంతంలోకి వెళ్లారు. వీరిరువురి మధ్య ఎలాంటి సంఘటన చోటు చేసుకుందో తెలియదు గాని కొంతసేపటి తర్వాత అక్కడినుంచి అరుపులు వినిపించడంతో సెంచరీప్లైవుడ్‌లో పనిచేసే కొంతమంది అక్కడికి వెళ్లి పరిశీలించగా దస్తగిరమ్మ కాలుతూ మంటల్లో ఉంది. వెంటనే మంటలు ఆర్పి పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటీన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా తనకు విఘ్నేష్ నిప్పంటించి నట్లు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపింది. ఈ మేరకు బాలిక పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్‌కు తరలించారు. 80 శాతం గాయాలతో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోందని బాలిక బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్పీ హర్షవర్ధన్‌రాజు బద్వేలుకు చేరుకుని సంఘటనపై ఆరా తీశారు. అలాగే ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. సెంచరీ ప్లైవుడ్ సమీపంలో దస్తగిరమ్మపై జరిగిన ఘటన గురించి ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతున్న దస్తగిరమ్మను విఘ్నేష్ అనే వ్యక్తి అడవిలోకి తీసుకెళ్లి నిప్పంటించిన విషయంపై ఆరా తీస్తున్నామన్నారు. ఈ ఘటనలో అతను మాత్రమే ఉన్నాడా, ఇంకెవరైనా ఉన్నారా అనేది తేలాల్సి ఉందన్నారు. నిందితుడి కోసం 4 పోలీసు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టినట్లు , త్వరలో పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా : ఇంటర్మీడియట్ విద్యార్థి దస్తగిరమ్మపై నిప్పంటించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరాతీశారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఘటనకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేయాలని ఎస్పీకి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.



వర్చువల్ సమావేశంలో సీఎస్ నీరబ్‌కుమార్

# అమరావతి డ్రోన్ సమ్మిట్-2024 కోసం విస్తృత ఏర్పాట్లు

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 22,23 తేదీల్లో మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024 విజయవంతానికి విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈమేరకు డ్రోన్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి వివిధ శాఖల కార్యదర్శులు, ఎన్టీఆర్, కృష్ణా ,గుంటూరు జిలాల్లల కలెక్టర్లు, ఎస్పీలు, జేసీలు, విజయవాడ నగర పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహకారంతో డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కాన్ఫరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా పెద్ద ఎత్తున డ్రోన్ సమ్మిట్‌ను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. కావున ఈ రెండు రోజుల డ్రోన్ సమ్మిట్‌ను పూర్తిగా విజయవంతం చేసేందుకు వివిధ శాఖల కార్యదర్శులు వెంటనే సదస్సు ప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సదస్సుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వరకు వక్తలు ,ప్రతినిదులు, పాల్గొంటారన్నారు.

# ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారు!

## - వైఎస్సార్సీని తీవ్రంగా విమర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి** ఐదేళ్ళ వైసీపీ పాలన రాష్ట్ర గ్రామీణ వ్యవస్థను సర్వ నాశనం చేసిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. వైసీపీ పాలనలో గ్రామాల్లోని తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య వ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శించారు. జిల్లాలోని గుర్ల మండలం గుర్ల గ్రామంలో ప్రబలిన డయేరియా విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈమేరకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్ల గ్రామంలో డయేరియా గురించి ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. పదే పదే అవాస్తవాలు చెబుతూ అబద్ధాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. గుర్లలో ప్రబలిన డయేరియాను అరికట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా వివరించారు. గ్రామంలో డయేరియా వ్యాధిని గుర్తించగానే ప్రభుత్వం అప్రమత్తమై నియంత్రించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. సంబంధిత అధికారులందర్నీ గ్రామానికి పంపి వ్యాధి ప్రబలడానికి కారణాలను తెలుసుకున్నామన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు చీపురుపల్లి నుంచి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని తెప్పించి సరఫరా చేశామన్నారు. 201 మందిలో డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించామని, ప్రస్తుతం నలభై మంది మాత్రమే స్వల్ప లక్షణాలతో చికిత్స పొందుతున్నారని ఆయన వివరించారు. వీరిని కూడా ఆదివారం సాయంత్రం లోపు డిశ్చార్జ్ చేస్తామన్నారు. తాగునీటి పథకం నీటిని పరీక్ష చేయించామని, ఆ నీటిలో ఎలాంటి వ్యాధి కారకాలు లేవని నిర్ధారణ అయిందన్నారు. గ్రామంలో భూగర్భ జలాలు కలుషితం కావడం వల్లనే వ్యాధి వ్యాప్తి చెందినట్లుగా ప్రాథమికంగా గుర్తించామని ఆయన చెప్పారు. గ్రామంలోని 277 బోర్ల నీటి వాడకాన్ని నిలిపివేశామని, కొన్ని బోర్లకు విద్యుత్ సరఫరా కూడా నిలిపివేశామని స్పష్టం చేశారు. సుమారు 27 బోర్లలో నీరు కలుషితం అయినట్లు గుర్తించి వాటిని సూపర్ క్లోరినేషన్ చేశామని తెలిపారు. గుర్ల గ్రామంలో సంభవించిన మరణాలకు కేవలం డయేరియానే కారణం కాదని, ఇతరత్రా వ్యాధులతో జరిగినవేనని ఆయన స్పష్టం చేశారు. మొత్తం ఎనిమిది మంది మరణించారని, అయితే వీరిలో కేవలం ఒక్కరు మాత్రమే డయేరియాతో మరణించారని, మిగిలిన ఏడుగురు ఇతర అనారోగ్య కారణాల వలన మృతి చెందారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విస్పష్టంగా పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం పద్నాలుగు వేల కోట్లు మంజూరు చేస్తే గత ప్రభుత్వం దీనిలో కేవలం మూడు వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని విమర్శించారు. చెత్త పన్ను వేసి కూడా రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఎనభై వేల టన్నుల చెత్తను పేర్చారని, దీని వలన వ్యాధులు ప్రబలుతున్నాయని ఆయన అన్నారు.

# డిఎంహెచ్‌ఓ కార్యాలయంపై విజిలెన్స్ పంజా

## - 2019 నుండి 2024 వరకు నియమించిన ఉద్యోగాలపై విచారణ

## - రికార్డులు సీజ్ చేసి పట్టుకెళ్లిన విజిలెన్స్ అధికారులు

**చిత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంపై విజిలెన్స్ అధికారులు పంజా విసిరారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ నియామ కాలపై విజిలెన్స్ విచారణ ముమ్మరం చేసింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో జరిగిన ఉద్యోగ అక్రమాలపై విజిలెన్స్ విచారణ ప్రారంభం కావడంతో అప్పట్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కీలకమైన ప్రదేశాల్లో విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి ఈ వ్యవహారం మెడకు చుట్టుకోనుంది. గత ప్రభుత్వ హయాంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో చేపట్టిన ఉద్యోగ నియామకాలపై విచారించి నివేదిక ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం విజిలెన్స్ అధికారులను ఆదేశించిన విషయం విదితమే. ఈ మేరకు విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగారు. 2019 నుండి 2024 సంవత్సరం వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో సుమారు 600 ఉద్యోగాలు మేరకు అధికారులు ఇచ్చారు. అప్పట్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వర్తించిన ఓ అధికారి అక్రమంగా ఉద్యోగాలు ఇవ్వడానికి నిరాకరిస్తే ఆయనను సెలవుపై వెళ్లాలని ఒత్తిడి తీసకువచ్చి తమకు అనుకూలంగా వున్న అధికారికి డిఎంహెచ్‌ఓ కుర్చీలో కూర్చొబెట్టి అనర్హులైన వారికి ఉద్యోగాలు ఇప్పించినట్లు అప్పట్లోనే ఆరోపణలు తీవ్రంగా వుండేవి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ముఖ్యంగా స్టాఫ్ నర్సుల నియామకాలకు సంబంధించి ఎలాంటి రోస్టర్ పాటించకుండా, మార్కులతో నిమిత్తం లేకుండా, ఎలాంటి ఇంటర్వ్యూలు నిర్వహించకుండా పోస్టింగ్‌లు ఇవ్వడం అప్పట్లోనే దూమారం లేపింది. ఇదే తరహాలో పారా మెడికల్, ల్యాబ్ టెక్నిషియన్లు, ఆఫీసు సబార్డినేట్ల నియామకాల్లో సైతం భారీగా అక్రమాలు జరిగాయని అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఈ వ్యవహారంపై అప్పట్లోనే విచారణ నిర్వహించి తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకుని అర్హులకు ఉద్యోగాలు ఇచ్చివుంటే బాగుండేది. అయితే అప్పట్లో విధులు నిర్వర్తించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పోస్టింగ్స్ విషయంలో అన్ని తానై వ్యవహరించారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అప్పట్లో ఎఓగా విధులు నిర్వర్తించిన అధికారి, అప్పట్లో డిసిహెచ్ఎస్‌గా విధులు నిర్వర్తించిన డాక్టర్‌తో పాటు అప్పట్లో డిఎంహెచ్‌ఓగా విధులు నిర్వర్తించిన అధికారికు విజిలెన్స్ అధికారులు విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు ఉద్యోగుల నియామక కుంభకోణంలో విజిలెన్స్ అధికారులు విచారణ ముమ్మరం చేశారు.

# వైఎస్సార్సీలో మళ్లీ సీనియర్లకే జిల్లాలను రాసిచ్చిన జగన్

## - ఓటమికి బాధ్యులను చేయకుండా వారికే పెత్తనం..

**ఒంగోలు, ప్రభాతవార్త** వైఎస్సార్‌సీపీలో పరిస్థితులను చక్కబెట్టాలని జగన్ అనుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీగా పూర్తి స్థాయిలో వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులను నియమించారు. చాలా చోట్ల సీనియర్లకు అవకాశం కల్పించారు. తాజాగా ఆరుగురు సీనియర్ నేతలకు ఆ బాధ్యతలు ఇచ్చారు. వారు కొత్తవారు కాదు. గత ఎన్నికల్లో కీలకంగా వ్యవహారించిన వారే. వాళ్ళ వల్ల జిల్లాలో ఘోరంగా ఓటములు తెచ్చిపెట్టిన వాళ్లే. జిల్లాలు మార్చిన మళ్లీ వారికే బాధ్యతలు ఇవ్వడంతో వైసీపీ కేడర్‌లో నమ్మకం ఏర్పడటం లేదు. ఆంధ్రప్రదేశ్ నుండి ఏడుగా విభజించి ఏడుగురు కోఆర్డినేటర్లకు జగన్ బాధ్యతలు ఇచ్చారు. ఉమ్మడి అనంతపురం, నెల్లూరు జిల్లాలకు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు కారుమూరి నాగేశ్వరరావు, ఉమ్మడి కడప, కర్నూలు జిల్లాలకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు, గుంటూరు జిల్లాలకు వైవీ సుబ్బారెడ్డి, ఉమ్మడి కృష్ణఆళ్ల ఆయోధ్యరామిరెడ్డి, ఉభయగోదావరి జిల్లాలు బొత్స సత్యనారాయణ, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం కోఆర్డినేటర్‌గా విజయసాయిరెడ్డిని నియమించింది. వైసీపీ పార్టీ తాజా నియామకాలు పార్టీ వ్యవస్థలో కీలకమార్పులు స్థానికంగా సమన్వయం పెంపొందించడానికి తీసుకున్న ప్రాధాన్యతను సూచిస్తున్నాయి. ఇన్‌ఛార్జీల జాబితా ప్రకటన తరువాత పార్టీని పాతళలోకంలోకి నెట్టింది వీరే. అయినా మళ్లీ వీళ్ళకే ఎందుకు ఛాన్స్ ఇచ్చారన్న ప్రశ్నలు కేడర్ నుంచి వస్తున్నారు. పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి గత ఎన్నికల్లో బాధ్యతలు తీసుకున్న జిల్లాల్లో వైసీపీ తుడిసిపెట్టుకుపోయింది. చిత్తూరు, అనంతపురం జిల్లాల ఇన్‌ఛార్జ్‌గా ఉన్న పెద్దిరెడ్డి రెండు సీట్లలో మాత్రమే పార్టీని గెలిపించగలిగారు. అందులో ఆయన ఒకటి. ఒయన సోదరుడు మరొకటి గెలిచారు. మిథున్‌రెడ్డి రెండు ఉభయగోదావరి జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహారించారు. కాని ఒక్కటి గెలవలేదు. ఉత్తరాంధ్రకు వైవీ సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణలు ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. రెండు ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు తప్ప దిగ్గజాలు కూడా గెలవలేదు. అంటే ఇప్పుడు జిల్లాలో బాధ్యతలు తీసుకున్నవారంతా గత ఎన్నికల ఫలితాలకు బాధ్యత వహించాల్సిన వారే. కానీ అందరికి మళ్లీ పెత్తనం వచ్చింది. పార్టీ కేడర్‌లోనే కాదు.. బయట కూడా అన్ని ఒక వర్గానికే అన్న చర్చ జరుగుతుంది. మొత్తం ఏడుగురు ఇన్‌ఛార్జీల్లో ఐదుగురు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ఒక బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు ఇతర వర్గాలకు చెందిన వారు. ఇప్పుడు పార్టీలో కూడా జిల్లాల అధ్యక్షులుగా ఇతర వర్గాలను నియమించినా కోఆర్డినేటర్లుగా ఒకే వర్గం వారిని పెట్టడంతో ఇక వారిదే పెత్తనం అవుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే జగన్ మాత్రం వారిపైనే నమ్మకం పెట్టుకున్నారు. సమర్థత, శక్తివంతమైన మేనేజ్‌మెంట్, విభిన్న జిల్లాల్లో వివిధ సామాజిక రాజకీయ సమీకరణలు ఉంటాయి. పార్టీ ముందుకు తీసుకెళ్లే నేతలుగా ఈ కోఆర్డినేటర్లకు బాధ్యత ఇవ్వడం ద్వారా వైసీపీ ఎన్నికల సమరంలో మరింత సమర్థవంతంగా పోరాడగలదు అని జగన్ నమ్మకం. స్థానిక అభ్యర్థుల ఎంపిక, ప్రచారం ప్రజలకు చేరువగా ఉండే విధానాలపై దృష్టి పెట్టడం అంశాలను పర్యవేక్షిస్తారు. గతంలో కూడా వీరే పర్యవేక్షించారు.



# డయేరియా మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే

## - మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు

**గుర్ల (విజయనగరం జిల్లా) అక్టోబర్ 19 ప్రభాతవార్త :** గ్రామంలో డయేరియా వ్యాధి మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను ఆరోపించారు. గుర్ల గ్రామంలో గత వారం రోజులుగా వ్యాధి ప్రబలి వరస మరణాలు సంభవిస్తున్న నేపథ్యంలో వారు శనివారం గ్రామంలో వైద్య శిబిరాన్ని సందర్శించి బాధితులకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి రోగులతో, వైద్యాధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు తమకు దిగ్భ్రాంతి కలిగించేలా ఉన్నాయన్నారు. రోగులకు బెడ్లు లేకుండా బెంచీలపై వైద్యం అందించడం చూసి నివ్వెరపోయామన్నారు. గ్రామంలో డయేరియాతో 11 మంది మరణించడం తమకెంతో బాధ కలిగించిందన్నారు. ఇలాంటి విషమ పరిస్థితి ఉన్నప్పుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కనీసం ఇక్కడ ఏం జరుగుతోందో చూసిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి మద్యం, ఇసుక పాలసీపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నేతలు శీర అప్పలనాయుడు, పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, తోట తిరుపతిరావు, బొల్లమని, జమ్ము స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రాకు తుఫాను, వరదల ముప్పు

ఏ గ్రామంలో చూసినా రైతుల ముఖాల్లో విషాదఛాయలతో కాలం గడుపుతుంటారు. ఇలాంటి పరిస్థితి ప్రతి సంవత్సరం ఎదుర్కొంటూనే ఉంటారు. ముఖ్యంగా చింతూరు, కూనవరం దాదాపుగా నీటమునిగిపోతుంది. ఇక ధవళేశ్వరం బ్యారేజీకి వరద నీరు ముంచెత్తుతుంది. ధవళేశ్వరం నుంచి సుమారు 12 నుంచి 15లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. బ్యారేజీ గేట్లు ఎత్తివేయడంతో ఆ నీరు తూర్పు గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలను ముంచెత్తుతూ సముద్రంలో కలుస్తుంటుంది. ఈ నీటిని సంరక్షించుకునే మార్గం లేకపోవడంతో వరదనీరు వృధాగా సముద్రంలో కలుస్తుంది. ఈ పరిస్థితివల్ల ముఖ్యంగా కోనసీమ ప్రాంతంలోని లంక గ్రామాలు నీట మునుగుతూ ఉంటాయి. లక్షలాది మంది నిరాశ్రయులు కావడం ప్రతి ఏటా కనిపిస్తుంది. ముఖ్యంగా పౌర్ణమి సమయంలో వరదలు, తుఫానులు వచ్చినప్పుడు తీరప్రాంతాల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. సముద్రం పౌర్ణమి రోజున ముందుకు రావడంతో బయట నుంచి వస్తున్న వరదనీటిని లోనికి తీసుకోవ దానికి వ్యతిరేకిస్తుంది. దీనితో ఎగువ నుంచి వస్తున్న వరదనీరు సముద్రంలోకి వెళ్లడానికి అవకాశం లేకపోవడంతో లంక గ్రామాలు ముంచెత్తుతుంది. ఈప్రభావం చెరువు గట్లపై పడటంతో అవిదెబ్బతిని గ్రామాలనుముంచెత్తుతుంది. లక్షలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికినీరు, ఆహారం అందించడం జరుగుతుంది. తీరప్రాంత గ్రామాల్లో సహాయక చర్యలు చేపట్టడానికి సంవత్సరంలో రెండు మూడు నెలలురెవెన్యూయంత్రాంగం ప్రత్యేక విధుల్లో కొనసాగాల్సి వస్తుంది. ఈ సమయంలో ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు కొనసాగించే అవకాశం కలగడంలేదు. ఈప్రాంత ప్రజలు దైనందిన జీవితాన్ని కొనసాగించలేకపోవడంతో ఉపాధికోల్పోతున్నారు. రాష్ట్రానికి తరచూ కలిగే ఈ ముప్పులనుంచి సంరక్షించేందుకు శాశ్వత పథకాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

మురళీధర్ శ్రీవాస్తవ

ఆంధ్రప్రదేశ్ తరచూ వరదలు, తుఫాను ముప్పు ఉండటంతో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ ప్రకృతివరంగా ఏర్పడ్డ జలవనరులు ఒక వరంగా భావించవచ్చు. అయితే ప్రయోజనాలతో పాటు వీటి వల్ల ముప్పు కూడా పొంచి ఉండటంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం కనీసం రెండు మూడు సార్లు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటం వల్ల భారీ వర్షాలు, వరదలు వస్తున్నాయి. దీనికి తోడు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక వంటి ఎగువ రాష్ట్రాల్లో అధిక వర్షాలు కురిస్తే ఆ ప్రభావం కూడా ఆంధ్రప్రదేశ్‌పై చూపుతోంది. ఒకవైపు వరదలు, మరోవైపు తుఫానులు ఆంధ్రప్రదేశ్‌ను తరచూ అతలాకుతలం చేస్తున్నాయి. దీనికి తోడు పోలవరం నిర్మాణం పూర్తి కాకపోవడం, కాఫర్ డ్యామ్‌లో లోపాలు కూడా ప్రజలకు శాపంగా మారాయి. అదేవిధంగా నదీపరివాహక ప్రాంతాలు, చెరువు శిఖం భూములు కబ్జాకు గురికావడంతో వరదల్లో తొక్కుతూ వస్తున్న వరదనీరు కాలనీలను, గ్రామాలను ముంచెత్తుతున్నాయి. ప్రకృతివరంగా వస్తున్న వైపరీత్యాల వల్ల ఒకవైపు సమస్యలు ఎదుర్కొంటూ ఉంటే మానవతప్పిదాలు ఇబ్బందులను మరింత జటిలం చేస్తున్నాయి. రాష్ట్రంలో విస్తారమైన సముద్ర తీరం, జీవనదులు, వాటికి చెందిన ఉపనదులు, అటవీప్రాంతం, పర్వతశ్రేణులు వంటివి రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నాయి. వీటికి తోడు ప్రకృతివైపరీత్యాలు కూడా వెంటాడుతున్నాయి. వెయ్యి కిలోమీటర్లకు పైగా సముద్రతీరంతో పాటు కృష్ణా, గోదావరి, పెన్నా, వంశధార, తుంగభద్ర, నాగావళి, కుందూ, స్వర్ణముఖి, హంద్రి, చిత్రావతి, శబరి, చంపావతి, పాపాఘ్ని, శారదా, పెన్‌గంగా, డిండి, గుండ్లకమ్మ, ప్రాణహిత, సీలేరు వంటి నదులు రాష్ట్రం మీదుగా ప్రవహిస్తున్నాయి. వీటిలో ప్రధానంగా, గోదావరి, కృష్ణానదులకు ఉపనదులు కూడా ఉన్నాయి. ఇవి వివిధ జిల్లాల మీదుగా ప్రవహిస్తుంటాయి. దీనికి తోడు నెల్లూరు జిల్లా నుంచి ప్రకాశం, గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం వరకు సుమారు వెయ్యి కిలోమీటర్లకుపైగా బంగాళాఖాతం సముద్ర తీరంఉంది. దేశం మొత్తంమీద పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా తుఫానులు, వరదలు వస్తుంటాయి. నెల్లూరు జిల్లాలో అయితే రుతుపవనాల కంటే తుఫానుల వల్ల వచ్చే వర్షాలపై ఆధారపడి పంటలు సాగుచేస్తారు. రాష్ట్రంలో రాయలసీమలోని నాలుగు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాలకు సముద్రతీరం ఉంది. బంగాళాఖాతంలో తరచూ వాతావరణ మార్పులతో అల్పపీడనం ఏర్పడటం, అది వాయుగుండంగా తీవ్రతరం కావడం సర్వసాధారణంగా




మారింది. తుఫానులు వచ్చినప్పుడు తీరప్రాంత గ్రామాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఈ వర్షాలు కొన్ని సందర్భాల్లో వారం నుంచి పదిరోజుల పాటు నిరవధికంగా కురుస్తాయి. ఈ సమయంలో సాధారణ జనజీవనం స్తంభించిపోతుంది. పంటలు నీటమునిగి భారీ నష్టం కలుగుతుంది. రోడ్లు దెబ్బతింటాయి. వాటిని మరమ్మత్తు చేసేలోగా మళ్లీ తుఫాను వచ్చి రోడ్లు గుంతలమయంగా మారుతూ ఉంటుంది. ముఖ్యంగా హుదూద్ వంటి తుఫానులు ఉత్తర ఆంధ్ర ప్రాంతాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఉభయగోదావరి, ప్రకాశం, నెల్లూరు జిల్లాకు తుఫానుల బెడద అధికంగా ఉంటోంది. లక్షలాది ఎకరాల్లో పంట దెబ్బతింటోంది. ముఖ్యంగా నెల్లూరు, ఉభయగోదావరి జిల్లాల తీర ప్రాంతంలో చేపలు, రొయ్యల చెరువులు ఉన్నాయి. భారీ వర్షాల వల్ల ఆక్వా రైతులు నష్టపోతున్నారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక ఉపద్రవం ఆక్వా రైతాంగాన్ని దెబ్బతీస్తోంది. ఈ సంవత్సరంలో జూలై నెలలో భారీగా వరదలు రాష్ట్రాన్ని చుట్టుముట్టాయి. ముఖ్యంగా కృష్ణాజిల్లాలో అధిక ప్రభావం చూపించాయి. విజయవాడ నగరం వరదల తాకిడికి చిగురుటాకులా విలవిల్లాడింది. చాలా కాలనీల్లో మొదటి అంతస్తు వరకు వరద నీరు చేరింది. బుడమేరు వాగుకు ఆకస్మికంగా వచ్చిన వరదలతో ప్రజలు తమను తాము రక్షించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అధికార యంత్రాగం, ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రజలను ఆదుకున్నారు. ముఖ్యంగా రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరద తాకిడి ప్రాంతాల్లోనే మకాంవేసి వరదబాధితులను ఆదుకున్నారు. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ ఎఫ్ బలగాలు రంగంలో దిగి సహాయక చర్యలు చేపట్టాయి. ఇక తరచూ కృష్ణా, గోదావరి నదులకు వరదలు వస్తున్నాయి. గోదావరి నది పొంగినప్పుడు ఖమ్మం జిల్లాను ఆనుకొని ఉన్న ఆంధ్రా ప్రాంతం వరదల బారిన పడుతోంది. ముఖ్యంగా భారీ వరదలతో గోదావరి నది ఉగ్రరూపం దాల్చినప్పుడు కూనవరం–వి. ఆర్.పురం మధ్య ఉన్న గోదావరి–శబరి సంగమం వద్ద శబరి నది, శబరినదికి ఉప నదులైన అనేక వాగులు, నదుల్లోకి వరదనీరు ఎగబాకుతుంది. దాని కారణంగా ముంపు మండలాల్లోని దాదాపు 30 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటూ ఉంటాయి. రహదారుల మీదుగా వరద నీరు ప్రవహించడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతుంటాయి. ఆటోలు, బస్సులు, ఇతర వాహనాలు, బండ్లు తిరిగే రోడ్లపై పడవలు తిరుగుతుంటాయి. కమ్ముకుంటున్న కారుమబ్బులు, పెరుగుతున్న గోదావరి వరద పరిస్థితి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. నాట్లేసిన వరి పొలాలు నీటమునిగిపోతాయి. నారు కుళ్లిపోయే పరిస్థితి దాపురించింది. దాంతో ఏగ్రామంలో చూసిన రైతుల ముఖాల్లో విషాదఛాయలతో కాలం గడుపుతుంటారు. ఇలాంటి పరిస్థితి ప్రతి సంవత్సరం ఎదుర్కొంటూనే ఉంటారు. ముఖ్యంగా చింతూరు, కూనవరం దాదాపుగా నీటమునిగిపోతుంది. ఇక ధవళేశ్వరం బ్యారేజీకి వరద నీరు ముంచెత్తుతుంది. ధవళేశ్వరం నుంచి సుమారు 12 నుంచి 15 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. బ్యారేజీ గేట్లు ఎత్తి వేయడంతో ఆనీరుతూర్పు గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలను ముంచెత్తుతూ సముద్రంలో కలుస్తుంటుంది. ఈ నీటిని సంరక్షించుకునే మార్గం లేకపోవడంతో వరద నీరు వృధాగా సముద్రంలో కలుస్తుంది. ఈ పరిస్థితివల్ల ముఖ్యంగా కోనసీమ ప్రాంతంలోని లంక గ్రామాలు నీట మునుగుతూ ఉంటాయి. లక్షలాది మంది నిరాశ్రయులు కావడం ప్రతి ఏటా కనిపిస్తుంది. ముఖ్యంగా పౌర్ణమి సమయంలో వరదలు, తుఫానులు వచ్చినప్పుడు తీరప్రాంతాల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. సముద్రం పౌర్ణమి రోజున ముందుకు రావడంతో బయట నుంచి వస్తున్న వరద నీటిని లోనికి తీసుకోవడానికి వ్యతిరేకిస్తుంది. దీనితో ఎగువ నుంచి వస్తున్న వరద నీరు సముద్రంలోకి వెళ్లడానికి అవకాశం లేకపోవడంతో లంక గ్రామాలను ముంచెత్తుతుంది. ఈ ప్రభావం చెరువు గట్లపై పడటంతో అవి దెబ్బతింటాయి. గండ్లు పడటంతో చెరువుల్లోని నీరు గ్రామాలను ముంచెత్తుతంది. లక్షలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి నీరు, ఆహారం అందిండం జరుగుతుంది. తీరప్రాంత గ్రామాల్లో సహాయక చర్యలు చేపట్టడానికి సంవత్సరంలో రెండు మూడు నెలలురెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక విధుల్లో కొనసాగాల్సి వస్తుంది. ఈ సమయంలో ఇతర అభివృద్ధి కార్యక్రమాలు,ప్రభుత్వ పథకాలు కొనసాగించే అవకాశం కలగడం లేదు. ఈ ప్రాంత ప్రజలు దైనందిన జీవితాన్ని కొనసాగించలేకపోవడంతో ఉపాధికోల్పోతున్నారు. రాష్ట్రానికి తరచూ కలిగే ఈ ముప్పుల నుంచి సంరక్షించేందుకు శాశ్వత పథకాలు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. ●

# ఈత మొదలు..

జమ్ము- కాశ్మీర్

ఎ.వి.వి ప్రసాద్

పదేళ్ల తర్వాత జరిగిన ఎన్నికలు కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యానికి మళ్లీ ఊపిరులూదాయి. అది కాశ్మీరేనా! అని అందరు ఆశ్చర్యపోయేంత ప్రశాంతంగా ఎన్నికలు కూడా జరిగాయి. గత పదేళ్లలో ఆర్టికల్ 370 రద్దు, తర్వాత కేంద్ర పాలిత ప్రాంతంకావడం జమ్ము–కాశ్మీర్‌లో చాలా మార్పులకు దారితీశాయి. రాజకీయ సమీకరణాలుకూడా మారాయి. ప్రాంతీయ పార్టీలను పక్కనపెట్టి బిజెపి అధికారంలోకి వస్తుందనే అంతా భావించారు. అయితే అందరి అంచనాలను తలకిందులు చేస్తూ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి)అధికారంలోకి వచ్చింది. ఎన్‌సికిగాని, ఆపార్టీ అధినేతలైన ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లాకు అధికారం కొత్తకాకపోయినా, ఈ ఎన్నికల ద్వారా వచ్చిన అధికారం మాత్రం కొత్తదే, నిజంగా కత్తిమీద సాము వంటిదే. అసలే కేంద్రపాలిత ప్రాంతం. ఢిల్లీ తరహాలో అధికారం చెలాయించడానికేమీ ఉండదు. అన్నిటికీ కేంద్రంపై ఆధారపడవలసిందే. దానికితోడు గత జులైలో జెకె లెఫ్టినెంట్ గవర్నర్‌కు శాంతిభద్రతలకు సంబంధించి విశేషమైన అధికారాలు కట్టబెట్టారు. దానివల్ల జెకె సిఎం పాత్ర మరీ నామమాత్రంగా మిగిలిపోతుంది. అయినా 'సిఎం' హోదాలో లభించే మర్యాదలు, హక్కులకు ఇబ్బంది ఉండదు గనుక కొంత వరకు తృప్తి లభించవచ్చు. రాష్ట్రానికి గతంలో మాదిరిగా పూర్తిస్థాయి అధికారాలు లేకపోవడంతో పోటీ చేయడానికి కూడా ఒమర్ తొలుత ముందుకు రాలేదు. అయితే జెకెకు తిరిగి రాష్ట్ర హోదా సాధించడమే తమ లక్ష్యమని ఎన్నికల ప్రచారంలో ఎన్‌సి పేర్కొనడంతో, అది సిద్ధించాలంటే తాను సిఎం సీటు అధిష్టించాల్సిన అవసరం ఉన్నదని భావించి బరిలోకి దిగారు. దిగినందుకు ఎన్‌సి తిరిగి అధికారంలోకి వచ్చినా, అసలు సమస్యలు ఇప్పుడే మొదలయ్యాయని కూడా చెప్పాలి. గత జూన్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బారాముల్లా నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఒమర్ కేవలం కొద్దివారాల్లోనే తిరిగి అసెంబ్లీకి పోటీ చేసి ఘన విజయం సాధించడం కూడా ఆశ్చర్యకరమైన పరిణామమే. గతంలో 2009–14 మధ్య అధికార పీఠాన్ని అధిష్టించిన ఒమర్ తన తండ్రి ఫరూక్ అబ్దుల్లా తాతషేక్ అబ్దుల్లా మాదిరే ప్రజాదరణ అధికంగానే సాధించారు. 28 యేళ్ల వయసులోనే ఎంపిగా ఎన్నికై రికార్డు సృష్టించిన ఒమర్ కేంద్రంలో కూడా మంత్రి పదవి అలంకరించారు. 2009 వరకు అటు ఢిల్లీ, ఇటు కాశ్మీర్ మధ్య తిరిగినా, తొలిసారి సిఎం అయిన తర్వాత నుంచి రాష్ట్రం మీదేదృష్టిని కేంద్రీకరించారు. తొలిసారి కాంగ్రెస్‌తో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒమర్ అబ్దుల్లా ఈసారి కూడా అదేబాట పట్ట వచ్చనుకున్నారు గానీ, కాంగ్రెస్ అధికార చట్రంలోకి రాకుండా బయటే ఉండిపోయింది. అసెంబ్లీలోని మొత్తం90 సీట్లలో ఎన్‌సి కూటమికి 49సీట్లు వచ్చినా, దానిలో కాంగ్రెస్‌కు వచ్చినవి ఆరు మాత్రమే. 42 సీట్లతో ఎన్‌సి అన్నిపార్టీల కంటె ఆధిక్యంలో ఉండగా మరి కొందరు ఇండిపెండెంట్లు కూడా మద్దతుఇవ్వడంతో తేలికగానే సింహాసనం అధిరోహించింది. మరో ప్రధానమైన ప్రాంతీయ పార్టీ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి) ఈసారి చాలా బలహీనపడిందనే చెప్పాలి. కేవలంమూడు సీట్లకే పరిమితమైన పిడిపిలో సీనియర్ నేతలు సైతం పలువురు పరాజితులయ్యారు. పిడిపిఅధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి అయినమెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజాముఫ్తీ కూడా ఓటమి పాలయ్యారు. 2014ఎన్నికల్లో 22.67 శాతం ఉన్న పిడిపి ఓట్లు తాజా ఎన్నికల్లో 8.87 శాతానికి పడిపోయాయి. అదే సమయంలో ఎన్‌సి ఓట్ల శాతం 20నుంచి 23శాతానికి పెరగడం విశేషం. అయితే 29సీట్లు మాత్రమే వచ్చిన బిజెపికి ఓట్ల శాతం మాత్రం ఎన్‌సి కంటె 2 శాతం ఎక్కువగా 25.64శాతం రావడం గమనించవలసినఅంశం. 370 అధికరణం రద్దు కారణంగా మెజారిటీ తప్పక రావచ్చని భావించిన బిజెపికి ఆశాభంగమే అయినా, ఓట్లశాతం గణనీయంగా పెరగడం కొంత ఊరట కలిగించింది. ఈ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగిన బిజెపి, కూటమిలో ఉన్న కాంగ్రెస్ కంటె మెరుగైన ఫలితాలే సాధించిందని చెప్పాలి. 2014లో ఆ పార్టీకి 25స్థానాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు మరో నాలుగు పెరిగాయి. ఓట్లు 2శాతంపైగా పెరిగాయి. ఓట్లశాతం పెరిగినా, అధికారానికి అవసరమైన మెజారిటీ రాకపోవడంతో బిజెపిదూరంగా ఉండిపోయింది. కాంగ్రెస్‌కు 2014లో 12సీట్లు రావడంతో ఈసారి మరో అయిదారైనా ఎక్కువ రావచ్చని భావించింది. కానీ కాశ్మీర్ లోయలో 5సీట్లు, జమ్ముప్రాంతంలోఒక్క సీటు మాత్రమే రావడంతో ఆపార్టీ కూడా అధికారానికి దూరంగానే ఉండిపోయింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఒక్కస్థానంలో సాధించిన విజయం కూడా గమనింపదగ్గదే. జమ్ములో బిజెపికి అత్యధికంగా 29 సీట్లు వచ్చినా కాశ్మీర్‌లో ఒక్క సీటు కూడా లభించలేదు. అదేవిధంగా ఎన్‌సికి కాశ్మీర్‌లో 41 సీట్లురాగా, జమ్ములో 8సీట్లు మాత్రమే వచ్చాయి. దీనిని బట్టిచూస్తే జమ్ము ప్రాంతంలో బిజెపి గట్టి పట్టుసాధించినట్లుగా కనిపిస్తుంది. ఈ ఫలితాల సారాంశాన్ని పరిశీలిస్తే కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఎంతఅవసరమో అర్థమవుతుంది. అన్నిపార్టీలప్రచారం ఆ అంశం చుట్టూనే తిరిగింది. బిజెపి కూడా రాష్ట్రహోదా విషయంలో వ్యతిరేకత చెప్పలేదు గనుక త్వరగా ఆ దిశలో చర్యలు తీసుకొంటుందనే భావించాలి. 32 స్థానాలకు పోటీచేసిన కాంగ్రెస్ ఆరుస్థానాలు మాత్రమే గెలిచిందంటే, ఆ పార్టీని ప్రజలు దాదాపు తిరస్కరించినట్లుగానే భావించాలి. గతంలో ఎన్‌సి, పిడిపి మధ్యమాత్రమే గట్టి పోటీకనిపించగా, ఈఎన్నికల్లో ఎన్‌సి, బిజెపి మధ్య ఆ పోటీ కనిపించింది. కాంగ్రెస్, పిడిపి కనుమరుగయ్యే పరిస్థితివచ్చింది. సంచలనాలు సృష్టిస్తానని ప్రకటించి సోదిలోకి కూడా రాకుండాపోయిన గులాంనబీ ఆజాద్‌కుఈ ఎన్నికలు చక్కనిగుణపాఠం నేర్పాయనికూడాచెప్పవచ్చు. ఇప్పుడు భారమంతా ఒమర్ పైనే ఉంది. జెకెకు ఆయనతిరిగి రాష్ట్రహోదా సాధించగలిగితే చరిత్రలో మిగిలిపోతారు. లేకుంటే మరో సిఎం మాత్రమే అనిపించుకుంటారు. చూడాలి. ●



ఒమర్ అబ్దుల్లా

# కయ్యానికి కాలుదువ్వుతున్న కిమ్

ఉత్తర కొరియా

గన్ని మోహన్

ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్‌కు దక్షిణ కొరియా అన్నా, అమెరికా అన్నా అసలు గిట్టదు. అటు చైనా ఇటు రష్యాతో దోస్తీ చేసేందుకే ఎక్కువ ఇష్టపడుతుంటాడు. ఆధునిక నియంతగా పేరున్న ఈ ఉత్తరకొరియా అధ్యక్షుడు ఏ నిమిషంలో ఏ నిర్ణయం ప్రకటిస్తాడో ఎవ్వరికీ అంతుబట్టదు. అందుకేనేమో కిమ్ ఏంచేస్తుంటాడన్న అంశంపైనే ఎక్కువదేశాలు ఫోకస్ పెడుతుంటాయి. ఈమధ్యకాలంలో పొరుగుననే ఉన్న దక్షిణ కొరియాను తమ శత్రుదేశంగా ప్రకటించాడు. అంతేకాకుండా ఆదేశానికి ఉన్న సరిహద్దు మార్గాలన్నింటినీ మూసివేసాడు. రైలు, రోడ్డు మార్గాలు పూర్తిగా బంద్ అయ్యాయి. నిస్సైనికీకరణ ప్రాంతంలో కూడా ఉత్తరకొరియా ఆధిపత్యాన్నే కొనసాగిస్తామన్నట్లుగా అతడి చర్యలున్నాయి. ఇక భవిష్యత్తులో ఎలాంటి ఒప్పందాలకు తావులేకుండా సరిహద్దులను పూర్తిగా బాంబులతో పేల్చివేసి ధ్వంసంచేసాడు. దీనితో ఇప్పుడు ఆ మార్గాలు పునరుద్ధరించాలన్నా కొన్ని దశాబ్దాలుపడుతుంది. అణ్వాయుధాల తయారీలో అందెవేసిన చేయిగా ఉన్నకిమ్ నిన్నమొన్నటివరకూ అమెరికానే పేల్చేస్తామని, అణుక్షిపణులు ప్రయోగిస్తామని హెచ్చరికలు చేసాడు. ఇప్పుడు తాజాగా దక్షిణ కొరియాపై అణ్వాయుధాలు ప్రయోగిస్తామని కూడా ప్రకటించి శత్రుదేశాల్లో భయం పుట్టించాడు. తమ దేశంపై దాడులకు పూనుకోవాలని చూస్తే అణ్వాయుధాలతో దక్షిణకొరియాను నాశనం చేస్తామని ఏకంగా ప్రతిజ్ఞచేసేసాడు. ఆయన హెచ్చరికలకు అనుగుణంగానే ఇటీవలికాలంలో యురేనియం నిల్వలున్న స్థావరాన్ని సందర్శించి అక్కడి అణ్వాయుధాలు, ఇతర అణుసంపత్తిని పరిశీలించాడని సమాచారం. ఉత్తరకొరియా సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే దక్షిణకొరియాను అంతం చేసేందుకు అవసరమైన అన్నిశక్తులను వినియోగిస్తామని, వాటిలో అణ్వాయుధాలు కూడా ఉండవచ్చని వెల్లడించాడు. ఈపరిస్థితి అంటూ తలెత్తితే ఇక దక్షిణకొరియా ప్రపంచ చిత్రపటంలో కనిపించడం కష్టమేనని తేల్చేశాడు. ఇటీవలి కాలంలో ఉత్తరకొరియా అణ్వాయుధాల తయారీని పెంచింది. అంతేకాకుండా రష్యాతో తన సంబంధాలను మరింత పటిష్టం చేసుకుంటూ వస్తోంది. అనుకున్నదే తడవుగా రష్యాకు 1500దళాలను ఉక్రెయిన్‌పై యుద్ధానికి పంపించింది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా తనకు రష్యా వెన్నుదన్నుగా ఉంటుందనే కిమ్ ధీమా అని ఈ బంధాలు తెలియజేస్తున్నాయి. గతంలోకూడా రష్యా అధ్యక్షుడు పుతిన్ రెండుపర్యాయాలు ఉత్తరకొరియాలోపర్యటించి రక్షణరంగపరంగా ఒప్పందాలు చేసుకున్నాడు. మరోపక్క చైనాతో కూడా కిమ్‌దోస్తీకి ఆసక్తి చూపిస్తున్నాడు. అమెరికా అంటే మండిపడే దేశాలు కనిపిస్తే చాలు దోస్తీకి ఎగబడుతున్నట్లు ఇటీవలి కిమ్ ధోరణులు స్పష్టం చేస్తున్నాయి. అంతేకాకుండా పొరుగుదేశం దక్షిణ కొరియాను తనదైన చేష్టలతో కవ్విస్తుండటంకూడా జరుగుతోంది. చెత్తనింపిన బెలూన్లను దక్షిణకొరియా గగనతలంలోకి పంపించిన సంఘటనలు పదేపదే జరిగాయి. చెత్తతోనింపిన బెలూన్లను పంపించడం ద్వారా దక్షిణకొరియాలో అనారోగ్యం ప్రభలేటట్లు చర్యలు తీసుకోవడమేనన్నది కిమ్‌లక్ష్యం. అయితే వీటన్నింటినీ చాకచక్యంగా ఎదుర్కొనడం దక్షిణ కొరియాకు అలవాటే. దక్షిణకొరియా తీరంలో మొహరించిన అమెరికా సేనలను పంపించేయాలన్నదే కిమ్ ప్రధాన డిమాండ్. అయితే అందుకు దక్షిణకొరియాకు కూడా సుతరాము ఇష్టంగాలేదు. అదే జరిగితే ఇక కిమ్ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండాఉంటుందని ముందే తెలుసుకున్న దక్షిణ కొరియా కిమ్ హెచ్చరికలకు ధీటుగా బదులిచ్చింది. తమవద్ద ఉన్న బాలిస్టిక్ క్షిపణులు కిమ్ దేశం అంతానికి సరిపోతాయని హెచ్చరించింది. రెండు దేశాలు మళ్లీ ఏకం కావాలన్న చిరకాల ఆకాంక్ష ఇక నెరవేరదని కిమ్‌చేష్టలతో స్పష్టం కావడంతో దక్షిణకొరియా కూడా తనదైన శక్తివంతమైనరక్షణ వలయానికి ప్రణాళికలు వేసింది. అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతున్న దక్షిణకొరియా వాణిజ్యం ప్రపంచదేశాల్లో అత్యధికంగా ఉంది. పొరుగుదేశం తనను శత్రుదేశంగా పరిగణించడంతో రానున్నముప్పును అధిగమించేందుకు అణు, ఆయుధ సంపత్తిని మరింతగా పెంచుకుంటూ వస్తోంది. హ్యూన్‌మో–5 బాలిస్టిక్ క్షిపణిని తయారుచేసింది. ఇప్పటికే దక్షిణకొరియా దేశ మిలిటరీ భాగస్వామిగా అమెరికా కొనసాగుతోంది. తమకు ఎలాంటి ముప్పుఎదురైనా అమెరికా తమకు కొండంత అండగా నిలుస్తుందని కొరియా పాలకుల ధీమా. రెండుదేశాల మధ్య కొనసాగుతున్న ఈ ఆయుధ కసరత్తులు ఏపరిస్థితులకు దారితీస్తాయోనని సర్వత్రా ఆందోళన పెరిగింది. ఈపరిస్థితులకు మరింత మద్దతు నిచ్చేవిధంగా అమెరికా బి–1బిబాంబర్ యుద్ధవిమానాన్ని కొరియాసాయుధ దళాల దినోత్సవం రోజున ఆదేశ గగనతలంలో విహరించింది. దీనితో ఉ.కొరియా అనుమానాలు మరింతపెరిగాయి. తనదైన వింతచేష్టలతో తరచూ వార్తల్లో నిలిచే కిమ్‌జాంగ్ ఇప్పుడు తన దృష్టినంతా దక్షిణకొరియాపైనే పెట్టినట్లుతెలుస్తోంది. అణ్వాయుధ సంపత్తిని పెంచుకునే దిశగా కసరత్తులుపెరిగాయంటే రెండుదేశాలు విలీనమై ఒకేఒక్కదేశంగా ఆవిర్భవించాలన్నచిరకాలఆకాంక్ష ఇప్పట్లో నెరవేరదని తెలిపోయింది. అసలు ఈ వివాదానికి కారణం కూడా ఈ రీయూనియన్ డిమాండ్ అనిచెప్పాలి. అమెరికాతో అంటకాగుతున్నదని దక్షిణకొరియాతో విలీనం కావడం కిమ్‌కు సుతరాము ఇష్టంలేదు. దీనికితోడు మిత్రపక్షాలుగా ఉన్న దేశాలు కూడా కిమ్‌ను సహజంగానే ఎగదోస్తున్నాయి. ఈపరిస్థితుల్లో మధ్యప్రాచ్యంలోని ఉద్రిక్తతలకు తోడు ఆసియా ఖండంలో కూడా ఉద్రిక్తతలు పెరిగేప్రమాదం పొంచిఉంది. అందుకు కారణం కూడా ప్రధానంగా కిమ్ వ్యవహారశైలి, ఆయన ప్రకటనలేనని నిస్సంకోచంగా చెప్పుకోవచ్చు. మొత్తంగా ఈ పరిస్థితులన్నింటినీ పరికిస్తే ఉత్తర, దక్షిణకొరియాలమధ్య కూడా యుద్ధప్రమాదం పొంచిఉందని చెప్పక తప్పదు. ప్రపంచదేశాలు ఈ రెండుదేశాలపైకఠినతర ఆంక్షలతో దారికి తీసుకురావాల్సిన అనివార్య పరిస్థితులు ఈ సరిహద్దుల్లో అలుముకున్నాయని చెప్పవచ్చు. ●



కిమ్‌జాంగ్ ఉన్

# అగ్రరాజ్యాల పెత్తనం..యుఎన్‌ఓ పతనం

వి.వి.రమణ

సత్తా లేని ఐక్యరాజ్యసమితి, పతనమంచున యుఎన్ఓ. కాలం చెల్లిన యుఎన్ఓ. ఈ మధ్యకాలంలో జరుగుతున్న పరిణామాలను చూస్తే, ఎవరికైనా యుఎన్ఓపై ఇలాంటి అభిప్రాయం కలగకమానదనిపిస్తుంది. ఎందుకంటే ప్రపంచ ప్రజానీకం యుఎన్ఓ వైపు ఆశగా చూస్తున్నది. కాని యుఎన్ఓ పనితనంలో పసలేని విధంగా ఉంటుంది. ఎన్నో విజయాలను చూసిన యుఎన్ఓ ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలలో పూర్తిస్థాయిలో జోక్యాన్ని చేసుకోలేకపోవటం ప్రపంచ ప్రజానీకానికి నిరాశానిస్పృహలను కలిగిస్తుందనే అభిప్రాయం కలుగుతుంది. యుద్ధ జ్వాలల నుంచి తమను తాము కాపాడుకోవటానికి, శాంతియుతమైన ప్రపంచ స్థాపనకు మానవులలో ఉన్న అకుంఠిత ఆశయాలే ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థల స్థాపనకు దారితీశాయి. ఇది ప్రపంచ మానవులను శాంతిపథంలో నడిపేందుకు తన ఆయుధాలు అయిన శాంతియుత పరిష్కారం, సమష్టి భద్రత, దౌత్యనీతి లాంటి వాటిలో భాగంగా సంప్రదింపులు, పలుకుబడి, మధ్యవర్తిత్వం, విచారణ, ఒప్పందాలు, న్యాయ తీర్పులను అనుసరిస్తూ ఇలా ఎన్నో విషయాలను అందిపుచ్చుకొని పనిచేసే యుఎన్ఓ, నేడు జరుగుతున్న పరిణామాలకు పూర్తి బాధ్యతాయుతంగా పని చేయలేకపోతున్నదా? లేక తన ప్రయత్నాలలో సఫలీకృతం కాలేకపోతున్నదా? అనే అభిప్రాయం ప్రపంచ దేశాలకు కలుగుతుంది. గత మూలాలను గమనించినట్లయితే, శాంతి ప్రస్తావనలు ప్రాచీన కాలం నుండే ప్రబోధనలో ఉన్నాయి. ప్రాచీన గ్రీకు రాజనీతి తత్త్వవేత్తలైన ప్లేటో, అరిస్టాటిల్ సంప్రదింపులు, మైత్రి బంధాలు, హెచ్చరికలు, లంచాలు ఇవ్వటం వంటి పద్ధతుల ద్వారా దేశాలు పరస్పరం ప్రయోజనం పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే మధ్యయుగ కాలంలో కూడా తత్త్వవేత్తలైన థామస్ అక్వినాస్ చైనా తత్త్వవేత్త కన్ఫ్యూసియస్, మోతి, డాంటే, అలేఘరి వంటి ఇటాలియన్ రచయితలు ఇలా చెప్పుకుంటూపోతే అహింసను ఆయుధంగా చేసుకొని పోరాడిన గాంధీజీ వరకు చాలా మంది యుద్ధాన్ని వ్యతిరేకించి శాంతిమార్గాన్ని ఆచరించాలని చెప్పినవారే. ఒక విషయాన్ని గమనించినట్లయితే, హేగ్ లాంటి ఎన్నోరకాల శాంతి సమావేశాలు ఎన్నోసార్లు నిర్వహిస్తున్న సమయంలో కూడా మొదటి ప్రపంచయుద్ధం ముంగిట ప్రపంచం తలదించుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. వీటిని ఆపటానికి వర్సాయిల్స్ సంధిలను నడపటం, పారిస్ శాంతి సమావేశాలను నిర్వహించటం, తదనంతరంగా ఉడ్రోవిల్సన్ కృషి వలన ప్రపంచ శాంతి పరిరక్షణార్థంగా నానాజాతి సమితి ఆవిర్భవించటం తెలిసిందే. అనగా ఇక్కడ జాగ్రత్తగా గమనిస్తే, ఒక యుద్ధం ముందు సభలు, సమావేశాలు, శాంతిపై చర్చలు జరుగుతుండగానే యుద్ధం తనపని తాను చేసుకుంటూపోతుంది. యుద్ధం ముగియగానే మళ్ళీ చర్చలు, సభలు, సమావేశాలు, సంధులు, శాంతిమార్గాలు అనుసరిస్తూ, యుద్ధ గాయాలతో ఏదో ఒక సమితిని గాని ఏదో ఒక సంస్థను గాని ఏర్పాటు చేసుకొని శాంతిమార్గం బాధ్యతను దానికి అప్పగించటం అనేది పరిపాటిగా మారిపోతుంది. దానిని నడిపించేది మాత్రం పెద్ద రాజ్యాలే. మొదటి ప్రపంచయుద్ధం ముగియటంతో నానాజాతి సమితిని ఏర్పాటు చేసుకొని ప్రపంచ శాంతి అనే బాధ్యతను తనకు కట్టిపెట్టాయి ఈ పెద్ద రాజ్యాలు. ఈసమితి ఎన్నోరకాల శాంతి మార్గాలను సూచిస్తూ, అందులో ముఖ్యమైనదిగా నిరాయుధీకరణను సూచించింది. ఇది చాలా అత్యవసరమని సమితి గగ్గోలు పెట్టింది. దానిని పెడచెవిన పెట్టిన ప్రపంచ దేశాలు ఆయుధాలను సమీకరించుకొని ఆధిపత్య పోరు మొదలు పెట్టి, రెండవ ప్రపంచయుద్ధం ముంగిట మరోసారి ప్రపంచం తలదించుకునేటట్లు చేశాయి. వైఫల్యాలుగా భావించటం, యుఎన్ఓ ప్రస్తావన రావటం, అది ఏర్పడటం ప్రపంచ శాంతి వచనంలో భాగంగా చకచకా జరిగిపోయాయి. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమనగా, మొదటి రెండు ప్రపంచయుద్ధాల ముందు రాజ్యాలకు జరగబోయే పరిస్థితులు అవగతమై, శాంతిసభలు నిర్వహించటం, చర్చలు జరపటం జరిగినప్పటికీ రాజ్యాలు పోగేసుకున్న ఆయుధాల వలన ఆ రెండు యుద్ధాలు ఆగలేదు. యుద్ధం ఆగిన తర్వాత మళ్లీ శాంతి వచనాలతో ఏదో ఒక సమితినో లేక ఏదో ఒక సంస్థనో ఏర్పాటు చేసుకొని శాంతిమార్గంలో అన్వేషించే బాధ్యతను వాటికి అప్పగిస్తున్నాయి ఈ పెద్ద రాజ్యాలు. యుద్ధ గాయాలు మానేంతవరకు ఆర్థిక పరిస్థితులు చక్కబడే వరకు, ఆయుధాలను పోగేసుకునేంత వరకు సమితి, సంస్థల మాటలను అగ్రరాజ్యాలు గౌరవిస్తున్నట్లుగా వాటి చాటున ఉండునట్లుగా ఉంటున్నాయి. ప్రస్తుత ఈ తరుణంలో గమనించినట్లయితే, జరుగుతున్న ఈ ఆధిపత్య యుద్ధాలను పరిశీలిస్తే బహుశా రాజ్యాలకు పూర్వ యుద్ధగాయాలు మానిపోయినట్లుగా, ఆయధ సామాగ్రి సమీకరణలు చేసుకున్నట్లుగా ఉన్నదని పరిశీలించే వారికి అనిపించక మానదేమో. ఎన్నో శాంతి ఒప్పందాలు, శాంతిసభలు నిర్వహిస్తూ, యుఎన్ఓ శాంతిమార్గాలు అనుసరించినప్పటికీ, అవిమొదటి, రెండవ ప్రపంచయుద్ధాల ముందు తలవంచాల్సిన పరిస్థితి వచ్చింది అప్పుడు. మరి ఇప్పుడు యుఎన్ఓలో సభ్యులుగా సుమారు 193దేశాలు, వీటో అధికారాలున్న అగ్రరాజ్యాలు, 25రకాలుగా పనిచేసే వివిధ రకాలసంస్థలు, న్యాయస్థానాలు అన్నీఉండి కూడా, కార్చిచ్చులా రగిలిపోతున్న ఈ నవ యుద్ధాలను ఆపలేకపోతున్నాయి అంటే వాటిముందు యుఎన్ఓ చతికిలపడినట్లుగా ఉన్నదనేఅభిప్రాయం కలగక తప్పదేమో అనిపిస్తుంది. అలాఅని యుఎన్ఓ సంస్థకు విజయాలు లేవనిచెప్పలేం. తన శాంతి సామర్థ్యంలో కొన్ని విజయాలు సాధించింది. దీనికి కొన్నికారణాలు లేకపోలేదు. అప్పుడప్పుడే ముగుస్తున్న రెండో ప్రపంచ యుద్ధంనుండి అలసిపోయిన దేశాలు వాటిముందు భయానక పరిస్థితులను నెలకొన్నప్పుడు ఆయుధ సంపత్తి కరిగిపోయే సమయంలో, శాంతి ఒప్పంద మార్గాలు ఉంటే బాగుంటుందనే పరిస్థితులు నెలకొన్నప్పుడు మాత్రమే ఎవరైనా శాంతిమార్గాన్ని అనుసరిస్తారు. అలిసిపోయిన ప్రతిదేశం, కొత్తగా పుట్టుకొచ్చే మరికొన్నిదేశాలు, అదేసమయంలో అగ్రరాజ్యాలు ఒకే తాటిపైకి వచ్చేలాగా నడిపించగల గటం, వీటోఅధికారం లాంటి పగ్గాలను చేత బూని అన్నిదేశాలు శాంతి ఒప్పంద సభ్యత్వాలు తీసుకునేటట్లు చేసి అగ్రరాజ్యాల మాట వినేటట్లు చేసుకోవటం ద్వారా ఆశాంతిసంస్థ ముందుకు కదిలింది. విజయాలు సాధించింది. ఫ్రాన్స్– సిరియా–లెబనాన్, ఇండోనేషియా సమస్య, ఈజిప్ట్, చెకోస్లా వేకియా, ట్రిస్టి అంశం ఇలా కొంతమేరకు యుఎన్ఓ శాంతి ఒప్పందాల ద్వారా సమస్యను పరిష్కరించటమే కాకుండా సుమారు 25 రకాల సంస్థల ద్వారా ప్రపంచ వెనకబడిన దేశాలకు అభివృద్ధి కొరకు సహాయసహకారాలను అందిస్తుంది. అన్ని విజయాలు సాధించినప్పటికీ, యుఎన్ ఓసంస్థ అగ్రరాజ్యాల జోలికి రానంతవరకే సంస్థకు గౌరవందక్కుతుంది. అంతర్జాతీయ శాంతికి అడ్డంకిగా మారిన అణ్వాయుధాలతయారీ, వినియోగానికి అగ్రరాజ్యాలుస్వస్తి పలకవలసిందిగాయుఎన్ఓ పలుసార్లు విజ్ఞప్తిచేసినప్పటికీ, అవిపెడచెవినపడుతున్నాయి. పైగాప్రస్తుత తరుణంలో అగ్రరాజ్యాల షాడో దేశాల మధ్య యుద్ధంమొదలై ఆయుధగోడౌన్ల తలుపులు తెరుచుకుంటున్నాయి. అగ్రరాజ్యాల ప్రోద్బలంతోనే ఇవి బరిలో దిగినప్పుడు ఇంకా యుఎన్ఓ సంస్థ మాటవినే పరిస్థితి లేదనిపించక మానదు. యుఎన్ఓ సెక్రటరీ జనరల్ అయిన ఆంటినియో గుటెరస్‌ను తమ దేశంలోకి రాకుండా బహిష్కరిస్తున్నాం అంటున్నా, ఇజ్రాయిల్‌కు అగ్రరాజ్యమైన అమెరికా, బ్రిటన్లు మద్దతుగా ఉన్న విషయం తెలిసిందే. గాజాను పూర్తిగా నేలమట్టంచేసి, లెబనాన్‌ను పావువంతు ఆక్రమించి, ఇరాన్‌పై పూర్తిస్థాయిలో యుద్ధానికి సిద్ధమవుతున్న ఇజ్రాయిల్‌ను అగ్రరాజ్యాలు నిలువరించలేకపోతున్నాయి. ఓ పక్క ఇరాన్ ఇజ్రాయిల్‌పై దాడిచేస్తూనే, అరబ్ కంట్రీస్‌ను ఏకం చేయటానికిముమ్మర ప్రయత్నాలు చేస్తుంటే, యుఎన్ఓ ఏమీచేయలేని నిస్సహాయస్థితిలో ఉండిపోవాల్సి వస్తుంది. అంతేకాకుండా, ఉక్రెయిన్ విషయంలో కూడా అగ్రరాజ్యాలు గ్రూపులుగా మారిపోతుంటే యుఎన్ఓ ఏమీచేయలేని విధంగా ఉండిపోతుంది. ఇలా అగ్రరాజ్యాలు దేనికవేషాడో దేశాలకుమద్దతు ఇచ్చుకుంటూ, యుద్ధా లకు సపోర్ట్‌చేస్తుంటే ఇక యుఎన్ఓ మాత్రం ఏం చేయగలదు? సంస్థకు తనకంటూ ఆయుధ సామాగ్రి, ప్రపంచంలో ఎదురులేని సైన్యం ఉండి ఉంటే, బహుశా అన్నిదేశాలను కంట్రోల్ చేయగలిగేదేమో. అలాంటి సత్తా లేనందున అగ్రరాజ్యాల ఎత్తుగడల ముందు అది చతికిలపడినట్లు అవుతుందనే అభిప్రాయం కలుగుతుంది. ●



# ఇండియా కూటమి సీట్ల కేటాయింపులు ఖరారు



## సోరెన్ మళ్లీ సిఎం కావాలన్న లక్ష్యంతో వ్యూహాలు

**రాంచి, అక్టోబరు 19:** ఇండియాకూటమి పార్టీలు జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో సమిష్టిగా పోటీచేసి గెలవాలని నిర్ణఇంచాయి. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ ఈమేరకు కూటమి ఆధ్వర్యంలో సీట్ల పంపకాలను ఖరారుచేసినట్లు తెలిపారు. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకుగాను జార్ఖండ్ ముక్తిమోర్చా 70 మంది అభ్యర్థులను పోటీకి దించుతోంది. సీట్ల పంపకాలపై సంఖ్యాపరంగా ఇప్పటికిప్పుడు చెప్పలేమని, మా కూటమి భాగస్వామి ఇపుడు మాతో లేనందున ఇప్పటికిప్పుడు చెప్పలేమన్నారు. ఎన్ని సీట్లలో ఏఏ పార్టీలు పోటీచేస్తాయనేది తర్వాత వెల్లడిస్తామన్నారు. ఆర్జేడి, వామపక్ష పార్టీలు మిగిలిన 11 స్థానాల్లో పోటీచేస్తాయని ఆయన అన్నారు. వచ్చే నవంబరు 13, 20 తేదీల్లో జార్ఖండ్‌లో పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు నవంబరు 23వ తేదీ జరుగుతుంది. గత ఎన్నికల్లో జెఎంఎం 43 స్థానాలకు పోటీచేస్తే కాంగ్రెస్ 31 స్థానాల్లో పోటీచేసింది. ఈ సారి కాంగ్రెస్ కేవలం 27 లేదా 28 స్థానాల్లో మాత్రమే పోటీచేయనున్నట్లు తెలిసింది. జెఎంఎం తాను పోటీచేసేస్థానాలను పెంచుకోవాలని బలంగా విశ్వసిస్తున్నారు. మహాకూటమి ఆయనపేరుతో ప్రచారంచేస్తే ఓటుబ్యాంకు కూడా భారీగా పెరుగుతుందని చెపుతున్నారు. సిపిఐఎంఎల్ మార్క్సిస్టు కోఆర్డినేషన్‌కమిటీ కూడా ఈసారి జెఎంఎంతో చేతులు కలుపుతోంది. కాంగ్రెస్ జెఎంఎం, సిపిఐఎంఎల్‌లు కలిసి పోటీకి వస్తున్నాయి.

ఆర్జేడి ఏడుస్థానాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తే ఈసారి కొద్దిస్థానాలకే పరిమితం అవుతోంది. బాగోదార్ స్థానాన్ని సిపిఐఎంఎల్‌కు, నిరాస్స స్థానం ఎంఎంసికి ఇచ్చేందుకు అంగీకరించినట్లు సమాచారం. ఓపక్క ఎన్డీయే కూటమి ఇప్పటికే సీట్ల సర్దుబాటుచేసుకుంది. బిజెపి 68 స్థానాలు, మిత్రపక్షాలు అజ్‌సూ 10స్థానాలు, జనతాదళ్ యునైటెడ్ రెండు, ఎల్జేపీ ఛాత్రాస్థానంనుంచి పోటీచేయాలని నిర్ణయించారు. ఆమరుసటిరోజే శనివారం జెఎంఎం కూడా సీట్ల పంపకాలను ఒక కొలిక్కి తెచ్చుకోవడం విశేషం. నాలుగుపార్టీలు ఒక్కటిగా వచ్చి పోటీచేయడం జార్ఖండ్ చరిత్రలో ఇప్పటివరకూ లేదు. అందులోనూ ఎన్డీయే పరంగా లేనేలేదు. ఈసారి మొత్తం ఎలాగైనా సీట్లు సాధించుకోవాలన్న లక్ష్యంతో నాలుగుపార్టీలు ఏకమై పోటీచేస్తున్నాయి. అదేవిధంగా ఈపర్యాయం ఇండియా కూటమి పార్టీలు కూడా ఎన్డీయేకు ఎట్టిపరిస్థితుల్లోను స్థానం కల్పించకూడదన్న లక్ష్యంతో పోటీకి దిగుతున్నాయి. అంతేకాకుండా జెఎంఎంతోపాటు హేమంత్ సోరెన్ ప్రభుత్వం మొత్తం అవినీతిలో కూరుకునిపోయిందని ప్రచారంలో కీలకంగా చెపుతూ ఓటు బ్యాంకును రాబట్టుకోవాలని చూస్తోంది. గత ఎన్నికల్లో జెఎంఎం 81 స్థానాలకుగాను 30, కాంగ్రెస్ 16, ఆర్జేడి ఒక స్థానం గెలిచింది. మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసాయి. బిజెపి 25 స్థానాలు గెలిచింది. 2014లో 37 నుంచి 2019లో 25కి పడిపోయింది. అజ్‌సూ పార్టీ ఒంటరిగాపోటీచేసి రెండు మాత్రమే సీట్లు సాధించింది. ఈ సారి రాజకీయాలు మొత్తం మారి పోవడంతో జార్ఖండ్ ఎన్నికలు అటు ఎన్డీయే, ఇటు ఇండియా కూటమికి సైతం సవాల్‌గా మారుతున్నాయి.



శనివారం శ్రీనగర్‌లో 'కాశ్మీర్ మారథన్' సందర్భంగా ఒకరు హత్యకు గురవ్వడంతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన దృశ్యం

# భారత్ దౌత్యవేత్తలపై నిఘా ఉంచాం



## కెనడా దురుసు వ్యాఖ్యలు

**ఒట్టావా, అక్టోబరు 19:** భారత్‌తో దౌత్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతింటున్నా కెనడా వైఖరిలో మాత్రం మార్పు రాలేదు. ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో మాటల్నే విదేశాంగమంత్రి మెలానీ జోలీ వల్లెవేశారు. అక్కడున్న మిగిలిన దౌత్యవేత్తలపై నిఘా ఉంచామంటూ భారత్‌పై బురదజల్లే ప్రక్రియను కొనసాగించారు. అంతటితో ఆగకుండా భారత్‌ను రష్యాతో పోలుస్తూ అక్కసు వెళ్లగక్కారు. వియన్నా కన్వెన్షన్ ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడితే సహించేది లేదని మెలానీ వ్యాఖ్యలు చేశారు. సిక్కుల అతివాద నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో ఏకంగా భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మనుచేర్చింది. ఈ పరిణామం రెండు దేశాల మధ్య అగ్గిరాజేసింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన్ని, మరికొందరు అధికారుల్ని అక్కడి నుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఢిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించింది. ప్రతిగా కెనడా సైతం అదే తరహా నిర్ణయం తీసుకుంది. ఇలా ఉద్రిక్తతలు కొనసాగుతోన్న తరుణంలో మెలానీ మాట్లాడుతూ రష్యా, భారత్‌మధ్య పోలిక తెచ్చారు. మా దేశ చరిత్రలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదు. అంతర్జాతీయ శక్తులు కెనడా గడ్డపై ఇలాంటి అణచివేతకు పాల్పడటాన్ని మేం జరగనివ్వం. ఐరోపాలో ఇలాంటివి మేం చూశాం. జర్మనీ, యూకేలో రష్యా ఆ పని చేసింది. ఇలాంటివాటికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడాల్సి ఉంది అని జోలీ వెల్లడించారు. కెనడాలో మిగిలిన భారత దౌత్యవేత్తలను కూడా బహిష్కరిస్తారా? అనే అడగ్గా వారిపై నిఘా ఉంచాం. ఒట్టవా హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తలను బహిష్కరించాం. మిగిలినవారు వాంకోవర్, టొరంటోలో ఉన్నారు. వియన్నా కన్వెన్షన్‌కు విరుద్ధంగా వ్యవహరించే దౌత్యవేత్తలను మేం సహించబోం అంటూ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యకేసులో భారత్ ఏజెంట్ల ప్రమేయం ఉందంటూ గతేడాది ట్రూడో చేసినప్పటి నుంచి రెండుదేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే కేవలం నిఘా సమాచారం ఆధారంగా అప్పుడు భారత్‌పై ఆరోపణలు చేశానని, ఆ సమయంలో ఎటువంటి ఆధారాలు లేవని ట్రూడో ఇటీవల అంగీకరించిన సంగతి తెలిసిందే.



## కిమ్ రాజ్యంలోకి దక్షిణ కొరియా డ్రోన్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య శత్రుత్వం గురించి ప్రపంచమంతటా తెలిసిందే. ఇరుదేశాలమధ్య వైరం నానాటికీ తీవ్రతరమవుతూనే ఉంది. ఈ క్రమంలో తాజాగా దక్షిణ కొరియాకు చెందిన ఓడ్రోన్ తమ భూభాగంలో కనిపించిందని కిమ్‌సర్కార్ పేర్కొంది. ఇందుకు సంబంధించిన ఫొటోను ఆ దేశ అధికారిక మీడియా విడుదల చేసింది. రాజధాని ప్యాంగాంగ్‌లో జరిపిన సాధారణ సోదాల్లో దక్షిణ కొరియాకు చెందిన డ్రోన్‌ను కనుగొన్నట్లు కిమ్ సర్కార్ పేర్కొంది. ఈ నెలలో మూడు సార్లు దక్షిణకొరియా ఇలాంటి డ్రోన్‌లతో ప్రచార కరపత్రాలను వదిలినట్లు ఆరోపించింది. అదే విధంగా తమ భూభాగంలో కనిపించిన డ్రోన్ గతనెల దక్షిణ కొరియా సైనిక కవాతుతో కనిపించిన రకమేనని ఉత్తరకొరియా మిలిటరీ, స్టేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు సంయుక్తంగా నిర్ధారించాయి. మరోవైపు డ్రోన్‌లను ఉపయోగించి తమ భూభాగంలో కరపత్రాలు వదలడాన్ని ఉత్తర కొరియా మంత్రిత్వశాఖ తీవ్రంగా పరిగణించింది. మరోసారి తమ గగనతలంలో శత్రుదేశం డ్రోన్‌లు ఎగిరినా, సరిహద్దుల్లో నిబంధనలు ఉల్లంఘించినా యుద్ధప్రకటనగా పరిగణిస్తామని హెచ్చరించింది.

# హమాస్ కంటే ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా కాల్పుల విరమణ ఒప్పందమే సులభం

## అమెరికా అధ్యక్షుడు జో బైడెన్



**బెర్లిన్, అక్టోబర్ 19:** మధ్యప్రాచ్యంలో సంఘర్షణలు తగ్గించడానికి చర్చలు జరిపిన అనంతరం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడం కంటే ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య డీల్ తీసుకురావడమే సులభమని ఆయన పేర్కొన్నారు. బెర్లిన్‌లో జరిగిన సమావేశంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్‌షోల్జ్ పాల్గొన్నారు. అనంతరం బైడెన్ మాట్లాడుతూ పైవిధంగా మాట్లాడారు. మధ్యప్రాచ్య దేశాలలో సంఘర్షణను ముగించే మార్గం గురించి మేము చర్చించాం. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలకు కొంతకాలం పాటు నిలిపివేయడానికి మా వద్ద ఓ ప్రణాళిక ఉంది. దాన్ని మా మిత్ర దేశాలు కూడా అంగీకరించాయి. ఇక, ప్రస్తుతం జరుగుతున్న చర్చల నేపథ్యంలో లెబనాన్‌తో ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం త్వరలోనే సాధ్యమయ్యే అవకాశాలు కనిపిసున్నాయి. కానీ గాజాపై మాత్రం డీల్ కుదరడం కష్టంగా కనిపిస్తోంది. అయినా కూడా ఈ చర్చలతో తప్పకుండా ఫలితం ఉంటుందని భావిస్తున్నాం అని బైడెన్ పేర్కొన్నారు. అయితే హమాస్ అధినేత సిన్వర్ మరణం తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు బైడెన్‌కు ఫోన్ చేసి బందీల విడుదల, కాల్పుల విరమణ ఒప్పందాలపై చర్చల గురించి మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. వీటిపై అమెరికా అధ్యక్షుడిని ప్రశ్నించగా స్పందించడానికి ఆయన నిరాకరించారు. మరోవైపు, బ్రిటన్ ప్రధాని స్టార్మర్ మాట్లాడుతూ మధ్యప్రాచ్యదేశాలలో ఉద్రిక్తతలను నివారించడానికి తాము కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ ఘర్షణకు సైనిక చర్యలు పరిష్కారం కాదని దౌత్య చర్చలతోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రస్తుతం గాజాలో కాల్పుల విరమణ, బందీలను తక్షణమే విడుదల చేయడం, తక్షణ మానవతా సాయం అందించడం అవసరమని, ఇరుదేశాల మధ్య దీర్ఘకాల శాంతి, భద్రతల స్థాపనకు ఇదే ఏకైక మార్గమని పేర్కొన్నారు. ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. కాగా హమాస్ మిలిటెంట్ సంస్థ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఇజ్రాయెల్ దళాలు మట్టుపెట్టడంతో హమాస్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇకపై హమాస్ యుద్ధాన్ని మరింత తీవ్రం చేస్తుందా? లేదంటే కాల్పుల విరమణ ఒప్పందానికి మొగ్గు చూపుతుందా? అని ప్రపంచదేశాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి.

### పన్నూ హత్యకు కుట్రకేసులో అభియోగాల వేళ..

## రా మాజీ అధికారి అరెస్టు వెలుగులోకి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** సిక్కువేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్నూ హత్యకు కుట్ర జరిగిందన్న ఆరోపణలపై అమెరికా దర్యాప్తు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా భారత మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్‌పై ఇటీవల అభియోగాలు నమోదవ్వడం చర్చనీయాంశమైంది. వికాస్ పరారీలో ఉన్నట్లు అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బిఐ నోటీసులు జారీ చేసింది. ఈ తరుణంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఆ అధికారిని ఢిల్లీ పోలీసులు గతేడాది ఓ కిడ్నాప్, దోపిడీ కేసులో అరెస్టు చేసినట్లు జాతీయ మీడియాల్లో కథనాలు వెల్లడించాయి. ఢిల్లీలోని రోహిణీ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి గతేడాది డిసెంబర్‌లో వికాస్‌యాదవ్‌పై ఫిర్యాదు చేశాడు. వికాస్‌తో తనకు 2023 నవంబరులో పరిచయం ఏర్పడిందని, కొంతకాలం పాటు టచ్‌లో ఉన్నామని చెప్పారు. అయితే గతేడాది డిసెంబర్‌లో ఓ హోటల్‌కు పిలిచి తనపై దాడి చేసి దోపిడీకి యత్నించాడని పేర్కొన్నారు. దీంతో గతేడాది డిసెంబరు 18న వికాస్, అతడి అనుచరుడిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. దీనిపై ఈ ఏడాది మార్చిలో చార్జిషీట్ దాఖలు చేయగా ఆ మరుసటి నెలలోనే వికాస్‌కు బెయిల్ మంజూరైనట్లు తెలుస్తోంది. పన్నూహత్యకు కుట్ర కేసులో అతడిపై అభియోగాలు నమోదైన వేళ ఈ వార్తలు రావడం ప్రాధాన్యం సంతరించు కుంది. ఈకుట్ర కేసుకు సంబంధించి న్యూయార్క్‌లోని కోర్టులో న్యాయశాఖ చార్జిషీట్ దాఖలు చేసింది.

అందులో భారత పౌరుడైన వికాస్‌యాదవ్ (39)పై మనీలాండరింగ్, కుట్రకు వ్యక్తులను నియమించడం, పన్నూ హత్యకు ప్రణాళిక రచించడం వంటి అభియోగాలు మోపారు. ప్రస్తుతం ఆయన ఆచూకీ తెలియరావడం లేదని అందులో పేర్కొన్నారు. వికాస్ గతంలో భారత విదేశీ ఇంటెలిజెన్స్ విభాగం, రా విభాగాన్ని నిర్వహించే కేబినెట్ సెక్రటేరియట్‌లో ఉద్యోగిగా పనిచేశారు. అమెరికా గడ్డపై పన్నూ హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని తాము భగ్నం చేశామని అగ్రరాజ్యం గతేడాది ఆరోపించిన సంగతి తెలిసిందే.

అటు ఈ కేసు వ్యవహారంపై అమెరికా కోర్టు భారత ప్రభుత్వానికి సమన్లు కూడా జారీ చేసింది. అయితే ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత్ దీనిపై విచారణ జరిపేందుకు స్వదేశంలో ఓ దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ అభియోగాల్లో పేర్కొన్న భారత అధికారి ప్రస్తుతం ప్రభుత్వంలో పనిచేయడం లేదని న్యూఢిల్లీ తమకు వెల్లడించినట్లు అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మాథ్యూమిల్లర్ తెలిపారు.

## గెడ్డంలేని అబ్బాయిలే మాకు ముద్దు..

### ఇండోర్‌లో యువతుల ర్యాలీ

**ఇండోర్, అక్టోబరు 19:** గుబురు గెడ్డాలుపెంచుకునే అబ్బాయిలంటే అమ్మాయిలకు భలేమోజు అన్న రోజులు పోయాయి. మాకు క్లీన్‌షేవ్‌తో చూడచక్కని మొఖాలతో ఉన్న అబ్బాయిలే కావాలంటూ ఇండోర్‌లోని అమ్మాయిలు ప్లకార్డులతో నిరసనప్రదర్శన ర్యాలీ నిర్వహించడం చూపరులకు ఆసక్తిని కలిగించింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో కొందరు అమ్మాయిలు కృత్రిమ గెడ్డాలుపెట్టుకుని ప్లకార్డులు పట్టుకుని రోడ్లపైకి వచ్చారు. గడ్డం గీసుకునే అబ్బాయిలే కావాలంటూ నిరసన తెలిపారు. నో క్లీన్‌షేవ్; నోలవ్, బియర్డ్ హటావో, గర్ల్‌ఫ్రెండ్ భూల్‌జావో(గడ్డాన్ని వదులుకో..లేదా గర్ల్‌ఫ్రెండ్‌ను వదులుకో), బియర్డ్ హటావో ప్యార్ బచావో గడ్డం తీసేయండి ప్రేమను కాపాడుకోండి అంటూ నినాదాలతో అమ్మాయిలు ప్లకార్డులు పట్టుకుని ఇండోర్ వీధుల్లో ర్యాలీ తీసారు.

# నాలుగు నెలల సమయం ఇవ్వండి..



## జూనియర్ డాక్టర్లతో బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కతా, అక్టోబరు 19:** పశ్చిమబెంగాల్‌లోని ఆర్జీకర్ ప్రభుత్వ ఆసుపత్రి ఘటనలో న్యాయం చేయాలని, తమ డిమాండ్లు నేరవేర్చాలని జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష కొనసాగుతోంది. కాగా ఈ విషయంపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ జూనియర్ వైద్యులు దీక్షను వీడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే వైద్యారోగ్యసేవలపై దాని ప్రభావం పడకూడదని ఆమె వ్యాఖ్యానించారు. వైద్యులు తమ ముందుకు తెచ్చిన డిమాండ్లను ఇప్పటికే నెరవేర్చామని, మిగతా వాటికోసం 3,4 నెలల సమయం ఇవ్వాలని మమత వైద్యులను కోరారు.

ఈ విషయంపై చర్చలకు రావాలని మరోసారి జూనియర్ వైద్యులకు పిలుపునిచ్చారు. జూనియర్ డాక్టర్లు ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు రావాలని మమత మరోసారి ఆహ్వానించారు. ఆర్జీకర్ ఆసుపత్రి వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న వైద్యుల వేదిక వద్దకు చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ శనివారం వెళ్లారు. ఈ సమయంలో సిఎం వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు.

వైద్యులు చేసిన పలు డిమాండ్లను నెరవేర్చడానికి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనే విషయాలను ప్రభుత్వానికి వైద్యులు నిర్దేశించడం సరికాదని వ్యాఖ్యానించారు. వైద్యుల డిమాండ్లపై చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.

బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు కొనసాగించారు. సిఎం మమతా బెనర్జీ తమ డిమాండ్లను నెరవేర్చేందుకు హామీ ఇవ్వడంతో 42 రోజులపాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. అయితే ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేకపోవడంతో నిరవధిక నిరాహార దీక్షచేస్తున్నారు. దీక్షలో పాల్గొన్న పలువురు అనారోగ్యానికి గురవతుండడంతో సీనియర్ వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా ముబారక్‌గుల్



**శ్రీనగర్, అక్టోబరు 19:** దశాబ్దకాలం తర్వాత ఎన్నికలుజరిగిన జమ్ముకాశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాట వుతోంది. కాంగ్రెస్, ఎన్సీపీ ఇతర మిత్రుల ఆధ్వర్యంలో ఒమర్ అబ్దుల్లా మూడో సారి వరుసగా ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసారు. ఇపుడు అసెంబ్లీ తొలి సమావేశాలకు గాను నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ సీనియర్ నాయకుడు ముబారక్ గుల్‌ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేసారు. శ్రీనగర్‌లోని రాజ్‌భవన్‌లో ఈప్రమాణస్వీకారం జరిగింది. జమ్ముకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా ముబారక్‌గుల్‌తో ప్రమాణం చేయించారు. కొత్తగా కొలువుదీరే అసెంబ్లీలో ఎమ్మెల్యేలందరిచేత ఆయన ప్రమాణ స్వీకారాలుచేయిస్తారు. ఆ తర్వాత స్పీకర్ డిప్యూటి స్పీకర్‌ల ఎన్నిక జరుగుతుంది. ఒమర్ అబ్దుల్లా కేబినెట్ ఇటీవల సమావేశం అయి జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలని తీర్మానంచేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 90స్థానాలకుగాను ఎన్సీ 42స్థానాలు గెలిచింది. కాంగ్రెస్, ఆప్ స్వతంత్రులమద్దతుతో ప్రభుత్వం ఏర్పాటుచేస్తోంది.

## విఫలమైన పవర్ గ్రిడ్.. అంధకారంలో క్యూబా

**హవానా, అక్టోబరు19:** ద్వీప దేశం క్యూబాలో ఒక్కసారిగా అంధకారం అలముకుంది. దేశంలోని ప్రధాన విద్యుత్‌ప్లాంట్‌లలో ఒకటి విఫలం కావడంతో జాతీయ పవర్ గ్రిడ్ ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో దేశంలో తీవ్ర విద్యుత్ సంక్షోభం తలెత్తిందని దేశ విద్యుత్ శాఖ మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ లేకపోవడంతో దేశంలోని పాఠశాలన్నింటిని మూసివేశారు. అత్యవసరం కాని పరిశ్రమలను మూసివేసి కార్మికులను ఇళ్లకు పంపించారు. పవర్ ప్లాంట్ విఫలం కావడానికి కారణాలు తెలియలేదు. విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపట్టేవరకు విశ్రాంతి లేదని క్యూబా అధ్యక్షుడు మిజల్‌డియాజ్ కేనల్ పేర్కొన్నారు. ఒక్కసారిగా ఆహారం, నీళ్ల, ఇంధనం, ఔషధాల సరఫరా దెబ్బతినడంతో దాదాపు కోటి మంది క్యూబా వాసులు ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన ఉక్కపోతతో ద్వీపదేశవాసులు, పర్యాటకులు అల్లాడుతున్నారు. పునరుద్ధరణ చర్యలు చేపట్టినప్పటికీ విద్యుత్ సరఫరా ఆలస్యం అయ్యే అవకాశం ఉందని అక్కడి అధికారులు పేర్కొంటున్నారు.

# హమాస్ అధినేత సిన్వర్ మృతి..




## పోస్టుమార్టంలో సంచలన విషయాలు

**హమాస్, అక్టోబరు19:** హమాస్ అధినేత యాహ్యాసిన్వర్ మృతదేహానికి నిర్వహించిన పోస్టుమార్టం నివేదికలు పలు కీలక విషయాలు వెల్లడయ్యాయి. అతడి తలపై బుల్లెట్‌గాయం ఉందని, దాని కారణంగానే అతడు మరణించి ఉంటాడని తెలుస్తోంది. ఈ మేరకు పోస్టుమార్టం నిర్వహించిన ఇజ్రాయెల్ వైద్యుడు డాక్టర్ చెన్ కుగేల్ పేర్కొన్నారు. ఈ మేరకు న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని ప్రచురించింది. వైద్యుడు మీడియాతో మాట్లాడుతూ సిన్వర్ చేతికి గాయమైంది. ట్యాంక్ లేక మిస్సైల్ నుంచి వచ్చిన షెల్ వల్ల ఆ గాయమై ఉండవచ్చు. రక్తాన్ని ఆపేందుకు అతడు చేతిచుట్టూ ఒక వైర్‌ను చుట్టుకున్నాడు అని పేర్కొన్నారు. గన్‌షాట్ వల్ల అతడు మరణించాడని వెల్లడించారు. అయితే ఎవరు, ఎప్పుడుకాల్చారనేది మాత్రం తెలియాల్సి ఉంది. మరో అంతర్జాతీయ మీడియా సంస్థ సిఎన్‌ఎన్ కూడా ఇదే తరహా కథనాన్ని ప్రచురించింది. సిన్వర్ మృతిని ధృవీకరించేందుకు డిఎన్ఎ పరీక్ష నిమిత్తం ఇజ్రాయెల్ బలగాలు అతడి చేతి వేలును కత్తిరించినట్లు పేర్కొంది. మృతుల్లో ఒకరికి సిన్వర్ పోలికలు ఉన్నట్లు అనుమానం కలగడంతో అతడు ఇజ్రాయెల్ జైల్లో ఉన్నప్పుడు సేకరించిన డిఎన్ఎ ప్రొఫైల్‌తో పోల్చాం. చివరకు ఆ మృతదేహం అతడిదేనని ధృవీకరించుకున్నాం అని కుగేల్‌ను ఉటంకిస్తూ ఆ కథనం వెల్లడించింది. ఈ హమాస్ అధినేత మృతివార్తలు వచ్చిన తర్వాత కొన్ని వీడియోలు వెలుగులోకి వచ్చాయి. అందులో ఒకటి సిన్వర్ చివరిక్షణాలు కాగా మరోదానిలో అతడి మృతదేహం పక్కన ఇద్దరు ఇజ్రాయెల్ సైనికులు నిలబడి ఉన్న దృశ్యాలు బయటికొచ్చాయి. అలాగే ఆ మృతదేహం ఎడమచేతి చూపుడువేలు తొలగించినట్లు అందులో ఉంది.

కానీ మరో వీడియోను ఉటంకిస్తూ అతడి చేతికి అయిదువేళ్లు ఉన్నాయని సిఎన్ఎన్ కథనం పేర్కొనడం గమనార్హం. ఇదిలా ఉండగా సాధారణంగా నిర్వహించే పెట్రోలింగ్‌లో భాగంగా ఒక భవనంపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు చేసింది. శిథిలమైన భవనం లోపల హమాస్ మిలిటెంట్లు ఎవరైనా ఉన్నారా? అనేది తెలుసుకునేందుకు డ్రోన్‌ను పంపి పరిశీలించింది. తొలుత ఆ వ్యక్తిని సిన్వర్ అనుకోలేదు. కేవలం మిలిటెంట్ అనే భావించాం. ఆ తర్వాత భవనంపై మరోసారి బాంబు దాడి చేశాం. దీంతో భవనం కుప్పకూలి అతడు మరణించాడు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాతే అతడు సిన్వర్ అని తెలిసింది. అతడి శరీరంపై బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్, గ్రనేడ్లు ఉన్నాయి అని ఇజ్రాయెల్ మిలిటరీ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలో ఒక సోఫాలో సిన్వర్ కూర్చుని ఉండగా డ్రోన్ అతడిని చిత్రీకరించింది. ఆ డ్రోన్‌ను గమనించిన అతడు ఓ కర్రలాంటి వస్తువును దానిపైకి విసిరినట్లు వీడియో ఉంది. ఆ సోఫాలో ఉన్న వ్యక్తి సజీవంగా ఉండటాన్నిగుర్తించి మరోసారి దాడి చేయడంతో భవనంకూలి, తలకు గాయమై అతడు మృతి చెందాడని ఐడిఎఫ్ తెలిపింది.

## మణిపూర్ సిఎంను మార్చాలంటూ 19 మంది ఎమ్మెల్యేల డిమాండ్



**ఇంఫాల్, అక్టోబరు 19:** జాతివైరంతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో ఇపుడు రాజకీయ సంక్షోభం ఏర్పడింది. అధికార బిజెపిలో స్పీకర్ సహా పలువురు ఎమ్మెల్యేలు అసమ్మతిరాగం వినిపిస్తున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్‌ను వెంటనే పదవినుంచి తప్పించాలని 19 మంది బిజెపి ఎమ్మెల్యేలు డిమాండ్‌చేస్తున్నారు. ఈమేరకు అసెంబ్లీ స్పీకర్ తోక్చోమ్ సత్యవ్రత్‌సింగ్, మంత్రి తోంగమ్ విశ్వజిత్‌సింగ్ సహా 19 మందిఎమ్మెల్యేలు ప్రధానిమోడీకి లేఖలు రాసారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించి పూర్వపు స్థితికి తీసుకురావడంలో బీరేన్‌సింగ్ ప్రభుత్వం విఫలం అయిందని, ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారం చూపాలంటూ క్షేత్రస్థాయిలో తమపై తీవ్ర ఒత్తిడి వస్తున్నట్లు వారు తెలిపారు. అటు రాష్ట్రాన్ని ఇటు పార్టీని కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని భద్రతా దళాలపై ఆధారపడినంత మాత్రాన శాంతి భద్రతలు పునరుద్ధరణ కావని, రాష్ట్రంలో దిగజారిన పరిస్థితులు మెరుగడవ్వాలంటే ముఖ్యమంత్రిని తొలగించడమొక్కటే మార్గమనివారు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులపై తగిన చర్యలు తీసుకోకపోతే మణిపూర్‌కు తీవ్రనష్టం జరగడమే కాక ప్రపంచ దేశాల్లో భారత్ ప్రతిష్ట దెబ్బతింటుందని వారు హెచ్చరించారు.

# దేవీచౌక్ కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలు విరాళం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 19, ప్రభాతవార్త: గోకవరం దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద తొమ్మిది రోజులు పాటు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయని, ఆలయ అభివృద్ధికి దాదాపు కోటి రూపాయలు విరాళం అందజేయడం జరిగిందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక దేవిచౌక్ ఆలయం వద్ద నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కనకదుర్గ అమ్మవారి మహిమలు చాలా గొప్పవన్నారు. అమ్మవారి ప్రతీ కార్యక్రమం కూడా ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. భక్తులు కూడా తండోపతండాలుగా హాజరయ్యారని, ఇటీవలే భక్తులు ఇచ్చిన ఏడు లక్షల విరాళంతో పాటు తాను 14 లక్షలు విరాళం ఇచ్చి 21 లక్షల రూపాయలతో అమ్మవారికి స్వర్ణ కిరీటం, తాడు, మంగళ సూత్రం చేయించడం జరిగిందన్నారు. అలాగే వచ్చే ఏడాది అమ మ్మవారికి 75 లక్షలు వ్యయంతో బంగారు చీర, అస్తముద్రిక చేయించడానికి సంకల్పించామని, భక్తుల నుంచి కూడా విరాళాలు వస్తున్నాయన్నారు. గత ఏడాది అమ్మవారి రథం తయారీకి తాను 15 లక్షల రూపాయలు కమిటీకి అందజేశానని తెలిపారు. త్వరలోనే అత్యంత సుందరంగా రథం

## - అయ్యప్ప స్వాములకు 41 రోజుల పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు

## - విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన

అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు

తయారవుతుందని పేర్కొన్నారు. అలాగే ధ్వజస్తంభం ఏర్పాటుకు కూడా 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అమ్మవారి ఉత్సవాలకు, అన్నసంతర్పణ, ప్రోగ్రామ్స్ నిర్వహించిన కళాకారులకు సుమారు 15 లక్షల రూపాయలు ఇవ్వడడం జరిగిందన్నారు. కనకదుర్గమ్మ వారి ఆలయానికి దాదాపు కోటి రూపాయల వరకు విరాళం ఇచ్చానని తెలిపారు. అలాగే వీరభద్ర గద్దెలోని దుర్గమ్మ ఆలయం వద్ద అన్న సంతర్పణకు లక్ష 70వేల రూపాయలు విరాళం అందజేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంతో ఘనంగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారన్నారు.

అలాగే గణపతి నవరాత్రులకు వివిధ మండపాలకు ఆరు లక్షల రూపాయలు విరాళం ఇచ్చానన్నారు. కుల మతాలకతీతంగా కష్టమని తన వద్దకు ఎవరు వచ్చిన వారికి సాయం చేసి తిరిగి పంపిస్తున్నానని అన్నారు. అలాగే గోకవరం మండలంలో అయ్యప్ప మాలధారణ చేపట్టిన స్వాములందరికీ 41 రోజులు పాటు స్థానిక సత్యకృష్ణ కళ్యాణ మండపం వద్ద ప్రతీరోజూ మధ్యాహ్నం భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేసు్తన్నానని, బుధవారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభవుతుందన్నారు. అయ్యప్ప బీక్షలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నుకేశ్వర విజయ కళ్యాణ్, దేవిచౌక్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవుని దర్శనాలకు ధోకా లేదు!

## - ఇక వారంలో ఆరురోజులు సిఫార్సులే

## - ఎమ్మెల్యే లేఖలకు టిటిడిలో మరింత ప్రాధాన్యత

తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి: ప్రముఖుల దర్శనాలపై పెద్దగా స్పందించొద్దు....అతిగా దుబారా ఖర్చుచేయకండి అంటూ ఇటీవలే టిటిడి అధికారులకు మౌఖిక ఆదేశాలిచ్చిన సిఎం చంద్రబాబునాయుడు అందుకు భిన్నంగా ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలకు ప్రాధాన్యతనివ్వాలని ఆలోచన చేయడం పై అటు భక్తుల్లోనూ ఇటు టిటిడిలోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తిరుమలకు వచ్చే సామాన్యభక్తుల దర్శనాలకే అధిక ప్రాధాన్యతనివ్వాలని, సకల సౌకర్యాలు కల్పించాలని, భక్తులకు కనీస ఏర్పాట్లు ఉండాలని ఆదేశించిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఎమ్మెల్యేల లేఖలపై దర్శనాలకు సిఫార్సులను మరింత పెంచడం దేనికి నిదర్శనమని భక్తుల్లో చర్చ మొదలైంది. సహజంగానే కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం అంటే సామాన్యభక్తులకు కష్టాలు తప్పవనే నానుడి ఉంది. విఐపిలకు సముచిత ప్రాధాన్యత ఉంటుందనే వాదనలు లేకపోలేదు. గతంలో వైసిపి ప్రభుత్వంలో కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు ఏకంగా తమవెంట నియోజకవర్గం ప్రజలను, తమకు కావలసిన వారిని, అనుచరగణాన్ని, బంధవుమిత్రులను పెద్దసంఖ్యలో దర్శనాలకు తమవెంట తీసుకురావడం విమర్శలకు తావిచ్చింది. అప్పట్లో ప్రతిపక్ష పార్టీగా ఉన్న ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం నేతలే పెదవివిరిచారు. మరీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత తాజాగా ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను వారంలో ఆరురోజులు అనుమతించాలని సూచాయప్రాయంగా ఎమ్మెల్యేలతో సిఎం చెప్పినట్లు గుప్పుమంటోంది. గతంలో వారంలో నాలుగురోజులు సోమవారం నుండి గురువారం వరకు మాత్రమే ప్రజాప్రతినిధుల లేఖలపై ,సిఫార్సు లేఖలపై భక్తులకు విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జితసేవల దర్శనాల టిక్కెట్లు జారీచేసేవారు. వారాంతం, రద్దీవిపరీతంగా ఉంటుందనే కారణంతో శుక్ర, శని, ఆదివారాల్లో పూర్తిగా విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేసేవారు కాదు. సిఫార్సు లేఖలు కూడా ప్రజాప్రతినిధులవేగాక హోదాలో ఉన్న ఉన్నతాధికారుల లేఖలు కూడా స్వీకరించరు. ఆ మూడురోజులు పూర్తిగా సామాన్యభక్తుల దర్శనాలకే సమయం కేటాయించేవారు. వారంలో శుక్రవారం రోజుమాత్రమే ప్రోటోకాల్ పేరుతో ప్రముఖులకు స్వామివారి దర్శనాలు కల్పించడం జరిగేది. ఆరోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అబిషేకసేవ జరుగుతుంది. ఈ సేవకు చాలాసమయం నిర్వహిస్తారు. ఆ తరువాత స్వామివారిని సర్వాలంకారుడ్ని చేసి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఇప్పుడు ఏకంగా ఆరురోజులు సిఫార్సు లేఖలు అనుమతివ్వడమంటే సామాన్యభక్తులకు ఇబ్బందులు కలిగించడమా? లేక సిఫార్సు లేఖలపై కేవలం పరిమితంగానే దర్శనాలకు టిక్కెట్లు జారీచేయడమా!అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల నుండి ప్రజలు తమకు కావలసిన విఐపి బ్రేక్‌లకు సిఫార్సు లేఖలు తీసుకోవడానికి రెండునెలలు ముందుగానే తమతమ పేర్లు ఇస్తుంటారు. అదీ ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలపై ఆధారపడిఉంటుంది.

ఇప్పటికే రోజువారీగా 85వేలమందికిపైగా భక్తులకు దర్శనాలు చేయిస్తున్న టిటిడి అధికారులు వారాంతంలో పూర్తిగా సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా 1.30లక్షలమంది వరకు కూడా చేరుకుంటుంది. ఇదేగాక వారాంతం పూర్తిగా సామాన్యభక్తుదే వెంకన్న ఆలయం అని తెలుస్తుంది. అంతేగాక ఇప్పుడు రోజువారీగా ఎమ్మెల్యే సిఫార్సు లేఖలపై రోజుకు ఆరులెక్కన సుపథం(300 రూపాయలు టిక్కెట్)దర్శనాలు కేటాయింపుకు సానుకూల దోరణి ఉందనేది ఎమ్మెల్యే అనుచరుల సమాచారం. మరీ సిఎం చంద్రబాబునాయుడు ఉత్తర్వులు రూపంలో ఆదేశాలు వెలువడితేగానీ పూర్తిస్థాయిలో శ్రీవారి దర్శనాలపై స్పష్టత ఉండదనేది టిటిడి వర్గాలు కూడా చెబుతున్నాయి.

# మైనర్ బాలికకు న్యాయం చేయాలి

## - రాష్ట్ర రజక సంఘం నేతలు షణ్ముగం, సిఆర్ మోహన్

## - నిందితుడిని కఠినంగా శిక్షించాలి..

## - బాధితురాలికి ప్రభుత్వం 50లక్షల సాయం అందించాలి!



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నేతలు షణ్ముగం,సిఆర్ మోహన్

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం శెట్టిగానికురుబూరు గ్రామంలో మాజీ వాలంటీర్ వెంకటాచలం చేతుల్లో మోసపోయిన మైనర్ బాలికకు పోలీసు అధికారులు న్యాయం చేయాలని రాష్ట్ర రజక సంఘం నాయకులు షణ్ముగం, సిఆర్ మోహన్ డిమాండ్ చేశారు. శనివారం కుప్పంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాలకు వెళ్తున్న మైనర్ బాలికను తొమ్మిది నెలలక్రితం దారిలో అడ్డుకాచి బలవంతంగా ఎత్తుకెళ్లి మాజీ వాలంటీర్ వెంకటాచలం బాలికపై అత్యాచారం చేశాడన్నారు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానని హెచ్చరించడంలో బాలిక మిన్నకుండిపోయిందన్నారు. మరలా మరోమారు బాలిక ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో అత్యాచారం చేసి బాలికను గర్భవతిని చేశాడని పేర్కొన్నారు. ఇటీవల బాలిక కడుపునొప్పితో బాధపడుతుండగా తల్లిదండ్రులు ప్రశ్నించగా బాలిక జరిగిన విషయాన్ని తెలిపిందన్నారు. ఈవిషయంగా గ్రామపెద్దలను ఆ శ్రయిస్తే మూడు లక్షల రూపాయలు చెల్లిస్తాం ఊరు వదిలి వెళ్లిపోండి అంటూ బెదిరించడం దారుణమన్నారు. జరిగిన విషయంగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితులు వస్తే వారిని వెంటపడి బెదిరించారన్నారు. ఈ విషయంలో నిందితుడిపై చర్యలు తీసుకోవాలని డిఎస్పీ పార్థసారథిని రజక సంఘం నేతలు కోరగా నిందితుడిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారన్నారు. ప్రభుత్వం మైనర్ బాలికకు యాభై లక్షల ఆర్థికసాయం చేసి ఆదుకోవాలన్నారు. సమావేశంలో రజక సంఘం నేతలు రంగనాథ్, దయాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ విషయంగా జిల్లా కలెక్టర్ స్పందించి బాలికను ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణలో ఉంచాలని సోమవారం ఉదయం 10గంటలకు చిత్తూరు కలెక్టర్ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు.

# దుర్గమ్మకు కూచిపూడి బృందాల నృత్యనీరాజనం



కూచిపూడి నృత్యంతో అలరిస్తున్న కళాకారులు

ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 19, ప్రభాత'వార్త' : దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై శనివారం సుగమ్య శంకర్ బృందం, సిహెచ్ అజయ్‌కుమార్ బృందం, దువ్వి హేమసుందరరావు బృందం లు అందించిన కూచిపూడి నృత్యకార్యక్రమం భక్తులను అలరించింది.

### బిజెపి సభ్యత్వ నమోదు వేగం పెంచండి

హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వ నమోదుపై నేతలు దృష్టిసారించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ సునిల్ బన్సాల్ సూచించారు. శనివారం సభ్యత్వ నమోదుపై రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సునిల్ బన్సాల్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యనేతలు పాల్గొన్నారు. సభ్య త్వ నమోదుపై అందరూ దృష్టి సారించాలన్నారు.

# బొబ్బిలిలో రోడ్డు ప్రమాదం

## ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



బొబ్బిలి (విజయనగరం జిల్లా) అక్టోబరు 19 ప్రభాతవార్త :బొబ్బిలిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బొబ్బిలి రైల్వే వంతెనపై జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బొబ్బిలి మండలం మెట్టవలస గ్రామానికి చెందిన కర్రి సత్యనారాయణ(33) అనే వ్యక్తి తన కుమార్తెతో న్యూడిల్స్ తినేందుకు బొబ్బిలి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో రైల్వే వంతెన వద్ద తమ గ్రామానికి చెందిన అరసాడ విశాల్, సింగారపు జస్వంత్ అనే విద్యార్థులను సత్యనారాయణ తన వాహనంపై ఎక్కించుకుని వెళుతుండగా రాయగడ నుంచి విశాఖ వెళుతున్న కంటైనర్ లారీ వెనుక నుంచి సత్యనారాయణ వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. లారీ చక్రాలు సత్యనారాయణ తలపై నుంచి దూసుకెళ్ళడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిని అరసాడ విశాల‌్‌ను చికిత్స నిమిత్తం విజయనగరం తీసుకు వస్తుంగా అతడు మార్గ మధ్యంలోనే తుది శ్వాస విడిచాడు. సత యనారాణ కుమార్తెతో పాటు జస్వంత్‌ను మెరుగైన చికిత్స కోసం విశాఖకు తరలించారు. కాగా ప్రమాదం జరిగిన తర్వాత కూడా లారీ డ్రైవర్ తన వాహనాన్ని ఆపకుండా సుమారు ఒక కిలోమీటరు వరకూ తీసుకెళ్ళాడు. ఈ సమయంలో సత్యనారాయణ ద్విచక్ర వాహనం లారీ కిందనే ఉండడం గమనార్హం. స్థానికులు స ్పందించి వెంబడించి మరీ లారీని ఆపారు. లారీ డ్రైవర్ బీహార్‌కు చెందిన హరిచరణ్ బిందేగా గుర్తించామని పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

### పత్తి అమ్మకానికి వాట్సాప్‌లో స్లాట్ బుకింగ్

హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త: పత్తి అమ్మకాలకు వాట్సాప్ టాప్ యాప్ రైతులకు అందుబాటులోకి వచ్చింది. మార్కెటింగ్ శాఖకు అనుసం ధానించిన ఈ యాప్‌లో తెలంగాణ వ్యాప్తంగా సిసిఐ కేంద్రాల వివరాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ సదుపాయాన్ని తొలుత పైలట్ ప్రాజెక్టుగా నిర్మల్ మార్కెట్‌లో అమలు చేయనున్నారు. కాగా ప్రస్తు తం స్లాట్ బుకింగ్ సదుపాయం లేని జిల్లాల్లోని మార్కె ట్లలో కొనుగోలు ప్రక్రియవివరాలను రైతులు తెలుసు కునేందుకు వాట్సాప్ నెంబరును అదుబాటులోకి తీసుకొచ్చారు.

### కోర్టు తీర్పు వరకు గ్రూప్ 1 పరీక్ష వాయిదా వేస్తే తప్పేముంది: మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు19 ప్రభాతవార్త: గ్రూప్ 1 పరీక్ష కొద్ది కాలం వాయిదా వేస్తే కొంపమునిగేది ఏమి లేదని ప్రభుత్వం ఈ విషయంలో మొండిగా వ్యవహారిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కే ఆర్ ఆరోపించారు. తార్నాక శనివారం ఐఏసీటీలో జరిగిన సదస్సుకు ప జరైన నందర్భంగా కేటీఆర్ మాటా ్లడుతూ జీవో నెం.29 వలన ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన అభ్యర్థులు భారీగా నష్టాపో తారన్నారు. కేసీఆర్ హాయాంలో తీసుకొచ్చిన 95 శాతం లోకల్ రిజర్వేషన్‌ను తుంగలో తొక్కుతున్నా రన్నారు. తెలుగు మీడియా పుస్తకా లను కాకుండా వికీపీడియాను ప్రామాణికంగా తీసుకోవాలనే పద్ధతి అర్థం లేని వాదనలన్నారు. గ్రూప్ 1అభ్యర్థులు నాలుగు రోజులుగా ఆం దోళన చేస్తున్నా పరీక్షలను ఎందుకు వాయిదా వేయడంలేదన్నారు. గతంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అశోక్‌నగర్‌కు వెళ్లి ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరంలోనే రెండు లోల ఉద్యోగాలు ఇస్తామని పొం కనాలు కొట్టారని నేడు కనీసం వారి మాటలకు పట్టించుకోలేని పరిస్థితి అన్నారు. బండి సంజయ్ ఏమి చదువుకున్నాడని గ్రూప్ 1 పరీక్షల గురించి మాట్లాడుతున్నాడని ఎద్దేవ చేశారు. శిఖండి రాజకీయాల్లో భా గంగా బండి సంజయ్‌ను ముందు పెట్టి గ్రూప్ 1 అభ్యర్థుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైన ముందుకు వచ్చి అభ్యర్థులతో చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ విద్యా కమిషన్‌కి సలహా కమిటీ ఏర్పాటు

## ఆరుగురు సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు, వారిలో నలుగురు విశ్రాంత ప్రొఫెసర్లు, ఇద్దరు విద్యారంగ నిపుణులు

హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయగా కమిషన్‌కి సంబంధించి శనివారం అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయడంతో కమిషన్ ఏర్పాటును పూర్తి చేసింది రాష్ట్ర ప్రభు త్వం. మొదట విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేస్తు న్నట్టు ప్రకటించి.. అందుకు సంబంధించిన మార్గ దర్శకాలను సెప్టెంబర్ నెలలో జారీ చేసింది. ఆ తరువాత కమిషన్ చైర్మన్‌ను నియమిస్తూ ఉత్ ్తర్వులు జారీ చేసింది. ఈ నెల 18న(శుక్రవారం) కమిషన్‌కి సంబంధించి ముగ్గురు సభ్యులను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం శనివారం అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ విద్యా కమిషన్‌కి అడ్వై జరీ కమిటీలో ఆరుగురు సభ్యులను నియమిస్తూ విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం మెమో నంబర్ 1367ను జారీ చేశారు. రాష్ట్రంలో తెలంగాణ విద్యాకమిషన్ ఏర్పాటు చేస్తూ సెప్టెంబర్ 3న జీవో ఎంఎస్ నంబర్ 27ను రాష్ట్ర సర్కార్ జారీ చేసింది. తరువాత సెప్టెంబర్ 6న కమిషన్ చైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీని నియమిస్తూ జీవో ఆర్‌టీ నంబర్ 1192ను జారీ చేసింది. ఆ తరువాత శుక్రవారం కమిషన్‌కి ముగ్గురు సభ్యు లను నియమిస్తూ జీవో ఆర్‌టీ నంబర్ 194ను జారీ చేశారు. శనివారం అడ్వైజరీ కమిటీ సభ్యు లుగా ప్రొఫెసర్ జి హరగోపాల్‌ను, ప్రొఫెసర్ మురళీ మనోహార్, ప్రొఫెసర్ కె వెంకట నారా యణ, ప్రొఫెసర్ ఎస్ సుజాత, ఎంవీఎఫ్ నేష నల్ కన్వీనర్ ఆర్ వెంకట్‌రెడ్డి, యూనిసెఫ్‌కి చెం దిన విద్యారంగ నిపుణులు కెఎం శేషగిరీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్‌గా విశ్రాంత ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీని నియమించిన ప్రభుత్వం ఇప్పుడు ముగ్గురు సభ్యులను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్ సభ్యులుగా ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వర రావుతోపాటు చారగొండ వెంకటేష్, కె జ్యోత్స్న శివారెడ్డిని నియమిస్తూ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం జీవో ఆర్‌టీ నంబర్ 194ను జారీచేశారు. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ విద్యనుంచి ఉన్నత విద్య వరకు బలోపేతం చేయడం కోసం తెలంగాణ విద్యా కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన జీవో ఎంఎస్‌నంబర్ 27 ను విద్యశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జారీ చేశారు. విద్యా కమిషన్‌లో చైర్మన్‌తోపాటు ముగ్గురు సభ్యులు ఉంటారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కమిషన్‌కి సభ్య కార్యదర్శిగా కొనసాగు తారు. కమిషన్ పదవి కాలం రెండేళ్లపాటు కొన సాగుతుంది. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో విప్ల వాత్మకమైన మార్పులు తీసుకురావాలనే ఉద్దేశం తో కమిషన్‌ను ఏర్పాటు చేశారు.

# ఢిల్లీ లిక్కర్ కేసు విచారణ నవంబరు 8కి వాయిదా

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు19: ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ముందు వర్చువల్‌గా హాజరయ్యారు. లిక్కర్ కేసులో సిబిఐ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌పై రౌస్ ఎవిన్యూ కోర్టులో విచారణ జరిపింది. స్పెషల్ కోర్డు న్యాయమూర్తి కావేరి భవేజా విచారణ జరిపారు.

తదుపరి కేసు విచారణ నవంబర్ 8కి వాయిదా వేశారు. లిక్కర్ కేసు సిబిఐ చార్జ్‌షీట్‌పై జరిగిన విచారణకు వర్చువల్‌గా ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్,మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా,ఎమ్మెల్సీ కవిత... ఇతర లిక్కర్ కేసు నిందితులు హాజరయ్యారు. కాగా, గత విచారణలో నిందితులకు సిబిఐ ఇచ్చిన చార్జిషీట్ కాపీలు సరిగా లేవని న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. తమకు అందజేసిన చార్జిషీటు కాపీల్లో చాలా పేజీలు ఖాళీగా ఉన్నాయన కవిత తరపు న్యాయవాది మోహిత్‌రావు కోర్టుకు తెలిపారు.

# మూసీ రివర్ ఫ్రంట్‌పై ప్రజలను తప్పుదోవపట్టిస్తున్న కెటిఆర్, హరీష్‌లు

## తెలంగాణ అప్పులపై ఎల్‌బి స్టేడియంలో చర్చకు సిద్ధమా?హరీష్‌కు సవాల్

## బిఆర్ఎస్ పాలకుల అవినీతి అక్రమాలు రుజువు చేస్తా: మంత్రి జూపల్లి కృష్ణారావు



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఆబ్కారీ మంత్రి జూపల్లి

హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త: మూసీ రివర్ ఫ్రంట్‌లో లక్షా యాభై వేల కోట్లు దోపిడి జరిగిందని ప్రజలను కెటిఆర్,హరీష్‌రావులు తప్పుదోవ పట్టిస్తున్నారని అబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్,కెటిఆర్,హరీష్‌రావులు నీతిలేని మంత్రులు వాళ్ళే నిజాయితీగా పాలన అందిస్తామని అనడం హాస్యాస్పదం అని అన్నారు. తెలంగాణను మొత్తం దోచుకొంది వాళ్ళే ఇపుడు ఇస్టమన్ కలర్ లాగా బావబామ్మర్ధులు రక్తికటిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.రాజకీయంగా దివాళా తీసింద్రు కనుక వారిని పట్టించుకోవాల్సి న అవసరం లేదని ఆయన కొట్టిపడేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠను దిగజార్చడానికి హరీష్‌రావు కెటిఆర్‌లు మాట్లాడు తున్నారని ఆయన ఆరోపించారు. పదినెలలు అయినా ఇంకా ఓటమిని వాళ్ళు అంగీకరించినట్లులేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 2016లో మూసి ఒడ్డు నుంచి 50మీటర్ల బఫర్‌జోన్‌గా జీవో నెంబర్ 7 విడుదల చేసిందని ఆయన గుర్తుచేశారు. కెసిఆర్ హైదరాబాద్‌ను డల్లాస్,లండన్, ఇస్తాంబుల్‌చేస్తా అన్నాడు హుస్సే న్ సాగర్‌లోని నీళ్ళను కొబ్బరినీళ్ళ వలే మార్చుతానని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను మార్చాలనే కెటిఆర్ మాటలను మేం స్వాగతిస్తున్నామని కృష్ణా రావు ప్రకటిం చారు. మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్ కావాల్సిందే మూసీ మురికి కూపం నుంచిపేదలకు విముక్తి కల్పించాల్సిందే అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటికి వస్తా అంటూ హరీష్‌రావు చేసిన సవాల్‌ను నేను స్వీకరిస్తున్నాను హరీష్‌రావు సిఎం ఇంటికి రావాల్సి న అవసరంలేదు లాల్ బహుద్దూర్ స్టేడియంలో 50వేల మంది ప్రజల సమ క్షంలో చర్చచేద్దాం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు ఆదాయం ఎంత? అప్పులు ఎంత?? ఎవరెంత దోచుకున్నారు? చర్చచేద్దాం రండి అని ఆయన పిలుపునిచ్చారు. నాదగ్గర మొత్తం మీ అవినీతి పై ఆధారాలు ఉన్నాయి.నేను మీ అవినీతిని,అక్రమాలను, దోపిడిని రుజువు చేస్తాను అని ఆయన హెచ్చరించారు.

రేవంత్‌రెడ్డి ఢిల్లీకి కప్పం కడుతుండు అంటున్నావ్ కెసిఆర్ ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన డబ్బులు ఎక్కడివి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఔదార్యంతో ఎమ్మెల్యే కూడా కాకుండా హరీష్‌రావు మంత్రి అయిండని జూపల్లి కృష్ణారావు తెలిపారు.

# ముంబైలో మంత్రులు ఉత్తమ్,సీతక్క

## మహారాష్ట్ర ఎన్నికలపై చర్చ


ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు19: రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మహారాష్ట్రలోని ముంబాయికి వెళ్లారు. మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కీలక నేతలతో భేటీ అయ్యారు. ముంబైలోని తిలక్ భవన్‌లో మహారాష్ట్ర కీలక నేతలతో సమావేశమయ్యారు. నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై చర్చించారు. ప్రచారం,పోలింగ్ వంటి అంశాలపై చర్చించారు. ప్రజలను ఆకట్టుకునేందుకు చేయాల్సి న కార్యక్రమాలు వంటి వాటిపై చర్చించారు. ఎఐసిసి పరిశీలకుల హోదాలో సీతక్క,ఉత్తమ్‌లు సమీక్షించారు. ఈ సమీక్షలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వార్ రూమ్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి, మాజీ సిఎంలు అశోక్ గెహలట్, భూపేష్ భగెల్, చన్నీ,పృధ్వీరాజ్ చవాన్,మహారాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ రమేష్ చన్నితల, మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు నానా పటోలే,ఎంపీ వర్షా,గైక్వాడ్ తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

### స్కూల్స్‌లో గర్ల్‌చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్‌లు ఏర్పాటు

హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌తోపాటు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో గర్ల్‌చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. పాఠశాలల్లోని ఎదుగుతున్న బాలికల్లో వయస్సు రీత్యా వచ్చే మార్పులపై అవగాహన కల్పించడం కోసం ఈ క్లబ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని గుర్తించిన 3300 స్కూల్స్, కేజీబీవీల్లో క్లబ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. నవంబర్ 4 లోపు ఎంపవర్‌మెంట్ క్లబ్స్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డీఈవోలను ఆదేశిస్తూ పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# బంగారంతో ఉడాయించిన మణపురం బ్యాంకు మేనేజర్

## 15 రోజుల్లో అందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు: కేసు నమోదు చేసిన పోలీసులు



శనివారం మణపురం బ్యాంకులో ఆందోళనకు దిగిన ఖాతాదారులు

వికారాబాద్,అక్టోబరు 19, ప్రభాతవార్త: మా వద్ద బంగారం తాకట్టు పెడితే ఇట్టే మీ చేతిలో డబ్బు పెడతామని, తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని ప్రకటనలు ఇచ్చేస్తుంటాయి. ఇది నమ్మి పేద, మద్య తరగతి వారు బంగారు రుణాల కోసం కొన్ని ప్రైవేటు బ్యాంకులను ఆశ్రయిస్తుంటారు. ఆ బ్యాంకులో పని చేసే అధికారులు తాకట్టు పెట్టిన బంగారంతో ఉడాయిస్తే సంబంధిత ఖాతాదారుల్లో ఎనలేని ఆందోళన నెలకొంటుంది. అలాంటి సంఘటనే వికారాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని మణపురం బ్యాంకు బంగారు రుణాలు ఇవ్వడంలో ముందు వరుసలో ఉంటుంది. దీనిలో భాగంగానే ఖాతాదారులు సైతం మణపురం బ్యాంకులో ప్రతి నిత్యం బంగారు రుణాల కోసం భారులు తీరుతారు. వికారాబాద్ బ్రాంచి బ్యాంకు మేనేజర్ గా విశాల్ 18 నెలల క్రితం బదిలీపై రావడం జరిగింది. విశాల్ బ్యాంకు అభివృద్ధికి ఎంతగానో కృషి చేయడంతో పాటు బ్యాంకు అధికారులు, సిబ్బంది మెప్పులు పొందాడు. ఇదే అదనుగా భావించిన బ్యాంకు మేనేజర్ విశాల్ బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారంపై కన్ను పడింది. బ్యాంకు లో ఉన్న లాకర్లలోంచి 63 మంది ఖాతాదారులకు సంబంధించిన తాకట్టు బంగారాన్ని తీసుకుని పరారయ్యాడు. ఈ విషయం ఖాతాదారులకు తెలియడంతో ఒక్కసారిగా మణపురం బ్యాంకు వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న బ్యాంకు ఉన్నతాధికారులు బ్యాంకుకు చేరుకుని లాకర్లలోని తాకట్టు బంగారు ఆభరణాలను తనిఖీ చేశారు.

దీంతో 63 మంది ఖాతాదారుల తాకట్టు బంగారు ఆభరణాలను మేనేజర్ విశాల్ తీసుకుని పరారైనట్లు ఖాతా దారులకు తెలిపారు. మిగతా వారి తాకట్టు బంగారు ఆభరణాలు భద్రంగా ఉన్నాయని, ఎలాంటి ఆందోళన చెందవద్దని బ్యాంకు అధికారులు స్పష్టం చేశారు. మేనేజర్ విశాల్ తీసుకెళ్ళిన బంగారు ఆభరణాలకు పూర్తి భాద్యత మణపురం బ్యాంకు యాజమాన్యం భాద్యత వహిస్తుందని, ఎలాంటి ఆం దోళన చెందవద్దని హామీ ఇచ్చారు. ఈ మేరకు బ్యాంకు మేనేజర్ విశాల్‌పై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు.




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
7
20 అక్టోబర్ 2024 ఆదివారం


# జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్ 2 ప్రసారం

**రాజమహేంద్రవరం రూరల్ అక్టోబర్ 19, ప్రభాతవార్త**

జీ తెలుగు ఛానల్ నటీనటులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగానే 2024 సంవత్సరానికిగానూ ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ను ఘనంగా నిర్వహించిందని . టాలీవుడ్ ప్రముఖులు, జీ తెలుగు తారల సందడితో కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమం మొదటి భాగం ఇప్పటికే ప్రసారం కాగా, రెండో భాగాన్ని ప్రసారం చేసేందుకు సిద్ధమైందని తెలిపారు. ఈ మెగా ఈవెంట్ పార్ట్–2ను ఈ ఆదివారం మీముందుకు తెచ్చేందుకు సిద్ధమైందని అలరించే ప్రదర్శనలు, హృదయాన్ని హత్తుకునే క్షణాలు, మరపురాని అనుభవాలతో తెలుగు టెలివిజన్ స్ఫూర్తిని ప్రతిబింబించే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్–2 ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, వర్షిణి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారని,ఆషిక, సౌందర్యల అద్భుతమైన ప్రదర్శనతో అన్ని సీరియల్ కుటుంబాల ప్రత్యేక ఎంట్రీతో ఘనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందన్నారు.మేఘసందేశం సీరియల్ నటి భూమి నృత్య ప్రదర్శన ఈవెంట్కి మరింత సంప్రదాయ కళను తీసుకొచ్చిందని యాంకర్వర్షిణి జీ హీరోలందరితో కలిసి అద్భుతమైన మాస్ డాన్స్తో వీక్షకుల్లో ఉత్సాహంనింపిందని టాలీవుడ్ లవ్లీ పెయిర్ తరుణ్, శ్రియశరణ్ ఎంట్రీ షో మరింత ఆహ్లాదంగా సాగిందని శ్రియ సినిమాల్లోని ప్రసిద్ధిగాంచినసన్నివేశాలను డ్రామా జూనియర్స్ పిల్లలు రీక్రియేట్ చేసి నవ్వులు పూయించారన్నారు.

## భాష్యం విద్యార్థి లేఖనకు నంది అవార్డు



**కొత్తపేట టౌన్ అక్టోబర్ 19, ప్రభాతవార్త**

హైదరాబాద్ సిరి ఆర్ట్స్ అకాడమీ వారు నృత్యమాలా నాట్యకళ వెల్ఫేర్ సొసైటీవారు నిర్వహించిన, తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగిన సంగీత–నృత్యమహోత్సవంలో అసాధారణ నృత్య ప్రదర్శనను ప్రదర్శించిన చి" గంద్రోతు లేఖన స్వర్ణ నంది అవార్డు కైవసం చేసుకుంది.ఈ అవార్డు రవీంద్ర భారతి హైదరాబాదులో జరిగిన అవార్డు కార్యక్రమంలో ఇవ్వడం జరిగింది. చి" గంద్రోతు లేఖన స్థానిక భాష్యం స్కూల్లో 1వ తరగతి చదువుతున్నది. లేఖనకి ఈ అవార్డు రావడం పట్ల లిభాష్యం స్కూల్ జోనల్ ప్రిన్సిపల్ జె.శ్రీనివాస్, కొత్తపేట ప్రిన్సిపల్ ఎం.లోకేశ్వరరావు, చాంప్స్ మేడం ఎన్. రమాజ్యోతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు మనోహర్,రమ్య జ్యోతి అభినందనలు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేను -ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గండేపల్లి అక్టోబర్ 18 (ప్రభాతవార్త):**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు అధికారులు జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న అదరాభిమానాలను ఎన్నటికీ మరువలేనని ఎల్లవేళలా ప్రతీ ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తానని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట లోని రావులమ్మ నగర్ లో జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు పురస్కరించుకొని ఏర్పాటుచేసిన అభినందన సభలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎంపీలు నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యే నెహ్రూ ను ఘనంగా సన్మానించి సత్కరించారు.తమ నాయకుడు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతోనూ అష్టైశ్వర్యాలతోనూ మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నెహ్రూ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ సతీమణి మణి, జ్యోతుల నవీన్ కుమార్ లక్ష్మీదేవి ,టిడిపి నాయకులు,జనసేన నాయకులు, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రీసర్వే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి తహసిల్దార్ పోతురాజు



**శంఖవరం అక్టోబర్ 19 ప్రభాతవార్త**

రైతుల శ్రేయస్సు కోసం గ్రామాల్లో నిర్వహించనున్న రీ సర్వే గ్రామసభలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పోతురాజు కోరుతున్నారు. మండల కేంద్రమైన శంకవరంలో గల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. మండలంలో గల 14 పంచాయతీల్లో నేటి నుండి నవంబర్ 13 వరకు గ్రామ సభలు నిర్వహించినున్నామని 19న గైరంపేట, మాసంపల్లి, ఎం జగన్నాధపురం, 21వ తేదీన గొంది, రాజారం, 23న తేదీన అచ్చంపేట, గొంది కొత్తపల్లి, 24వతేధిన వెంకటాపురం, జగ్గంపేట, 25న వేలంగి దార మల్లాపురం 26న అంకంపాలెం 29న పోలవరం 30న పెదమల్లాపురం నవంబరు రెండో తారీఖున ఎరకాపురం ఐదో తారీఖున సిద్దివారిపాలెం, ఆరో తారీఖున శృంగధార ,ఏడో తేదీన నెల్లిపూడి ,ఎనిమిదో తేదీన వజ్ర కోటం, రామన్నపాలెం 9న కొంతంగి, 12 సీతంపేట, కత్తిపూడి 13 అన్నవరం ఆరంపూడి గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు .ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ గ్రామ సభలు నిర్వహిస్తామని ,ఈ సభల్లో రెవిన్యూ సిబ్బంది అందరూ పాల్గొంటారని, రైతులు తమ భూములు సంబంధించిన సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకువస్తే, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన పరిష్కారం చూపించడం జరుగుతుందన్నారు రైతులందరూ గ్రామ సభలకు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఆర్ఐ రేవతి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆ విగ్రహం అక్కడినుండి తొలిగించాల్సిందే ..

**-ఆర్డీఓ రాణి సుస్మిత**

**18నెలల తాడిపర్రు వివాదం ముగిసినట్లేనా?**

**నిడదవోలు, అక్టోబర్ 19,ప్రభాతవార్త :**

తూర్పు గోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం తాడిపర్రు లో ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం ప్రస్తుతం ఉన్న చోటు నుండి తొలిగించి, పక్కన ఏర్పాటు చేసుకోవాలని కొవ్వూరు ఆర్డీఓ డాక్టర్ రాణి సుస్మిత ఆదేశాలు జారిచేసారు. గత 18 నెలల క్రితం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం అందరి సహకారంతో, గ్రామంలో శాంతి యుత వాతావరణం లో, విగ్రహ ఏర్పాట్లు జరిగాయి. నిర్మాణ సమయంలో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు చిలికి చిలికి గాలివాన మారి, రెండు కులాల మధ్య ఆరని అగ్నిలా జ్వాలలు రగిల్చింది. ఆ జ్వాలలు రావణ కాష్టంగా నేటికీ రగులుతూనే ఉన్నాయి.ఎట్టకేలకు గురువారం పోలీస్, రెవిన్యూ జిల్లా స్థాయి ఉన్నతధికారుల సమష్టి కృషితో ఒక ముగింపుకు వచ్చింది. ప్రస్తుతం విగ్రహం ఏర్పాటు చేసిన స్థలం ఒక డ్రైనేజీ అవడం కారణంగా అక్కడ విగ్రహ ఏర్పాటుకు అంగీకారం కుదరదని ఆర్డీఓ తేల్చిచెప్పారు. మనం అభిమానించే నేతల విగ్రహం మురికికాలువ పై ఏర్పాటు చేస్తే వారిని అవమానించినట్లే అవుతుంది తప్ప వారిపై అభిమానం ఎక్కడ ఉంటుందని గౌడ వర్గీయులకు హితవు పలికి ప్రక్కనే ఏర్పాటు చేసుకునే విదంగా ఒప్పించడంతో సమస్య ఒక కొలిక్కి వచ్చింది. స్థానికంగా ఉన్న కాపు కుల వర్గీయులు విగ్రహం తొలగించాలని డిమాండ్ చెయ్యడంతో ఆర్డీఓ ఆమె మార్క్ సముదాయింపు తో గ్రామాల్లో ప్రజలు సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలి తప్ప, గొడవలతో సమస్యలు పరిష్కారం కావన్నారు. ఆంక్షలు ఉన్నా చట్టా వ్యతిరేక చర్యలకు పాల్పడిన ఇరువర్గాలపై బైండొవర్ కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు . గౌడ వర్గీయులు మరొక చోట విగ్రహం ఏర్పాటు చేసుకునే వరకు పాపన్న గౌడ్ విగ్రహం పై ఉన్న ముసుగు తొలగించాలని ఎన్ని విజ్ఞప్తులు చేసిన ఆర్డీఓ ఒప్పుకోలేదు. చివరికి ఇరు వర్గాలలో కొంత అసంతృప్తి, ఆందోళన ఉన్నప్పటికీ సమస్య ఒక కొలిక్కి వచ్చిందనే భావనతో ఇరువర్గాలు వెనక్కి తగ్గడంతో సమస్య ఒక ముగింపు దశకు వచ్చిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం అర్ధరాత్రి నుండి గురువారం రాత్రి వరకు పోలీస్ డిపార్ట్మెంట్ చేసిన కృషితో చిన్న పాటి ఘర్షణ కూడా లేకుండా సమస్య తీరిందనే చెప్పాలి. గత ఏడాదిన్నర గా రగులుతున్న సమస్య కు ఆర్డీఓ చెక్ పెట్టారు. ఇరువర్గాలకు ఒకదశలో హెచ్చరికలు, మరోవైపు సముదాయింపు, అంతలోనే హితవులు పలుకుతూ చాకచక్యంగా ఇరువర్గాలను ఒప్పిచడంలో వివాదాల తాడిపర్రులో డాక్టర్ రాణి సుస్మిత విజేత గా నిలిచారు.



# అయుష్ లో రాయితీలపై వైద్య సేవలు.... విశేష స్పందన.

**అమలాపురం,అక్టోబరు19,ప్రభాతవార్త**





అమలాపురం అయుష్ డెంటల్ కేర్ యాజమాన్యం ఇచ్చిన రాయితీలకి ప్రజల్లో విశేష స్పందన లభిస్తోందని డాక్టర్. సజన్ ఆనంద్ ఎండిఎస్ తెలియ చేశారు.వివిధ రకాల రాయితీల సదవకాశాన్ని అధిక సంఖ్యలో ప్రజలు వినియోగించుకుంటున్నా రని అన్నారు.దసరా,ఆయుష్ డెంటల్ కేర్ వార్షికోత్సవం పురస్క రించుకొని ఈ నెల 13వ తేదీ నుండి నిర్వహిచిన ఉచిత ఓపి సేవలకు ప్రజల నుండి వచ్చిన స్పందన బాగుందన్నారు.అలాగే దంత సమస్యల పై అవగాహన, వారి యొక్క సమస్యను బట్టి సూచనలు సలహాలు,అవసరం అగువారికి మందులు ఉచితంగా ఇస్తున్నామని డాక్టర్ ఆనంద్ తెలిపారు.ఇహెచ్ఎస్ హాస్పిటల్ లో ఏపీ లోనే టాప్ 3 హాస్పిటల్ లో ఒకటిగా ముందుకు సాగు తున్నందుకు అందరికి కృతజ్ఞత లు చెప్పారు.మా ప్రత్యేకతలలో ఆక్సిడెంట్ లో విరిగిన దవడ ఎముకును ప్లేటింగ్ ద్వారా సరిచేయడం ఏత్తు వంకర గా ఉన్న పళ్ళను సరిచేయడం, పాడైన పళ్ళను నొప్పి లేకుండా రూట్ కెనాల్ ట్రీట్మెంట్ చేయడం, చిగుర్ల వ్యాధులకు కురిటేజ్ ప్లాప్ సర్జరీ లేజర్ ద్వారా చికిత్స చేయడం,ఫిక్స్డ్ దంతాలు కుదరని వారికి పళ్ళ సెట్లు అమర్చడం,ఇంప్లాంట్ సహాయం తో ఫిక్స్డ్ దంతాలు అమర్చడం, పిల్లల కోసం ప్రత్యేకమైన ట్రీట్మెంట్ అందుబాటులోకి తీసుకురావడం ముఖ్యమైనవని ఆయన వివరించారు.అడ్వాన్స్ ఎక్స్రే, ఓపిజి తమ హాస్పటల్ నందు ఉందని నాణ్యతతో కూడిన దంత వైద్యం కోసం నిపుణులు తమవద్ద అందుబాటులో వున్నారన్నారు. ఇందుకు డాక్టర్ సజన్ ఆనంద్ ఎండిఎస్ అసోసియేట్ ప్రొఫెసర్ ఓరల్ మాక్సిల్లో ఫేషియల్ సర్జన్ ఇంప్లాంటోలజిస్ట్ వారి బృందం అనుభవజ్ఞులైన డాక్టర్స్ అందుబాటులో ఉన్నారని అందరికీ అందుబాటు ధరలలో దంత వైద్యం అందిస్తున్నామని సుదీర ప్రాంతాల నుండి మన హాస్పిటల్ కి రావడం జరుగు తుందని తెలియజేశారు. ఓపి ఎక్స్రేలతో పాటు డెంటల్ ఇంప్లాంట్స్ పై ప్రత్యేక రాయతి ఇస్తున్నామని మన హాస్పటల్ నందు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్,ఎక్సైజ్ శాఖ ఉద్యోగులకు, ఆరోగ్య సహాయత మాజీ ఆర్మీ, నావీ,వాయు దళాల అధికారుల కు ఈ సి హెచ్ ఎస్ విద్యుత్ శాఖ విశాఖ వారికి నగదు రహిత వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయుష్ హాస్పటల్ మేనేజర్ కె శ్యామ్ తెలిపారు. మరిన్ని వివరములకు 9502913468 9848907789 ఈ నెంబర్లకు సంప్రదించాలని ఆయన తెలిపారు



# ఈవీఎంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**కోనసీమ బ్యూరో, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు), ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రైయల్ (వీవీ ప్యాట్ ) భద్రపరచిన గోదాముల తలుపుల సీళ్ళను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. శనివారం ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల మూడవ అంత స్తులో ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ రెవెన్యూ, ఎన్నిక లు, అగ్నిమాపక శాఖల అధికారులతో నెలవారి తనిఖీలో భాగంగా కలిసి పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబం ధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఈవీఎంలు, వివిప్యాట్లు భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగు తో%శీ%దన్నారు. అదే విధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదామును పూర్తిగా తనిఖీ చేసి భారత ఎన్నికల సంఘానికి సమగ్రమైన నివేదికను రూపొందించి పంపిస్తు ఎడ్నుట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వ ర్లు, కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, స్థానిక తహసీల్దార్ సుబ్బలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ శివరాజు, ఆర్ ఐ రవిశంకర్, కలెక్టరేట్ ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే బత్తుల.



**సీతానగరం అక్టోబర్ 19 ప్రభాతవార్త.**

రైతులతో పాటు భూ సంభంద సమస్యలు ఉన్న వారు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. మండలంలో కూనవరం పంచాయతీ పరిధిలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో ఈ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి అని అన్నారు . ప్రజల నుంచీ అర్జీలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ ప్రజలు గత ప్రభుత్వంలో పలు భూ సంభందిత సమస్యలతో ఇబ్బంది పడ్డారని వాటితో పాటు, భూ దోపిడీ, 22ఏ అక్రమాలు, రికార్డుల తారుమారు, అడంగల్ లోపాలు, ఈనాం జిరయతీ భూముల అవకతవకలు, ఆన్లైన్ టాంపరింగ్, సరిహద్దు వివాదాలు ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ప్రతి దరఖాస్తులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. తాసిల్దార్ శ్రీనివాస్ ఇతర అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. శనివారం బొబ్బిలంక గ్రామంలో రెవెన్యూ సదస్సు జరగనుంది.

## లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలో ఘనంగా పల్లె పండుగ

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల**



**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

రాజానగరం మండలం హౌసింగ్ బోర్డు కాలనీలో జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాజానగరం నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ , బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులు, సిసి డ్రైన్ మరమ్మత్తులు మరియు సిసి డ్రైన్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పల్లె పండుగ కార్యక్రమానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులతో పాటు ప్రభుత్వ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

వార్త
20 అక్టోబర్ 2024
ఆదివారం

# మహిళలను పారిశ్రామికవేత్తలు గా తయారుచేయడమే లక్ష్యం.



**సీతానగరం అక్టోబర్ 18 ప్రభాతవార్త**
జిల్లా వ్యాప్తంగా పలువురు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా రుణాలు ఇస్తూ శిక్షణ అందిస్తుందని డి అర్ డిఏ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ హేమంత్ అన్నారు. రీజినల్ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ తో కలిసి చిన్న పరిశ్రమలు ఏర్పాటు కు సంబంధించి సీసీ, బ్యాంక్ మేనేజర్, ఎపిఎం లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి అర్ డి ఏ పీడీ ఆదేశాల మేరకు శిక్షణా కార్యక్రమం చేపట్టామని అన్నారు. ప్రధానంగా మండలానికి 230 మందిని, జిల్లాలో 4130 మందిని ఎంపిక చేసి వారికి లక్ష నుంచి 10లక్షల వరకు ముద్ర, పిఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపి, విశ్వకర్మ, ఉమెన్ ఎల్ఈడి పదకాల ద్వారా రుణాలు ఇవ్వనున్నామని అన్నారు. ఈ పథకాలలో రుణాలు తీసుకున్న వారికి 35 శాతం వరకు సబ్సిడీ ఇస్తుందని 19 మండలాలలో 26వ తేదీ నాటికి ఏపీఎం, బ్యాంక్ మేనేజర్లు, ఏపీఎం శిక్షణ పూర్తి చేసి ఈ ఏడాది చివరి నాటికి లక్ష్యాలను పూర్తి చేయాల్సి ఉందని అన్నారు. ఆర్పీఓ లఘు పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ అర్పిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన అన్ని రకాల శిక్షణ మహిళలకు అందిస్తామని అన్నారు. ఇబ్బందులు లేకుండా బ్యాంక్ మేనేజర్లు సీసీలు వీవోఏ లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం జిలాని, సిసిలు హరిబాబు, లక్ష్మి, వెంకటలక్ష్మి వీవోఏలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు...

## హెూటల్ ,రెస్టారెంట్ ల్లో తనిఖీలు...



**మండపేట అక్టోబర్ 19, ప్రభాత వార్త**
మండపేట పట్టణం లో ప్లాస్టిక్ కవర్లు నిషేధం అమలు చేస్తున్నామని మండపేట మునిసిపల్ కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. ఆయన ఆదేశాలతో శుక్రవారం మండపేట లోని పలు హెూటళ్ళు, రెస్టారెంట్ లు, స్వీట్ షాప్ లో పారిశుధ్య నిర్వహణ తనిఖీ దారు ముత్యాల సత్తిరాజు, సానిటరీ సెక్రటరీ లు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయా హెూటళ్ళు, రెస్టారెంట్ ల్లో వంటశాల లను పరిశీలించారు. శుభ్రత పరిశుభ్రత పాటించాలని కోరారు. అలాగే నిల్వ పదార్థాలు తయారు చేయొద్దని పేర్కొన్నారు. అనంతరం పట్టణం లో పలు దుకాణాల్లో తనిఖీ లు నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న వారిని హెచ్చరించారు. సంపూర్ణ ప్లాస్టిక్ కవర్లు నిషేధం కఠినం గా అమలు చేస్తామని పేర్కొన్నారు.వచ్చే నెల ఒకటి నుండి ఎక్కడైనా కవర్లు ఉంటె వారికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సానిటరీ సూపర్ వైజర్ లు చంద్రు రామకృష్ణ, పాలపర్తి ప్రసాద్, సందక మహేష్, వెంకట్రావు, సచివాలయం సానిటరీ సెక్రటరీ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు రైతు ప్రభుత్వం

## ప్రతీ గ్రామంలో రెవెన్యూ సదస్సులు.



**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రెవెన్యు మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశాలతో నేడు రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు ప్రారంభించడం జరిగిందని రాజానగరం నియోజకవర్గంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. ప్రత్యేక పర్యవేక్షణలో సీతానగరం మండలం కూనవరం గ్రామంలో ఏర్పాటు చేసిన భూ సమస్యల పరిష్కారం వేదిక (గ్రామ సభ) లో ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించడం జరిగింది ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులకు, ప్రజలకు ఇది సువర్ణావకాశం అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మీ భూ సమస్యలను అనగా గత ప్రభుత్వంలో జరిగిన భూదోపిడి గాని, 22ఏ అక్రమాలు, రికార్డులు తారుమారు గానీ, అడంగల్ లోపాలు గాని, ఏ వన్ రిజిస్టర్ లోపాలు గాని, ఈనం అండ్ జిరాయితీ భూములు అవకతవకలు, ఆన్లైన్ టాంపరింగ్ గాని, సరిహద్దు వివాదాలు లేక ఏ ఇతర భూ సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి గ్రామానికి తహశీల్దార్ తో పాటు రెవెన్యు అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేకాట సొమ్ము స్వాహా చేసిన అధికారులపై వేటు



**రాజమహేంద్రవరం అక్టోబర్ 19, ప్రభాతవార్త**
పెరవలి మండలం అన్నవరప్పడు సెంటర్ కు కూతవేటు దూరం లో గత నెలలో పేకాట శిబిరం పై పోలీసులు మెరుపు దాడి చేసి (7)గురు జూదారులను అరెస్టు చేసి వారి నుండి రూ. 6.45 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఘటనలో పోలీసులు చేతివాటం ప్రదర్శించి రూ.. 55 వేలు దొరికినట్లు కేసు నమోదు చేశారు. మిగిలిన సొమ్ము పోలీసులు స్వాహ చేయడంతో జిల్లా ఎస్పీకి విషయం తెలిసి కొవ్వూరు డీఎస్పీ చేత రహస్య విచారణకు ఆదేశించడంతో ఈ విషయం లో నిజం నిగ్గు తేల్చడంతో నిడదవోలు సీఐ, పెరవలి ఎస్సై, పెరవలి రైటర్, పెరవలి కానిస్టేబుల్ ను సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు.

# కాకినాడ లో 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు

## పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, శాసనసభ్యులు పంతం నానాజీ



**కాకినాడ రూరల్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):**
కాకినాడ జిల్లా లో మూడు రోజుల పాటు జరిగే 68వ అంతర జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలను జిల్లా కలెక్టర్ షన్మోహన్ , గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ శుక్రవారం ప్రారంభించారు. రాజా ట్యాంకు వద్ద ఉన్న స్కేటింగ్ ఇండోర్ స్టేడియంలో పాఠశాల విద్యాశాఖ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన 400 మంది క్రీడాకారులు పాల్గొనడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ ప్రారంభోత్సవం సందర్భంగా తొలుత జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జాతీయ జెండాను, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్..ఆంధ్రప్రదేశ్ పాఠశాల క్రీడా సమాఖ్య జెండానుబీ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస రావు.. జిల్లా క్రీడా సమాఖ్య జెండాను ఎగురువేసి, క్రీడాకారులందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ అండర్ -11, 14, 17, 19 బాల బాలికలకు నిర్వహిస్తున్న ఈ స్కేటింగ్ పోటీలు నేటి నుంచి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు సంబంధించి 13 జిల్లాల నుంచి సుమారుగా 400 మంది క్రీడాకారులు ఈ పోటిలలో పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయడానికి , ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు క్రీడలు దోహదం చేస్తాయి అన్నారు. అధునాతన సౌకర్యాలతో రూపొందించిన ఈ స్కేటింగ్ ఇండోర్ స్టేడియంలో రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో స్కేటింగ్ పోటీలు నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ట్రెజరర్ సీహెచ్.రమేష్, జిల్లా పిఈటి అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి రాజు, జిల్లా క్రీడా సమాఖ్య సెక్రెటరీ, 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లంక జార్జి, ఇతర పీఈటీలు కె.నూకరాజు, జీ.రవి సుందర్ కౌర్, జీ.సుధాకర్, కె. పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరిన్ని పతకాలు సాధిస్తా..

## కాంస్య పతకం సాధించిన వరద మణికంఠ నవీన్

**రాజమహేంద్రవరం అక్టోబర్ 19, ప్రభాతవార్త**
ఈజిప్ట్ దేశంలోని పోర్టు సైడ్‌లో ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు జరిగిన యూఐపీఎం 2024 బయాథ్లే/ట్రైథల్ వరల్డ్ ఛాంపియన్ షిప్‌లో భారత జట్టు కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఈ జట్టులో రాజమహేంద్రవరానికి చెందిన వరద మణికంఠ నవీన్ కూడా ఒకరిగా ఉన్నారు. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో నవీన్‌తో పాటు అతడి తల్లితండ్రులు వరదా ఈశ్వరరావు, హారిక వెల్లడిరచారు. నవీన్ మాట్లాడుతూ తాను యానాంలో ఉన్న నల్లం హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నానని, అక్కడే ఉన్న సాయి అకాడమీలో స్విమ్మింగ్, రన్నింగ్, షూటింగ్‌లో శిక్షణ పొందానని తెలిపారు. తన కోచ్ గ్రంధి రవితేజ తన ప్రతిభతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రోత్సహించడంతో పాటు ఈజిప్టు తీసుకుని వెళ్లి పోటీల్లో పాల్గొనేలా అన్ని విధాలుగా సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలతో అండర్-17 కేటగిరిలో తమ జట్టు కాంస్య పతకం సాధించడానికి దోహదపడిరదన్నారు. బయాథ్లే ఈవెంట్‌లో ముందుగా 1200 మీటర్ల పరుగు, తర్వాత 200 మీటర్లు ఈత, 1200 మీటర్ల పరుగు పోటీల్లో భారత్ జట్టు కాంస్య పతకాన్ని సాధించిందన్నాడు. ఇప్పటివరకు రాష్ట్ర స్థాయిలో తాను పలు పోటీల్లో పాల్గొని 15కి పైగా మెడళ్లు సాధించానని, జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చూపుతున్నానని వివరించాడు. త్వరలో జరిగే ఏషియన్ గేమ్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనాలనేది తన కోరిక అని దానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తే మరింత కష్టపడి పతకం సాధించేందుకు కృషిచేస్తానని పేర్కొన్నాడు. తల్లితండ్రులు మాట్లాడుతూ 4వ తరగతి నుంచి స్విమ్మింగ్‌లో ప్రతిభ చూపుతుండటంతో తమ కుమారుడ్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో యానాం సాయి అకాడమీలో చేర్పించామని, అక్కడ కోచ్ ఉదయకుమార్ ప్రోత్సాహంతో స్విమ్మింగ్‌తో పాటు రన్నింగ్, షూటింగ్‌లో ప్రతిభ ప్రదర్శించాడని, ఈజిప్టులో జరిగిన పోటీల్లో కాంస్య పతకం గెలవడం తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చియ్య చౌదరి



తదితరులను కలిసి తమ కుమారుడికి ప్రభుత్వం ద్వారా ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేస్తామన్నారు. సమావేశంలో రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ నియోజకవర్గం లో ఘనంగా పల్లె పండుగ వారోత్సవాలు

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నానాజీ శంకుస్థాపన



**కాకినాడ రూరల్, అక్టోబర్ 19(ప్రభాతవార్త):**
కాకినాడ రూరల్ నియోజకవర్గం లో ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాలు నాలుగవ రోజు ఘనంగా నిర్వహించారు. కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ రూరల్ మండలం గంగనాపల్లి, చీడిగ, ఇంద్ర పాలెం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ సుమారు రెండు కోట్ల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాలలోని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సంక్షోభంలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకె శ్రీనివాస్ బాబా, పితాని అప్పన్న,జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గోవిందు, జనసేన పార్టీ నాయకులు, గంగనాపల్లి సర్పంచ్ గీసాల మహాలక్ష్మి, మండల ప్రజా పరిషత్ అధికారి పసుపులేటి సతీష్ ,జనసేన పార్టీ నాయకులు పాంద్రంకి రాజు, గోవిందు, ముమ్మిడి రాధాకృష్ణ, శ్రీరంగ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు బొబ్బిలి గోవిందరాజులు, శివప్రసాద్, కే శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మండపేట మండలంలో రెవెన్యూ గ్రామ సభలు...

## తాహాశిల్దార్ తేజేశ్వరరావు



**అమలాపురం అక్టోబర్ 19, ప్రభాతవార్త**
మండపేట మండలంలోని రి సర్వే పూర్తయిన 13 రెవెన్యూ గ్రామాల్లో ఈ నెల 19 నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండపేట తహశిల్దార్ తేజేశ్వరరావు తెలిపారు. ఆయా గ్రామసభలలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ సమస్యలు, విస్తరణ హెచ్చుతగ్గులు, జాయింట్ ఎల్పీఎంలు, ఖాతా నెంబర్ తప్పులు, న్యూట్రిషన్లు, కొరియేషన్ తదితర సమస్యలపై రైతులు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 19న మారేడుబాక గ్రామపంచాయతీ వద్ద ఉదయం 10 గంటల నుండి గ్రామసభ నిర్వహిస్తామన్నారు. ఈనెల 21న ఇప్పనపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 22న వెలగతోడు, 23న ద్వారపూడి, 24న పాలతోడు, 25న మెర్నిపాడు, 26న ద్వారపూడి, 28న జెడ్ మేడపాడు, 29న అర్తమూరు గ్రామాల్లో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుండి గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఆయా గ్రామసభలకు రైతులు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉచిత ఇసుక నిర్వహణ సమర్థవంతంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**కోనసీమ బ్యూరో,అక్టోబర్ 19 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక నిర్వహణ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు సర్వ సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని ఊబలంక ఇసుక రీచును ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నీరు తగ్గిన పిదప ఇసుక తవ్వకాలకు చర్యలు చేపడుతూ పార దర్శకంగా ఉచిత ఇసుక పాలసీని అమలు చేయా లని ఆదేశాలు సూచనలు జారీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ ఇసుక లభ్యత, వాహనాలు సరఫరా ఆన్లైన్ ఆఫ్లైన్ విధానంలో ఇసుక బుకింగ్ వాహనాల బుకింగ్ ప్రక్రియలపై ఇసుక రీచ్ నిర్వహణ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. అన్ని అంశాలపై పూర్తిగా అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రక్రియను ఎటువంటి అపోహలకు తావు లేకుండా నిర్వ హించాల్సిన బాధ్యత సంబంధిత అధికారు లదేనన్నారు. ఇసుక రీచ్ సరిహద్దులను మ్యాపులు ఆధారంగా ఆయన గుర్తించి ఇసుక ర్యాంపు నిర్వహణపై తగు సూచనలు సలహాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్, జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి అశోక్ కుమార్, రియాల్టీ ఇన్స్పెక్టర్ సుజాత, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి జిల్లా ఆర్డీవోను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బత్తుల



**రాజమహేంద్రవరం అక్టోబర్ 19 ప్రభాతవార్త**
తూర్పుగోదావరి జిల్లా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మరియు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్. కృష్ణ నాయిక్ ను స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ . ఈ సందర్భంగా రాజమహేం ద్రవరం డివిజన్ పరిధిలో పలు అంశాలపై చర్చించడం జరిగింది.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే బత్తుల.



**సీతానగరం అక్టోబర్ 19 ప్రభాతవార్త.**
రైతులతో పాటు భూ సంభంద సమస్యలు ఉన్న వారు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. మండలంలో కూనవరం పంచాయతీ పరిధిలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో ఈ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి అని అన్నారు . ప్రజల నుంచీ అర్జీలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ ప్రజలు గత ప్రభుత్వంలో పలు భూ సంభందిత సమస్యలతో ఇబ్బంది పడ్డారని వాటితో పాటు, భూ దోపిడీ, 22ఏ అక్రమాలు, రికార్డుల తారుమారు, అడంగల్ లోపాలు, ఈనాం జిరయతీ భూముల అవకతవకలు, ఆన్లైన్ టాంపరింగ్, సరిహద్దు వివాదాలు ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ప్రతి దరఖాస్తులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. తాసిల్దార్ శ్రీనివాస్ ఇతర అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. శనివారం బొబ్బిలంక గ్రామంలో రెవెన్యూ సదస్సు జరగనుంది.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd.. at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.54863/96, Editor : Damerla Sai Baba, Responsible for a election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# నిద్రపోయి లక్షలు గెలిచింది !



ఆకలి రుచి ఎరగదు.. నిద్ర సుఖమెరగదు అంటారు కదా! కానీ, ప్రస్తుత జీవనశైలి కారణంగా సుతిమెత్తని పరుపుమీద పడుకున్నప్పటికీ నిద్రలోకి జారుకోవడానికి ఆపసోపాలు పడాల్సి వస్తోంది. గంటలు గడిచినా కునుకు రావడానికి ఓ యుద్ధమే చేస్తున్నామనుకోండి. అందుకే, చాలామంది అమ్మాయిలకు మంచినిద్ర అనేది ఓ కలగానే ఉంటోంది. అయితే, బెంగళూరుకి చెందిన శైశ్వరి పాటిల్ మాత్రం వీటన్నింటినీ అధిగమించింది. తనకు ఉన్న నిద్రపోయే అలవాటు ఓ వరంలా మారింది. ఇదే ఆమెను రూ.9లక్షలు గెలుచుకునేలా చేసింది. శైశ్వరి ఓ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్. తాజాగా ఓ స్టార్టప్‌నకు చెందిన స్లీప్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో చేరారామె. ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ, దాన్ని సమన్వయం చేసుకుంటూ ఎంత బాగా నిద్రపోగలరో తెలుసుకోవమే ఈ కార్యక్రమం ఉద్దేశమట. అందుకోసం వాళ్లకు ఓ పోటీనీ నిర్వహిస్తారు. అందులో పాల్గొన్న 12 మందిలో శైశ్వరి కూడా ఒకరు. పోటీలో భాగంగా రోజుకి కనీసం 8 నుంచి 9 గంటల వరకూ గాఢ నిద్రపోవాల్సి ఉంటుంది. ఆ! అదేం పెద్ద పని. మేం కూడా నెగ్గుతాం అంటారా..కానీ అది అంత సులువేం కాదట. ఎందుకంటే డీప్‌లో రకరకాల స్లీప్ షెడ్యూళ్లు ఉంటాయట. వీటన్నింటిలో నెగ్గితేనే విజేతగా నిలుస్తారు. శైశ్వరి అందులో విజయం సాధించింది మరి. 'మనం ఏకాగ్రతతో పనిచేయాలన్నా, ఉత్పాదకత పెరగాలన్నా, భావోద్వేగాలు అదుపులో ఉండాలన్నా, శరీరం రిపేర్ అవ్వాలన్నా నిద్ర చాలా అవసరం. ఈ తరం వారికి నిద్ర అనేది పెద్ద సమస్య. మొదట్లో బాగా నిద్రపోయినా, కొవిడ్ సమయం నుంచి నా నిద్ర వేళలు క్రమం తప్పాయి. అయితే, ఈ పోటీలో పాల్గొనడం వల్ల తిరిగి రొటీన్‌లోకి రాగలిగా. ఈ పోటీల్లో మంచి స్కోర్ రావాలంటే మొదట క్రమబద్ధమైన నిద్రవేళలు ఏర్పరచుకోవాలి. రాత్రుళ్లు మొబైల్, టీవీల్లాంటివి చూడడం తగ్గించుకోవాలి అని సలహాలిస్తోంది శైశ్వరి.




# బతుకు పోరాటం విదేశీ భాషలు నేర్పింది !

వాళ్లేమీ బిజినెస్‌లో డిగ్రీలు చేయలేదు, వ్యాపార సూత్రాలు నేర్వలేదు. కొందరైతే అక్షరం ముక్క కూడా రాని నిరక్షరాస్యులు. అయితేనేం? దేశ, విదేశీ భాషలెన్నో అలవోకగా మాట్లాడేస్తారు. ఎవరు వీళ్లంతా అంటారా? వారి గురించి తెలుసుకుందాం..

'మదితల్ నేర్వగ రాని విద్యగలదే ముద్దారగ నేర్పించినన్' అన్న ఓ కవి మాటలు పుట్టపర్తిలో సత్యసాయిబాబా మందిరం ముందున్న మహిళా వ్యాపారులకు కచ్చితంగా సరిపోతుంది. ప్రపంచ ఆధ్యాత్మిక, పర్యటక కేంద్రమైన పుట్టపర్తికి విదేశీ భక్తుల తాకిడి ఎక్కువే. పైగా వీరిక్కడ నెలల తరబడి ఉంటుంటారు. దీంతో స్థానికంగా ఉండే చిరు వ్యాపారులు తమ వస్తువుల్ని వీరికి అమ్ముకునేందుకు చాలా కష్టపడాల్సి వచ్చేది. అలా కొందరు మహిళలు.. బతుకుపోరాటం చేయాలంటే పలు భాషలు నేర్చుకోవాల్సిన అవసరాన్ని గుర్తించారు. నెమ్మదిగా ఇంగ్లీష్, స్పానిష్, ఫ్రెంచ్, రష్యన్.. వంటి పలు ప్రపంచ భాషల్ని ఒంటపట్టించుకున్నారు. వాస్తవానికి మొదట్లో కేవలం తమ వ్యాపారం సాగడానికే వారితో మాట కలిపేవారు. తరవాత ఆ విదేశీయులకు స్థానికంగా ఎదురయ్యే సమస్యలు తీర్చే కమ్యూనికేటర్స్ అయ్యారు. అద్దె ఇల్లు వెతికిపెట్టడం, పనులు చేసేందుకు సహాయకుల్ని నియమించడం, సరుకులు కొనుగోళ్లలో సాయం చేయడం వంటివి చేస్తూ వాళ్లతో స్నేహబంధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ అలవాటే తమ దగ్గరకి వచ్చిన వ్యక్తి ఏ దేశస్థుల్లో గుర్తించి వారి భాషను మాట్లాడుతూ వాళ్లని మెప్పిస్తున్నారు.



**వారికి సమాధానాలు చెబుతూ నేర్చుకున్నా: ఓబులమ్మ..** గత 39 ఏళ్లుగా ఇక్కడే పూలు అమ్ముతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా. నేను చదువుకోలేదు. మొదట్లో పూలు కొనడానికి వచ్చిన వాళ్లు ఏం అడుగుతున్నారో అర్థమయ్యేది కాదు. ఇది ఒక్కరోజు సమస్య కాదని అర్థం చేసుకున్నా. నెమ్మదిగా ఇక్కడికి వచ్చే దేశ, విదేశీ భక్తుల భాషల్ని కొంచెం కొంచెంగా తెలుసుకుని నేనూ సమాధానాలు చెప్పడం ఆరంభించా. దాంతో వాళ్లు పుట్టపర్తికి ఎప్పుడు వచ్చినా నా దగ్గరే పూలు కొంటుంటారు. ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, ఇటాలియన్, స్పానిష్‌లతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీలపైనా పట్టు సాధించిన నన్ను చూసి ఆశ్చర్యపోతుంటారు ఇదంతా సత్యసాయి దయవల్లే.

**ఆ కిటుకే జీవనాధారమైంది.... సాయిసుధ.** పేదరికం వల్ల చదువుకోలేకపోయా. బాబా గుడి ముందు పాతికేళ్లుగా పూల వ్యాపారం చేస్తున్నా. విదేశీయులతో వ్యాపారం చేయాలంటే ఇంగ్లీష్‌తో పాటు ఆయా దేశాల భాషల్ని నేర్చుకోవడమొక్కటే మార్గమని గ్రహించి నేర్చుకున్నా. ఆ ప్రయత్నమే నాకు నాలుగు రూపాయలు సంపాదించుకునేలా చేసింది. ఇంగ్లీష్, ఇటాలియన్, రష్యన్, ఫ్రెంచ్ మాట్లాడగలను.



**నా దగ్గరే పండ్లు కొంటారు ... గంగమ్మ**
నాకు 80 ఏళ్లు. సత్యసాయి గుడి ముందు గత 35 ఏళ్లుగా పండ్లను అమ్ముతుంటా. ఎక్కడెక్కడి నుంచో భక్తులు వస్తుంటారు. వారితో వ్యాపారం సాగించాలంటే, హిందీ, ఇంగ్లీష్ తప్పనిసరి. నేను మాట్లాడితే ముచ్చటపడుతుంటారు. మళ్లీ మళ్లీ నా దగ్గరకే వచ్చి కొనుగోలు చేస్తుంటారు. బతకాలన్న ఆరాటమే అన్నీ నేర్పిస్తుంది. అందుకు నేనే ఉదాహరణ.



# హాబీ ఉంటే అంతా హ్యాపీ !

పెయింటింగ్, అల్లికలు, సంగీతం.. ఇలా ఏదో ఒక హాబీ ఉంటే ఆరోగ్యానికి లాభం అంటున్నాయి పరిశోధనలు. సాధారణంగా మహిళల జీవితకాలం పురుషులకంటే ఎక్కువ. వయసు పెరిగేకొద్దీ శరీరంలో మార్పులు వస్తాయి. దాంతో అనారోగ్య సమస్యలు వస్తాయి. వీటికి చెక్ పెట్టడానికి హాబీలు మేలు చేస్తాయి.



- హాబీలు డెమెన్షియా నుంచి దూరంగా ఉంచి మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా న్యూరోప్లాస్టిసిటీని పెంచుతాయి. అంటే, నాడీవ్యవస్థ మార్పులకు లోనయ్యేలా, కొత్త అంశాలకు అలవాటుపడేలా, కొత్త వ్యవస్థలను రూపొందించుకునేలా సాయపడతాయి. ఈ వ్యవస్థలు హాబీతోపాటు ఇతర నైపుణ్యాలూ పెరిగేందుకు సాయపడుతాయి సంగీతం నేర్చుకునేవాళ్లు గణితంలోనూ రాణించడం లాంటి వాటి వెనక కారణం ఇదే కావొచ్చట. తరచూ ఇష్టమైన పనులు చేయడం వల్ల మెదడులో జీవరసాయన మార్పులు వచ్చి ఉత్తేజితమవుతుంది. మెదడును ఉపయోగించుకో లేదా పోగొట్టుకో అనే పరిస్థితి ఉంటుంది. కాబట్టి మనం ఎన్ని రకాల పనులు చేస్తే అంతగా మన మెదడు చురుకుగా మారుతుందన్నమాట.
- హాబీని ఆస్వాదిస్తూ సమయం గడపడంవల్ల ఆనందాన్ని కలిగించే రసాయనాలైన ఎండార్ఫిన్లు విడుదలవుతాయి. ఇవి బిపిని, అంతర్గత వాపు (ఇన్‌ఫ్లేమషన్)నీ తగ్గిస్తాయి. నిద్ర పట్టేలా చేస్తూ, వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు హాబీని కొనసాగించడంవల్ల క్రమంగా తగ్గుముఖం పడతాయనేది ఓ పరిశోధన.
- . హాబీని కొనసాగిస్తే ఎనిమిది శాతం సంతోషం పెరుగుతుందనీ.. ఒత్తిడి, ఆందోళన 10 శాతం తగ్గుతాయనీ ఓ అధ్యయనం. పాడటం, వాద్య పరికరాలు వాయించడం, ఇతర రకాల కళలు ప్రదర్శించడం ద్వారా నలుగురిలో కలుస్తాం. ఫలితంగా ఆత్మ గౌరవమూ పెరుగు తుంది. కాబట్టి సమయం లేదనో మరో కారణం తోనో హాబీని పక్కన పెట్టేయొద్దు.

# ప్రార్థనకు ప్రాధాన్యత

'నిరీక్షణగల వారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పు గలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి' (రోమా 12:12). ప్రతి విశ్వాసికీ ఈమూడు అవసరం. దేవుడిపై మనకు నిరీక్షణ లేకపోతే సంతోషంగా దేవుడిని వెంబడించలేం. ఎప్పుడైతే పైమూడింటిని మనం కలిగి ఉంటామో అప్పుడే మనం అన్నివిషయాల్లో వృద్ధి చెందగలం. నిరీక్షణ ఉన్నప్పుడే శ్రమల్ని ఓర్పుగా భరించగలం. ఆ ఓర్పు మనల్ని ప్రార్థనవైపుకు నడిపిస్తుంది. మరింత విశ్వాసంలో ఎదిగేలా చేస్తుంది. అందుకే మనం అన్నివిషయాల్లో సంతోషంగా, ఆనందంగా జీవించాలి. మన గురించి చింతించే దేవుడు మనకు ఉన్నాడు. ఆయనకు మన ప్రతి అవసరం తెలుసు. మన కన్నీరు కూడా తెలుసు. నిత్యం మనల్ని ప్రేమిస్తున్నాడు. మన బలహీనతలో సైతం బలపరిచేందుకు ప్రయత్నిస్తాడే తప్ప మనల్ని విడిచిపెట్టడు. అందుకే మనం ఎల్లప్పుడూ ప్రార్థన ద్వారా దేవుడిపై ఆధారపడడం అలవర్చుకోవాలి. బైబిల్‌లో దేవుడు ప్రార్థనకు ఇచ్చినంత ప్రాధాన్యత మరొకదారికి ఇవ్వలేదు. ఆయన ఆజ్ఞల్ని పాటిస్తూ, ఆయన చిత్తానుసారంగా మనం జీవిస్తున్నప్పుడు ఏది అడిగినా దేవుడు దాన్ని మనకు ఇస్తాడని (1యోహాను 3:22) అని దేవుడి వాక్యం సెలవిస్తున్నది. దేవుడు మనతో ఉన్నాడు అనే విషయానికి ఏది నిదర్శనం అంటే, మన ఆథ్మాత్మిక పోరాటం, శ్రమల్లో పోరాటంతో ఉండడం. ఈరెండు లేకపోతే మనతో దేవుడు లేడని అర్థం. పూర్తిగా పాపంతో రాజీపడి జీవిస్తున్నామని గ్రహించాలి. కాబట్టి మనకు శోధనలు ఉన్నాయంటే దేవుడు మనకు తోడుగా ఉన్నాడని అర్థం. ఆ శోధనలు బట్టి మనం దేవుడిని ఆశ్రయిస్తూ వుంటాం, శోధనలు ఎదుర్కొనే వారిని ప్రోత్సహిస్తాం. ప్రార్థనలో పట్టుదలతో ఉండగలం. కాబట్టి దేనిగురించి నిరాశ చెందకుండా, మనం అన్నివిషయాల్లో దేవుడిపై విశ్వాసంతో సాగిపోదాం. ఆధునిక కాలంలో ప్రార్థనకు చాలా తక్కువ సమయాన్ని కేటాస్తున్నాం. అన్నింటికీ టైమ్ ఉంది కాని, ప్రార్థనకు లేదని అనుకుంటున్నాం. ఆత్మీయ బద్ధకంతో ఉండకుండా, దేవుడు, సంఘం, తోటివిశ్వాసులతో సహవాసం ఉంటే, ఆ బద్ధకం ఇట్టే మాయమై పోతుంది. ఇప్పటికైనా మించిపోయింది లేదు, 'దేవా! సరైన ప్రార్థన జీవితాన్ని ఇవ్వమని' వేడుకుందాం.



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

**చెలి చిట్కా**
అరటి కాయను ముక్కలుగా కోసేటప్పుడు తోలుతీసిన అరటికాయలను మజ్జిక కలిపిన నీళ్లలోముంచండి. ఆ తర్వాత కోస్తే ముక్కలు నల్లబడవు

# చేప రుచులు

ఏడాదికోసారి మాత్రమే దొరికే వీటితో పులుసు పెట్టుకు తింటే అద్భుతః అనకుండా ఉండలేరు. అందేకేనేమో.. పుస్తెలు అమ్ముకునైనా పులసల పులుసు తినాలినసందేనంటారు గోదారోళ్లు. దీంతోపాటురకరకాల చేపల వేపుళ్లు లాగించేద్దామా..

## పులస పులుసు..

**కావలసినవి :** పులస ముక్కలు-కెజి, ఉల్లి పాయలు- మూడు, పచ్చిమిర్చి- పది, బెండ కాయలు ఆరు, చింతపండు- యాభై గ్రాములు, అల్లంవెల్లులి పేస్టు-రెండు టేబుల్‌సూన్లు (అప్పటికప్పుడు పేస్టు చేసుకోవాలి), కారం-నాలుగు టేబుల్‌స్పూన్లు, గరంమసాలా, ధనియాలు, జీలకర్ర పొడి-టీస్పూన్ చొప్పున, కొత్తిమీర తరుగు - గుప్పెడు, పసుపు, టీస్పూన్, ఉప్పు-తగినంత, నూనె-రిపడా (కాస్త ఎక్కువే పడుతుంది)



**తయారీ :** చేపలను గట్టి ఉప్పు, పసుపుతో శుభ్రం చేసి ముక్కలుగా కోయాలి. ఆ తర్వాత వీటిని కడగకూడదు. ఉల్లిపాయలను మిక్సీలో వేసి పేస్టు చేయాలి. చింతపండును ముందే నానబెట్టి పులుసు తీసుకోవాలి. పచ్చిమర్చిని నిలువుగా, బెండకాయలను రెండు ముక్కలుగా కోసుకోవాలి. వెడల్పాటి పాత్రలో నూనె పోసి వేడెక్కాక ఉల్లపాయ ముద్ద వేసి.. గోధుమరంగులోకి వచ్చాక అల్లంవెల్లుల్లి పేస్టు కలిపి వేయించాలి. ఇప్పుడు పచ్చిమర్చి, చేప ముక్కలు వేసి జాగ్రత్తగా కలపాలి. రెండు నిమిషాలు మగ్గనిచ్చి, చింతపండు రసం పోయాలి. తర్వాత అరలీటరు నీళ్లు పోసుకుని మూతపెట్టి, తక్కువ మంట మీద మరిగించాలి. మధ్యలో ఒకసారి పానరత రెండువైపులా బట్టతో పట్టుకుని కదపాలి. గరిట పెడితే ముక్కలు విరిగిపోతాయి. తర్వాత బెండకాయ ముక్కలు కొత్తమీర తురుము వేసి మూతపెట్టి మరగనివ్వాలి. మధ్యలోకదుపుతుండాలి. ఉప్పు, కారం సరిచూసుకునేఇ అవసరమైతే వేసి పులుసు దగ్గరపడిన తర్వాత దించేయాలి. ఈ పులుసును మట్టిపాత్రలో వండితే చాలా రుచిగా ఉంటుంది. తక్కువ మంట మీద ఎక్కువ సేపు మరిగించాలి.

## ఇగురు

**కావలసినవి :** చేప ముక్కలు-ఆరు, పసుపు-అర టీస్పూన్, ఉప్పు-తగినంత, ధనియాలు, జీలకర్ర-టీ స్పూన్ చొప్పున, అల్లం తురుము-రెండు టీస్పూన్లు, కారం - టీస్పూన్, ఎండుమిర్చి-నాలుగు, బిర్యానీ ఆకులు- రెండు, నల్ల జీలకర్ర-పావు టీస్పూన్, తరిగిన ఉల్లిపాయ- ఒకటి, పచ్చిమిర్చి- మూడు, ఆవనూనె- వేయించడానికి సరిపడా.



**తయారీ :** కాస్త పసుపు, ఉప్పువేసి చేప ముక్కలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. పెనం మీద నూనె పోసి వేడిచేసి, ముక్కలను గోధుమ రంగులోకి వచ్చేంత వరకూ వేయించాలి. వీటిని ప్లేటులోకి తీసుకుని స్టౌ ఆఫ్ చేయాలి. ఇప్పుడు ధనియాలు, అల్లం తురుము, కొంచెం పసుపు, కారం, ఉప్పు చిన్న గిన్నెలోకి తీసుకుని నీళ్లు పోసి కలపాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి నల్లజీలకర్ర, ఎండు మిర్చి వేయించాలి. ఇవి కొంచెం వేగాక బిర్యానీ ఆకులు, ఉల్లిపాయ ముక్కలు వేసి తక్కువ మంట మీద ఉడికించాలి. తర్వాత ముందుగా కలిపి పెట్టుకున్న మిశ్రమాన్ని వేసి కాస్త వేయించాలి. ఇప్పుడు చేప ముక్కలు జతచేసి కప్పు నీళ్లు పోసి.. ఆపైన చీల్చిన పచ్చిమిర్చిని వేయాలి. ముక్కలు మునిగేలా చేసి.. పావుగంటపాటు ఉడికించి వేడివేడిగా వడ్డించాలి. మధ్యస్థంగా ఉండే చేపలను చిన్న ముక్కలుగాకొయ్యకుండానూ ఇదే పద్ధతిలో కూర వండుకోవచ్చు.

## కొత్తిమీరతో...

**కావలసినవి :** చేపముక్కలు-ఆరు, పసుపు-టీస్పూన్, ఉల్లిపాయ-ఒకటి, ఉప్పు-తగినంత, పచ్చిమర్చి-నాలుగు, కొత్తిమీర-కట్ట, అల్లం ముక్క-ఒకటి, వెల్లుల్లి రెబ్బలు-మూడు, వేయించిన నువ్వులు, గోధుమపిండి-రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, ఆవనూనె-వేయించడానికి సరిపడా.



**తయారీ :** చేప ముక్కలను రెండు, మూడు సార్లు కడిగి శుభ్రంచేసుకోవాలి. బియ్యం కడుగుతో శుభ్రం చేస్తే నీచు వాసన రాకుండ ఉంటాయి. ఉల్లిపాయ, పచ్చిమర్చి, కొత్తిమీర, అల్లం వెల్లుల్లి మిక్సీలో వేసి మెత్తగా పేస్టు చేసుకోవాలి. అవసరమైతే కొన్ని నీళ్లు పోసుకోవాలిగానీ ఎక్కువైతే మిశ్రమం మరీ పలచగా అవుతుంది. దీన్ని చేప ముక్కలకు పట్టించి పావుగంటపాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. వేయించిన నువ్వులు, గోధుమపిండి గిన్నెలో వేసికలపాలి.కడాయిలోనూనె పోసి బాగా వేడిచేయాలి. ఇప్పుడు వేడి నూనెను చేప ముక్కల మీద పోసి.. ఆపైన నువ్వులు, గోధుమ పిండి మిశ్రమాన్ని చల్లాలి. రెండో వైపు కూడా ఇలాగే చేయాలి.తర్వాత పెనం మీద నూనె పోసి వేడిచేసి రెండు చేప ముక్కలను ఒకపక్క వేపాలి. తర్వాత మెల్లగా రెండో వైపు తిప్పి బంగారు రంగులోకి వచ్చేవరకూ వేయించాలి. వీటిపైన ముందే వేడి నూనో పోస్తాం కాబట్టి మళ్లీ కడాయిలో వేయించాల్సిన లఅవసరం లేదు. పెనం మీద కాల్చుకుంటే సరిపోతుంది. పలచగా, చక్రాల్లో కోసిన ఉల్లిపాయ ముక్కలతో నంజుకుని తింటే చాలా బాగుంటుంది. ఇష్టమైతే ఈ ముక్కల మీద కాస్త నిమ్మరసం కూడా పిండుకోవచ్చు.

## కరకరాడేలా ..

**కావలసినవి :** చేపముక్కలు-నాలుగు, మైదా-పావు కప్పు, పసుపు-టీ స్పూన్, నిమ్మరసం-టేబుల్ స్పూన్, ఉల్లిపాయ-ఒకటి, ఉప్పు-తగినంత, చిన్న అల్లంముక్క-ఒకటి, వెల్లుల్లి రెబ్బలు-రెండు, పచ్చిమిర్చి-మూడు, కొత్తిమీర తరుగు-గుప్పెడు, గుడ్లు-నాలుగు, మిరియాల పొడి-పావు టీస్పూన్, బ్రెడ్ పొడి-రెండు కప్పులు, ఆవనూనె-వేయించడానికి సరిపడా.



**తయారీ :** చేపముక్కలను శుభ్రంగా కడిగివ టిషూనయచ పేపర్‌తో నీళ్లు లేకుండా తుడవాలి. నిమ్మరసం, పసుపు, ఉప్పు పట్టించి మూతపెటినఓట అరగంటపాటు పక్కనుంచాలి. ఉల్లిపాయ, పచ్చిమర్చి, అల్లం, వెల్లుల్లి, కొత్తిమీర మిక్సీలో పేస్టు చేయాలి. ఈ మిశ్రమాన్ని చేప ముక్కలకు బాగా పట్టించి రెండు గంటలపాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. ఇప్పుడు రెండు గుడ్ల సొనలో కొంచెం ఉప్పు, మిరియాల పొడి, మైదా వేసికలిపి చేప ముక్కలకు బాగా పట్టించాలి. మరో పాత్రలో రెండు గుడ్లు కొట్టి, చిటికెడు ఉప్పు వేయాలి. వెడల్పాటి ప్లేట్‌లో బ్రెడ్‌పొడి, కొంచెం ఉప్పు, మిరియాల పొడి వేసికలిపి పక్కన పెట్టాలి. ముందుగా గుడ్ల మిశ్రమంలో చేప ముక్కలను ముంచి తీసి.. బ్రెడ్ పొడిలో దొర్లించాలి. ముక్కల మీద పొడి పరుచుకునేలా స్పూన్‌తో సర్దాలి. కడాయిలో నూనె పోసి బాగా వేడిచేసి, తగ్గించాలి. తర్వాత మధ్యస్థంగా ఉండే మంట మీద ఒక్కో ముక్కనూ జాగ్రత్తగా వేయించి తీస్తే కరకరలాడే చేపల వేపుడు సిద్ధం.

## గసగసాలతో..

**కావలసినవి :** చేపముక్కలు-ఆరు, పసుపు-టీస్పూన్, గసగసాలు-వంద గ్రాములు, పచ్చిమిర్చి-నాలుగు, అల్లం-వెల్లుల్లి పేస్టు - రెండు టేబుల్ స్పూన్లు, కొత్తమీర- చిన్న కట్ట, ఉప్పు-తగినంత, ఆవనూనె-వేయించడానికి సరిపడా.



**తయారీ :** చేప ముక్కలను శుభ్రంగా కడిగి పసుపు, కాస్త ఉప్పు పట్టించి పక్కన పెట్టాలి. గసగసాలు, పచ్చిమిర్చి, అల్లం-వెల్లుల్లి పేస్టు, కొత్తిమీర, కొంచెం ఉప్పు మిక్సీలో వేసి మెత్తని పేస్టులా చేయాలి. ఈ మిశ్రమాన్ని చేప ముక్కలకు పట్టించి గంట సేపు ఫ్రిజ్‌లో పెట్టాలి. ఫ్రిజ్ లోంచి తీసిన వెంటనే వేయిస్తే..ఎక్కువ నూనె పీల్చుకుంటాయి. అరగంటపాటు బైట పెట్టిన తర్వాత కడాయిలో నూనె పోసి వేడిచేయాలి. ముందుగా నూనెను ఎక్కువ మంట మీద వేడిచేయాలి. తర్వాత మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు ముక్కల చొప్పున గోధుమ రంగులోకి మారేంతవరకూ వేయించాలి. వర్షం పడుతున్నప్పుడు వేడి వేడిగా వీటిని తింటేఅ మజానే వేరు.

## కనుల కోసం..

కంటికి దగ్గరగా వున్న వస్తువును ఒకసారి వెంటనే దురాన వున్న వస్తువును దేనినైనా చూడాలి. ఈ విధంగా ఐదుసార్లు చేయాలి కంటిచివర్ల నుంచి ఒకసారి కుడి వైపుకు మరో సారి ఎడమ వైపుకు చూడాలి. ఇలా చూసేటప్పుడు కను గుడ్లను వీలైనంత వరకు కంటి చివరవైపు తేవాలి. ఇలా కనీసం పదిసార్లు చేయాలి. కనురెప్పలను ఐదుసార్లు మూయాలి.

# ఎమోషనల్ ప్యాక్డ్ ట్రైలర్ 'కెసిఆర్'



రాకింగ్ రాకేష్ లీడ్ రోల్లో నటిస్తున్న మూవీ 'కేశవ చంద్ర రమావత్' (కెసిఆర్), గ్రీన్ టీప్రొడక్షన్స్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి గరడవేగ అంజి దర్శకత్వం వహించారు. అన్నన్య కృష్ణన్ కథానాయికగా నటిస్తున్నారు. రాకింగ్ రాకేష్ స్వయంగా నిర్మించిన ఈ చిత్రం లంబాడీ వర్గానికి చెందిన యువకుడి రియల్ లైఫ్ నుంచి స్ఫూర్తి పొందింది. మేకర్స్ సినిమా థియేట్రికల్ ట్రైలర్ను లాంచ్ చేశారు. కేశవ చంద్ర రమావత్, అతని మరదలు మధ్య చిన్ననాటి స్నేహాన్ని ప్రజెంట్ ద్వారా ట్రైలర్ ప్రారంభమైయింది. అదిక్రమంగా ప్రేమగా మారుతుంది. తన షార్ట్ నేమ్ కేసీఆర్ అని సగర్వంగా చెప్పుకునే ఆ యువకుడు కేసీఆర్తో ఎంతో స్ఫూర్తి పొందాడు. అయితే అతను తన చిన్ననాటి నుండి మరదలు మ్యారేజ్ ప్రపోజల్ని రిజెక్ట్ చేస్తాడు. కథ ఇలా సాగుతుండగా, కేసీఆర్ ఒక లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్కు బయలుదేరుతాడు. రాకింగ్ రాకేశ్ మనసుని హత్తుకునే కథను రాసారు. గరడవేగ అంజి దర్శకుడిగా, సినిమాటోగ్రాఫర్గా కట్టిపడేశారు. ఈ కథనం గ్రామీణ తెలంగాణ సారాంశాన్ని, సంస్కృతిని అందంగా చూపించింది. చరణ్ అర్జున్ బ్యాక్ గ్రౌండ్ పవర్ఫుల్ ఎమోషనల్ లేయర్ని యాడ్ చేసింది. బలగం మధు ఎడిటింగ్ బ్రిలియంట్గావుంది. మహేష్ బల్లంట్ ఆర్ట్ డైరెక్టర్ గోరెటి వెంకటన్న, కాసర్ల శ్యామ్లు సాహిత్యం అందించారు. రాకేష్ కేసీఆర్ పాత్రలో లీనమైన హీరో ఆకట్టుకునే పెర్ఫార్మెన్స్ కనబరిచారు. అన్నన్య కృష్ణన్ బ్యూటీఫుల్గా వుంది. తనికెళ్ల భరణి, ధనరాజ్, తాగుబోతు రమేష్, జోర్దార్ సుజాత, లోహిత్ కుమార్, బలగం మైమ్ మధు, రచ్చరవి, కృష్ణ భగవాన్, అంజి, సాయి చరణ్ కిష్టప్ప, జబర్దస్త్ నవీన్, బజర్దస్త్ సన్నీ జబర్దస్త్ రాజు వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించారు. ఈ చిత్రాన్ని త్వరలో థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. టీజర్ లాంచ్ ఈవెంట్లో హీరో రాకింగ్ రాకేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాని మూడు ఫిలిం. ఫెస్టివల్లో ప్రదర్శించాలని నా కోరిక. దానికి మీరందరూ సపోర్ట్ కావాలి. సాయి రాజేశ్ అన్నకు ఎంత థాంక్స్ చెప్పుకున్న తక్కువే. సాయి రాజేష్ అన్నకి ఎప్పటికీ రుణపడి ఉంటాను. నా సక్సెస్ కారణం నా భార్య సుజాత ఈ జర్నీలో చాలా సపోర్ట్ చేశారు. మా సినిమాలో పని చేసిన ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ అందరికీ పేరు పేరున ధన్యవాదాలని అన్నారు.
డైరెక్టర్ అంజి మాట్లాడుతూ, అందరికీ థాంక్యూసోమచ్. రాకేష్ చాలా అద్భుతమైన కథను రాశారు. కథ విన్న వెంటనే ఈ సినిమా చేస్తానని చెప్పాను. సినిమాటోగ్రఫీ, డైరెక్షన్ రెండూ నేనే చేశాను. వండర్ఫుల్ కథ తీసుకువచ్చిన రాకేష్కి థాంక్యూ సోమచ్. యాక్టర్ శివ బాలాజీ మాట్లాడుతూ, జనరల్గా పెళ్లి చేసి చూడు ఇల్లు కట్టి చూడు అంటారు ఈమధ్య సినిమా తీసి చూడని కూడా అంటున్నారు. ఈ మూడు చేశాడు రాకేష్. కంగ్రాజులేషన్స్.

# 'భూల్ భూలయ్యా 3' టైటిల్ ట్రాక్ లాంచ్



హైదరాబాద్ మూడు రోజు నగర పర్యటన ఢిల్లీలో ప్రారంభమైంది. ఆ తర్వాత ఇండోర్, ఇప్పుడు హైదరాబాద్ చేరుకుంది. టీమ్ భూల్ భూలయ్యా 3 మొదట డిఎస్ఆర్ స్కూల్ని సందర్శించారు, ఆపై ఓజి విద్యాబాలన్తో కలిసి కార్తీక్ ఆర్యన్ ఎకెఎ 'రూహ్ బాబ్బా ప్రో కబడ్డీ లీగ్ ప్రారంభ వేడుకల దాకా పాటలని తీసుకెళ్లారు. టైటిల్ ట్రాక్ నిజంగా హైదరాబాద్లో టోన్ను సెట్ చేసింది, ప్రతి ఒక్కరినీ ఆ ట్రాక్ మ్యాజిక్లో ఉంచి, సినిమా విడుదల కోసం మాస్లో ఉత్సాహాన్ని నింపింది. బ్లాక్బస్టర్ భూల్ భూలయ్యా 2 నుండి రూహ్ బాబా పాత్రను కార్తీక్ ఆర్యన్ తిరిగి పోషించడంతో అతను త్రిప్తి దిమ్రీ, ఓజి మంజులిక, విద్యాబాలన్, మధురీదీక్షిత్లతో కలిసి కనిపిస్తాడు! అనీస్ బాజ్మీ దర్శకత్వం వహించారు, భూషణ్కుమార్ ప్రారంభించిన ఈ సినిమా విడుదల బాలీవుడ్ యొక్క ఇష్టమైన హారర్-కామెడీ ఫ్రాంచైజీ యొక్క భూల్ భూలయ్యా 3 యొక్క ట్రైలర్ తుపానులా వచ్చి అత్యధికంగా వీక్షించిన ట్రైలర్గా స్థిరపడగా, టైటిల్ ట్రాక్ విడుదలైనప్పటి నుండి మరోస్థాయిలో ముందుకు దూసుకెళ్తోంది. మిస్టర్ వరల్డ్వైడ్గా పిలువబడే పిట్బుల్, గ్లోబల్ పంజాబీ సంచలనం దిల్జిత్ దోసాంజ్, భూల్ భూలయ్యా సిరీస్ ప్రధానమైన నీరజ్ శ్రీధర్, కార్తిక్ ఆర్యన్ కిల్లర్ హుక్ స్టెప్స్తో విభిన్న సంస్కృతులు, బీట్ కలయికతో టైటిల్టాక్ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరిగింది. టైటిల్ ట్రాక్ యొక్క ఫీవర్ను దేశంలోని వివిధ మూలలకు తీసుకెళ్లి, కార్తిక్ ఆర్యన్ నగర పర్యటనను ప్రారంభించాడు. అది ఇప్పుడు వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సెట్ చేయడబడింది. భయానక వినోదం, నవ్వులతో నిండిన సినిమాతో దీపావళికి సిద్ధంగా వుండండి. మరిన్ని థ్రిల్లింగ్ అప్డేట్ల కోసం చూస్తూ ఉండండి! భూల్ భూలయ్యా3 నవంబర్ 1, 2024న ఈ దీపావళికి గ్రాండ్ రిలీజ్కి సిద్ధమైంది.

# 'మాయాలోకం' ర్యాప్ వీడియో ఆల్బమ్



స్టార్ సినిమాటోగ్రాఫర్ చోటా కె.నాయుడు.. 'మాయాలోకం' ర్యాప్ వీడియో ఆల్బమ్ విడుదల చేసి, ఆల్బమ్ బృందానికి బెస్ట్ విషెస్ తెలిపారు. "మాయాలోకం" విజువల్స్ మెస్మరైజింగ్గా ఉన్నాయని మెచ్చుకున్నారు. 'మిస్టర్ రాకి' పెర్ఫార్మెన్స్ ఓ రేంజ్లో ఉందని కితాబునిచ్చారు. ఈ ఆల్బమ్కు యువ ప్రతిభాశాలి మిస్టర్రాకి లిరిక్స్ అండ్ ర్యాప్ సమకూర్చగా, జె.హెచ్.ఎల్.టి. నిర్మించారు. "మాయాలోకం" ర్యాప్ వీడియో ఆల్బమ్ను లాంచ్ చేసిన చోటా కె.నాయుడుకు ఆల్బమ్ రూపకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. "స్వాతి - విజ్జు ముదిరాజ్"ల కాన్సెప్ట్తో హై స్టాండర్డ్స్తో తెరకెక్కిన ఈ వీడియో ఆల్బమ్కు అసిస్టెంట్ కెమెరామెన్: మాదాసు డేనియల్, హెయిర్ అండ్ మేకప్: బగ్స్ బన్నీ, కాస్ట్యూమ్స్: మిస్టర్ రాకి, పోస్టర్స్:మధుకర్ పడాల, పి.ఆర్.ఓ.:ధీరజ్ -అప్పాజీ, మ్యూజిక్ - మిక్సింగ్ అండ్ మాస్టరింగ్: మార్క్ ప్రశాంత్ మ్యూజికల్, డి.ఓ.పి: ఫల్గుణ బెజవాడ, ఎడిటింగ్ అండ్ డి.ఐ.:శశికుమార్ చిట్లూరి, లిరిక్స్ అండ్ ర్యాప్: మిస్టర్ రాకి, నిర్మాణం: జె.హెచ్.ఎల్.టి., కాన్సెప్ట్: స్వాతి విజ్జు ముదిరాజ్.

# 'జై జై దుర్గమ్మ' ట్రైలర్ రిలీజ్



చిన్న, రమ్య హీరో హీరోయిన్లుగా ఎఎస్ఐ క్రియేషన్స్ పతాకంపై సుభాని దర్శకత్వంలో ఎం. అనిత నిర్మిస్తున్న చిత్రం 'జై జై దుర్గమ్మ'. ఈ చిత్రంలోని ట్రైలర్ని ప్రముఖ నిర్మాత సాయి వెంకట్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఛైర్మన్ ప్రతాని రామ కృష్ణ గౌడ్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ చిత్ర లోగోను ప్రముఖ దర్శకులు వి.సముద్ర చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, 'ఈ మధ్యకాలంలో నేను ఇంత మంచి భారీ గ్రాఫిక్స్ ట్రైలర్ చూడలేదు దేవి, అరుంధతి చిత్రాలు నిర్మాత సాయివెంకట్ మాట్లాడుతూ, 'ఫ్యామిలీతో కలిసి చూసే మంచి చిత్రం ఇది. భారీ గ్రాఫిక్స్తో మీ ముందుకు వస్తున్న ఈ చిత్రం పెద్ద విజయం సాధిస్తుంద్ని అని అన్నారు. దర్శకులు వి.సముద్ర మాట్లాడుతూ, నాడు రోజా చేసిన దుర్గమ్మ చిత్రం గుర్తుకు వస్తుంది. అందరూ చూసి ఆనందించవలసిన చిత్రం ఇది. ట్రైలర్ చాలా బాగుంది. నిర్మాత ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తున్నారు. మంచి విజయం సాధించాల్ని అని అన్నారు. నిర్మాత చిన్ని మాట్లాడుతూ, ఈ సినిమా చాలా మంచి కథ అందించారు. ఈ చిత్రాన్ని ఎక్కడ రాజీ పడకుండా నిర్మించాము. ఫ్యామిలీతో కలిసి ఆనందించవలసిన చిత్రమ్ని అని అన్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాత బి. రాజేశ్వరి మాట్లాడుతూ, ప్రతి ఫ్రేమ్ చాలా బాగుంటుంది. జయ సూర్య చాలా బాగా సంగీతాన్ని అందించారు. టీమ్ అందరికీ మంచి పేరు తీసుకొస్తుంద్ని అని అన్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బి. రాజేశ్వరి, కెమెరామెన్: నందన్ కృష్ణ, సంగీతం: జయసూర్య, ఎడిటర్: శ్రీనుబాబు, ఫైట్స్: కృష్ణం రాజు, ఆర్ట్: వెంకట్, నిర్మాత: ఎం.అనిత, కథ, స్క్రీన్ప్లే, ఎమ్. చిన్న.




# కర్రి బాలాజీ దర్శకత్వంలో 'డర్టీ లవ్'

సమాజంలో పేరుకుపోతున్న డర్టీ లవ్ ముసుగులో ప్రైవేట్ రూముల్లో శంగారంతో, రేవ్ పార్టీల్లో విలాసాలతో, పబ్బుల్లో జల్సాలతో యువత మత్తులో ఎలా తూగుతున్నారో తెలిపే చిత్ర కథతో ఎ2బి ప్రొడక్షన్స్ నిర్మాణ సంస్థ డర్టీ లవ్ చిత్రం రూపొందించనుంది. ఇంతకుముందు అన్ స్టాపబుల్ అనే నాన్ స్టాప్ కామెడీ ఎంటర్టైనర్ తీసిన నిర్మాత రంజిత్ రావు, తన తదుపరి చిత్రాన్ని బ్యాక్ డోర్ అనే సందేశాత్మక చిత్రాన్ని తీసిన దర్శకుడు, నంది అవార్డు గ్రహీత కర్రి బాలాజీ దర్శకత్వంలో డర్టీ లవ్ అనే రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ మొత్తం పూర్తయింది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. ఈ చిత్రానికి కొత్త కథానాయకుడు, నాయికల కోసం అన్వేషిస్తున్నారు. ప్రముఖనటీనటులు, సాంకేతిక నిపుణులతో తెరకెక్కనున్న ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ త్వరలో మొదలవుతుంది.



# 'పొట్టేల్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్



యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, సాహిత్ మోత్ఖూరి, నిసా ఎంటర్టైన్మెంట్స్, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్ పొట్టేల్ ఇంటెన్స్ అండ్ గ్రిప్పింగ్ ట్రైలర్ లాంచ్ చార్ట్ బస్టర్ సాంగ్స్, గ్రిప్పింగ్ టీజర్ ప్రామెసింగ్ ప్రమోషనల్ కంటెంట్తో 'పొట్టేల్' మూవీ స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. యువచంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్రోల్స్లో సాహితీ మోత్ఖూరి దర్శకత్వంలో నిసా ఎంటర్టైన్మెట్స్ పై నిశాంక్రెడ్డి కుడితి, ప్రజ్ఞా సన్నిధి క్రియేషన్స్పై సురేష్కుమార్ సడిగే నిర్మిస్తున్న ఈ చిత్రంలో అజయ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. హీరోయిన్ సంయుక్త ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ను లాంచ్ చేశారు. తెలంగాణ సరిహద్దు దగ్గర హీరో, అతనికూతురు, టీచర్ వచ్చినప్పుడు అతని కాళ్లపై పడి తనకు చదువు చెప్పమని వేడుకునే సన్నివేశంలో ట్రైలర్ ప్రారంభమౌతుంది. ఇంతలో బలివ్వడానికి సిద్ధం చేసిన పొట్టేల్ని ఎవరో దొంగిలిస్తారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు, పటేల్ ఆజయ్ ఆదేశాలతో, హీరో కుటుంబంపై దాడి చేస్తారు. పటేల్, అమ్మాయిని బలి ఇవ్వాలని నిర్ణయించుకుంటాడు. బాధలో ఉన్న హీరో జలపాతం వద్ద నిలబడి ప్రాణ త్యాగానికి ప్రయత్నించడంతో ట్రైలర్ ఆసక్తికరంగా ముగిసింది. గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు, హార్ట్ టచ్చింగ్ ఎమోషన్స్, విద్య యొక్క ప్రాముఖ్యత సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ రివీల్ చేస్తోంది. దర్శకుడు సాహిత్ మోత్ఖూరి ప్రతి పాత్రను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. యువ చంద్ర కృష్ణ తన కూతురి చదువుకోసం ఆరాటపడే తండ్రిగా కనిపించగా, అనన్య నాగళ్ల తన భార్య క్యారెక్టర్లో ఇన్నోసెంట్, నేచురల్గా కనిపించారు. చైల్డ్ ఆర్టిస్ట్ కూడా స్ట్రాంగ్ పెర్ఫార్మెన్స్తో ఆకట్టుకుంది. అజయ్ ఇంటెన్స్ రోల్లో అదరగొట్టడంతో పాటు ఫీమేల్ ఎప్పీరియన్స్లో సర్ప్రైజ్ చేశారు. మోనిష్ భూపతి రాజు కెమెరా పనితనం బ్రిలియంట్గా వుంది. శేఖర్చంద్ర బ్యాక్ గ్రౌండ్ స్కోర్ డ్రామాని ఎలివేట్ చేసింది. పెంచల్ దాస్ వాయిస్ ఎమోషన్స్ మరింతగా యాడ్ చేసింది. ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నతంగా వున్నాయి. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్, నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్. అక్టోబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాపై ట్రైలర్ మరింత అంచనాలను పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. డైరెక్టర్ సాహిత్ ఒక స్టోరీ మీద ఫోర్ ఇయర్స్ వర్క్ చేయడం మామూలు విషయం కాదు. ఇంత అద్భుతంగా క్వాలిటీ స్క్రీన్ మీద తీసుకురావడం చాలా ఆనందంగా వుంది అన్నారు. హీరోయిన్ అనన్య మాట్లాడుతూ, ట్రైలర్లో చూసింది 1% మాత్రమే, సినిమా చూసిన ఆడియన్గా చెప్తున్నాను. ఈ సినిమా ఆడియెన్స్తో ఒక వన్ వీక్ ట్రావెల్ చేస్తూనే ఉంటుంది. అక్టోబర్ 25 రిలీజ్ అవుతుంది. మీరందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరోయిన్ యువచంద్ర మాట్లాడుతూ, అందరికీ నమస్కారం సాహిత్ ట్రైలర్ని అద్భుతంగా కట్ చేశాడు. ట్రైలర్ లాంచ్ చేయడానికి వచ్చిన సంయుక్తకి థాంక్యూ సోమచ్. ఇంత మంచి ఆర్టిస్టులతో కలిసి నటించే అవకాశం రావడం చాలా ఆనందంగా వుంది. అక్టోబర్ 25 మీ అందరితో సినిమా చూడాలని ఎక్సైటింగ్గా ఉందని అన్నారు. డాక్టర్ సాహితీ మోత్ఖూరి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నేను ఏం చెప్ప దలచుకున్నానో ట్రైలర్లో మీ అందరికీ అర్థమై ఉంటుంది. సంయుక్త ట్రైలర్ లాంచ్ ఈ ఇంటికి వచ్చినందుకు చాలా ఆనందంగా వుంది అన్నారు. యాక్టర్ అజయ్ మాట్లాడుతూ, అందరికీ గుడ్ ఈవెనింగ్. విక్రమార్కుడు తర్వాత నాకు గట్టి విలన్ రోల్ పడలేదని నా స్ట్రాంగ్ ఫీలింగ్. ఈ సినిమాలో పార్టయినందుకు చాలా గర్వపడుతున్నాను. ఈ సినిమా చూశాను. అద్భుతంగా ఉండబోతుందని నాకు తెలుసు. మీరు కూడా అలాగే రియాక్ట్ అవుతారని నమ్ముతున్నాను అన్నారు. యాక్టర్ నోయల్ మాట్లాడుతూ, సంయుక్త ద్వారా ట్రైలర్ లాంచ్ అవడం చాలా హ్యాపీగా వుంది. డైరెక్టర్ సాహిత్కి ఎన్నిసార్లు థాంక్స్ చెప్పుకున్న తక్కువే. ఈ సినిమా చేసినందుకు నేను గర్వంగా ఫీల్ అవుతున్నాను. అద్భుతమైన పాత్ర ఇచ్చారు. నిర్మాతలకి థాంక్యూ. నిర్మాత నిశాంక్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీడియాకి థాంక్ యు సోమచ్. టీజర్ ట్రైలర్ అందరూ చూశారు. సినిమా ఎంత బాగుందో రేపొద్దున మీరే చెప్తారు. ఈ సినిమాని ఆడియన్స్ చేతిలో పెడుతున్నాం మీరందరూ ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను. థాంక్యూ సోమచ్.

# 'తల్లి మనసు' టీజర్ విడుదల



'తల్లిని గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రేమమయిగానే కాదు త్యాగమూర్తిగా కూడా ఆమెకు సాటి రారు మరెవ్వరు. అలాంటి ఓ తల్లి మనసు ఎలాంటి భావోద్వేగాలకు గురైంది. అందుకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? అనే అంశాల సమ్మేళనంతో 'తల్లి మనస్సు' చిత్రాన్ని మలిచారు. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వం శాఖలో అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దీని ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా సినీ రంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రమిది. ఇటీవలనే షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. మిగతా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ విషయాన్ని నిర్మాత ముత్యాల అనంత కిషోర్ తెలియజేస్తూ, 'సింగిల్ షెడ్యూల్లో షూటింగ్ పూర్తి చేశాం. సోషల్మీడియాలో టీజర్ విడుదలైంది. అద్భుతమైన స్పందన లభిస్తోంది. అని చెప్పారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, 'మా బ్యానర్లో మంచి కథ, కథనాలతో ఓ చిత్రం చేయాలని సంకల్పించి ఈ చిత్రం చేశాం. నవంబర్లో చిత్రాన్ని విడుదల చేస్తాం్ని అని అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, 'ఓ మధ్యతరగతి తల్లి చుట్టూ తిరిగే కుటుంబ కథ ఇది. ఆమె ఎలాంటి సంఘర్షణలకు గురయ్యింద్ని అనే అంశాలతో ఆద్యంతం ప్రేక్షకులను అలరింపజేసేలా తెరకెక్కిస్తున్నాం్ని అని చెప్పారు. ఈ చిత్రంలోని ఇతర ముఖ్యపాత్రలలో, రఘుబాబు, శుభలేఖ సుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవిప్రసాద్, ఆదర్శ బాలకృష్ణ శాంతకుమార్, గౌతం రాజు, దేవిశ్రీ జబర్దస్త్ ఫణి తదితరులు తారాగణం.
ఈ చిత్రానికి మూల కథ, శరవణన్, కథా విస్తరణ: ముత్యాల సుబ్బయ్య, మరుధూరి రాజా, మాటలు: నివాస్, పాటలు: భువనచంద్ర, సంగీతం: కోటి, డి.ఒపి: ఎన్.సుధాకర్ రెడ్డి, ఎడిటింగ్: నాగిరెడ్డి, ఆర్ట్: వెంకటేశ్వరరావు, సమర్పణ: ముత్యాల సుబ్బయ్య, నిర్మాత: ముత్యాల అనంత కిషోర్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: వి. శ్రీనివాస్ (సిప్పీ).

# కెటిఆర్ ఏకపాత్రాభినయం అట్టర్‌ప్లాప్

## టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** మూసీ నది పునర్జీవనం అంశంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అంతా అత్యస్తుతి పరనిందలాగా ఉందని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ విమర్శించారు. శనివారం గాంధీభవనం మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ వాస్తవాలు వక్రీకరించి అవాస్తవాలు వల్లెవేస్తూ తెలంగాణ సమాజాన్ని తప్పు దోవపట్టిస్తున్నారని ఆరోపించారు. కెటిఆర్ చేస్తున్న ఏకపాత్రాభినయం అట్టర్ ఫ్లాప్ అయిందని తెలిపారు. ఏ ప్రభుత్వమైనా ఏదైనా ప్రాజెక్టును ప్రారంభించే ముందే ప్రాధాన్యాలను తెలియజేస్తే, నిపుణులు విధివిధానాలను పునరావాస ప్యాకేజీలను, బడ్జెట్ అంచనాలను రూపొందించి నివేదిక సమర్పిస్తారు. అప్పుడు ప్రభుత్వం ఆ నివేదికపై పూర్తి స్థాయి సమీక్ష జరిపి పరిపాలన అనుమతులు మంజూరు చేస్తుంది, మాజీ మంత్రి కెటిఆర్‌కు ఈ మాత్రం తెలియదా అని బండి సుధాకర్ ప్రశ్నించారు. మూసీ నది పునర్జీవనంపై సూత్రప్రాయంగా ముఖ్యమంత్రి చెప్పగానే కెటిఆర్ లక్షా 50వేల కోట్లు లూటీ జరిగిందని గోబెల్స్ ప్రచారంకు తెరలేపారని ఆయన దుయ్యబట్టారు. కెటిఆర్ అర్బన్‌శాఖ మంత్రిగా ఉన్నప్పుడే మూసీనదిపై సమీక్ష చేసి ఎస్‌టిపిల బఫర్‌జోన్ ఫిక్స్‌చేసి నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించింది నిజంకాదా అని ఆయన ప్రశ్నించారు. వికారాబాద్ అనంతగిరి కొండల నుంచి నల్లగొండ జిల్లాలో కృష్ణానదిలో కలిసే వరకు దాదాపు 3లక్షల 25వేల ఎకరా లకు సాగునీరు అందించే మూసీనది ప్రక్షాళన చేస్తే భూగర్భ జలాలు కూడా కలుషితం కాకుండా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. మూసీనది ప్రక్షాళనను అవహేళన చేయడం కెటిఆర్ దురహంకారానికి నిదర్శనం అని ఆయన అన్నారు. ప్రజలు కెటిఆర్ తప్పుడు ప్రచారాలను నమ్మరని, సరైన సమయంలో గుణపాఠం బిఆర్ఎస్‌కు ప్రజలు తెలుపుతారని సుధాకర్‌గౌడ్ తెలిపారు.

# ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన దేశం భారత్

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



శనివారం వికారాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,అక్టోబరు 19, ప్రభాతవార్త:** ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన దేశం భారతదేశమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఎపిఎస్ఓ) ప్రథమ మహాసభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతి కోసం ఐక్య రాజ్య సమితి పిలుపు మేరకు జరుగుతున్న ఈ సమావేశాలు మన జిల్లాలో జరగడం చాలా సంతోషకరమన్నారు. బుద్ధుడు, మహాత్మాగాంధీల శాంతి సందేశం ప్రపంచానికి మార్గదర్శకమని ఆయన తెలిపారు. వేల సంవత్సరాల క్రితమే శాంతి సందేశాన్ని తీసుకుని బౌద్ధ మతం, ఇతర దేశాలలో ఆదరణ పొందిందని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ అహింస అనే ఆయుధంతో పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాదించారని గుర్తు చేశారు. మొదటి నుంచి మనది పరమత సహనం కలదేశమని పేర్కొన్నారు. గతంలో యుద్ధాలు సామ్రాజ్యవాదం, రాజ్య విస్తరణ, ఆధిపత్యం కోసం జరిగేవని, నేడు మతం పేరుతో, వ్యాపార అవకాశాల కోసం యుద్ధాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో శాంతి స్థాపన కోసం కృషి చేస్తున్న ఏఐపీఎస్ఓ సంస్థ ను అభినందిస్తున్నా ని తెలిపారు. ప్రపంచ శాంతి ఉద్యమంలో తాను భాగస్వామిగా ఉంటానని,సభ్యత్వం తీసుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల ఏఐపీఎస్ఓ జాతీయ నాయకులు కె.యాదవ రెడ్డి, నేషనల్ ప్రిసిడీయం మెంబర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, రాష్ట్ర కోఆర్డినేటింగ్ జనరల్‌సెక్రటరీ కెవిఎల్, జి రఘు పాల్, ప్రొఫెసర్ సమత తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల అభివృద్ధికి కృషి చేస్తా: స్పీకర్

**చేవెళ్ల అక్టోబరు19,ప్రభాతవార్త:** చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో కెజిఆర్ గార్డెన్‌లో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలందరికీ తప్పకుండా న్యాయం జరుగుతుందని పెంటయ్య గౌడ్‌ని అభినందిస్తూ తెలిపారు. హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్నటువంటి చేవెళ్లను అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే యాదయ్య నేను ఇద్దరం కలిసి మార్కెట్ విషయంలో మంత్రివర్యులకి తెలియజేసి స్థానికంగా ఉన్న మార్కెట్‌ను అభివృద్ధి పరిచే విధంగా కృషి చేస్తానని అన్నారు. చేవెళ్ల ప్రాంతంలో కూరగాయలు ఎక్కువగా పండుతాయని ఈ ప్రాంతానికి కావాల్సిన మార్కెట్ యార్డుకు సంబంధించిన కోల్డ్ స్టోరేజ్‌కి ప్రపోజల్ పంపిస్తే దాని గురించి వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి కృషి చేస్తామని తెలిపారు.

# కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలి

## ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** గత ఏడాది రెగ్యులరైజ్ చేయగా మరికొంత మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు వివిధ కారణాలతో రెగ్యులరైజ్ చేయలేదని, కాబట్టి వారిని రెగ్యులరైజ్ చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కాలేజీల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారిలో కొంతమంది అర్హతలున్నప్పటికీ ఎన్నికల కోడ్ మరియు వివిధ కారణాలతో రెగ్యులరైజ్ చేయలేదన్నారు. వారు మానసిక క్షోభకు గురవుతున్నారని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారిని రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ఏడాది కొంతమంది కాంట్రాక్ట్ లెక్చరర్లను జీవో నంబర్ 16 ద్వారా ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిందని తమ్మినేని గుర్తుచేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఒకేషనల్ వృత్తి విద్యకోర్సుల్లో లెక్చరర్లుగా పనిచేస్తున్న 410 మందిని జనరల్ విభాగంలో 23 మందిని ఉర్దూ మీడియం లాంగ్వేజ్ సమస్య ఉన్న 13 మందిని, ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో నెట్, స్లెట్, పీహెచ్‌డీ అదనపు అర్హతలున్న 150 మందిని, 2014 జూన్ 2 తరువాత అర్హతలున్న 24 మందిని, 2024 జూన్ 2 తరువాత అదనపు అర్హతలు సాధించిన 11మందిని రెగ్యులరైజ్ చేయలేదని తమ్మినేని వీరభద్రం తెలిపారు. వారితోపాటు కాంట్రాక్ట్ లెక్చరర్లుగా నియామకం సమయంలో సరైన అర్హతలున్నప్పటికీ ప్రస్తుతం అదనపు అర్హతల కోసం మరో 515 మందిని కూడా రెగ్యులరైజ్ చేయలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న లెక్చరర్స్‌ను రెగ్యులరైజ్ చేయాలని తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భారత ప్రజాస్వామ్యమంటే ప్రపంచ దేశాలకు గౌరవం: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



శనివారం ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ 15వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (పంజగుట్ట),అక్టోబరు19 ప్రభాతవార్త:** భారతదేశ ప్రజాస్వా మ్యమంటే ప్రపంచదేశాలు ఎంతో గొప్పగా చెప్పుకుంటాయని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యానించారు. శనివారం ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వర్యభవన్‌లో ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వారి 15 వ వ్యవస్థాపక దినోత్సవ ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్కరికీ అన్నిరకాలుగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలుంటాయని, ప్రతి రంగంలోను పౌరులు ముఖ్యంగా యువత దూసుకు పోతున్నారని, ఇది శుభపరిణామమన్నారు. ప్రధాని నరేంద్రమోడి దేశ ప్రతిష్టను ప్రపంచదేశాలలో ఇనుమడింప చేస్తున్నారని, సబ్‌కా వికాస్ నినాదంతో ముందుకుపోతున్నారని ఆయన వివరించారు. లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ నిరంతరం లక్ష్యం దిశగా ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ముందుకు పోతుందన్నారు. చిత్తశుద్ధి, దీర్ఘకాల ధృక్పధం, రాజీలేని పోరాటం, వాస్తవాల ఆధారంగా విషయాల పరిశోధన, సమగ్రంగా అధ్యయనం చేసి పౌరసమాజం ఏవిధంగా మంచి మార్పుకు దోహదం చేయగలదని లోతుగా ఆలోచించి అందుకు తగ్గట్టుగా వీరు కృషి చేశారని వ్యాఖ్యానించారు. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు యం, పద్మనాభరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల ఆదాయపున్ను ప్రభుత్వం భరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. తాము కట్టిన పన్నులు ఈ విధంగా పాలకులు అనుభ విస్తున్నారనే విషయం ప్రజలకు కూడా తెలియ డంలేదన్నారు.

సమా వేశంలో రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఆంజనేయరెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకుమూరి మురళి, సోమ శ్రీనివాసరెడ్డి తదితరులు ప్రసంగించారు.

# యువతి గొంతు కోసిన ప్రేమోన్మాది

## పోలీసుల అదుపులో నిందితుడు

**హైదరాబాద్ (సంజీవ్‌రెడ్డినగర్), అక్టోబరు 19, ప్రభాతవార్త:** నడిరోడ్డుపై ఓ ప్రేమోన్మాది యువతిపై బ్లేడ్‌తో దాడికి పాల్పడిన సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాళహస్తి సమీపంలోని చోడవరానికి చెందిన మధుసూదన్‌రెడ్డి (22), అదే ప్రాంతానికి చెందిన యువతి (21) నెల్లూరు జిల్లాలోని ఓ కళాశాలలో ఇటీవల ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఒకే కళాశాల అయినా వేరు వేరు విభాగాల్లో చదువుకున్నారు. వీరు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమై ప్రేమలో పడ్డారు. తర్వాత అమీర్‌పేట సత్యం థియేటర్ సమీపంలో ఓ సంస్థలో ఐటీ కోర్సులో శిక్షణ తీసుకుంటూ ఎస్ఆర్‌నగర్‌లో వేర్వేరు హాస్టళ్లలో నివాసం ఉంటున్నారు. కాగా ఇటీవల మద్యం, ఇతర వ్యసనాలకు బానిసైన మధుసూదన్‌రెడ్డిని యువతి దూరం పెడుతుండడంతో అతడు కోపం పెంచుకున్నాడు. గురువారం సాయంత్రం మధుసూదన్‌రెడ్డి ఎస్ఆర్‌నగర్ పోలీసు స్టేషన్‌కు సమీపంలో నిలబడి ఉన్న ఆ యువతిపై బ్లేడ్‌తో దాడి చేశాడు. ఈ ఘటనలో ఆమె మెడకు గాయమైంది. అప్పుడే అటుగా వెళ్తున్న పోలీస్ పెట్రోలింగ్ సిబ్బంది నిందితుడిని పట్టుకున్నారు. బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్ఆర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఓ.యు ప్రతిష్టను మరింత ఇనుమడిస్తా

## విసి ప్రొ.కుమార్ మొలుగారం


శనివారం విసిగా బాధ్యతలను స్వీక రిస్తున్న ప్రొ.కుమార్ మొలుగారం

**హైదరాబాద్ (తార్నాక),అక్టోబరు 19 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా కుమార్ మొలుగారం శనివారం భాధ్యతలను స్వీకరించారు. 107 ఏళ్ల ఓ.యూ వీసీగా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టు విక్రమార్కకు కృతజ్ఞతలన్నారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి అభినందనలు తెలిపిన ఓ.యూ అధ్యాపకులకు, బోదనేతర సిబ్బంది, విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులున్న ఓ.యూ ఖ్యాతిని నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నాణ్యమైన విధ్య, పరిశోధనలకు ప్రాధాన్యతే తన ముందున్న కర్తవ్యమని, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సమస్యలను అదిగమిస్తూ ఓ.యూ ఔనత్యాన్ని నిలబెడతానన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలకు అను గుణంగా విద్యారంగంలో చేపట్టాల్సిన చర్యలపై దృష్టి సారిస్తామని చెప్పారు. న్యాక్ గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయడం తక్షణ కర్తవ్యం అన్నారు. నాణ్యమైన పరిశోధనలతో నూతన ఆవిష్కరణల దిశగా ఓ.యూను తీసుకెళతానన్నారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, ప్రొ.రెడ్యా నాయక్, ఆయా కళాశాల ప్రిన్సిపల్స్, డీన్లు డైరెక్టర్లు,అధ్యాపకులు ఉద్యోగ సంఘాల నాయ కులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు పెంచాలి:ఆర్. కృష్ణయ్య

## సంక్షేమ భవన్‌ను ముట్టడించిన విద్యార్థులు, తీవ్ర ఉద్రిక్తత, తోపులాట


శనివారం మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ ముందు ధర్నా చేస్తున్న బీసీ సంఘం నాయకులు

**హైదరాబాద్ (మెహిదీపట్నం), అక్టోబరు 19, ప్రభాతవార్త :** పెరిగిన ధరల ప్రకారం గురుకుల పాఠశాల, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని మాజీ రాజ్యసభ సభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్య క్షులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. గత 6 సంవత్సరాల క్రితం నిర్ణయించిన ధరలనే నేటికి అమలు చేయడంతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 8 లక్షల మంది కాలేజీ, పాఠశాలలు, గురుకుల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని కోరుతూ శనివారం మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ ముందు బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామక్రిష్ణ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావడంతో సంక్షేమ భవన్ పరిసరాలన్ని విద్యార్థుల నినాదాలతో దద్దరిల్లాయి. కార్యక్రమంలో ఆర్.కృష్ణయ్య పాల్గొని మాట్లా డుతూ రాష్ట్రంలో 8 లక్షల మంది విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బి.సి హాస్టల్‌లలో విద్యనభ్యసిస్తున్నారని, వారికి ప్రభుత్వం సంవత్సరానికి 5500 రూపాయలు మాత్రమే ఇస్తుందని, అవి ఎటూ సరిపోవడం లేదన్నారు. పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలను పెంచాలని అనేక మార్లు ధర్నా కార్యక్రమాలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెంచుతారు కానీ, విద్యార్థుల మెస్ చార్జీలు పెంచరా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో 4వేల కోట్ల ఫీజు బకాయిలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ లో విద్యార్థుల మెస్ చార్జీల కోసం రూ.20 వేలు ఇస్తున్నారని గుర్తు చేశారు. ధర్నాలో బి.సి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ క్రిష్ణ, నాయకులు నీల వెంకటేష్, నంద గోపాల్, రాజేందర్, రఘుపతి, అనంతయ్య, ఉదయ్‌నేత, మహేష్, శివ, రవికుమార్ బలరామ్‌లతో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమష్టిగా వ్యవసాయ వర్సిటీ అభివృద్ధికి కృషి: జానయ్య


శనివారం ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

**అత్తాపూరు అక్టోబరు19,ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన ఉప కులపతిగా నియమితులైన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలోని ఉపకులపతి ఛాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఇన్‌చార్జ్ ఉపకుల పతి, రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ ఎం.రఘునందన రావు (ఐఎఎస్) నుంచి జానయ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విశ్వవిద్యాలయం అధికారులతో సమావేశమయ్యారు. ఇన్నాళ్లు ఇన్‌చార్జ్ ఉపకులపతిగా విశ్వవిద్యాలయ పనితీరు మెరుగుపర్చటానికి సాధ్యమైనంత కృషి చేస్తానని రఘునందనరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ రంగం అత్యంత ప్రాధాన్యత రంగం అని ఆయన వివరించారు. రైతాంగం, వ్యవసాయరంగ సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటున్నదని విశ్వవిద్యాలయం ప్రభుత్వ లక్ష్యాలకి అనుగుణంగా పనిచేయాలన్నారు. అధునాతన టెక్నాలజీలని, డిజిటల్ విధానాలని అందిపుచ్చు కోవాలని రఘునందన రావు సూచించారు. జాతీయ, అంతర్జాతీయసంస్థల్లో, వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనూ ఇప్పటికి 15హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించానని ఉపకులపతి జానయ్య తెలిపారు. తాను ప్రతి హోదాను అధికారంలా కాకుండా బాధ్యతగా భావిస్తానని వివరించారు. సమిష్టి కృషితో విశ్వవిద్యాలయాన్ని అగ్ర స్థానానికి తీసుకెళ్లదామని జానయ్య పిలుపునిచ్చారు. బోధన, భోదనేతర సిబ్బంది, ఉపకులపతి జానయ్యని కలిసి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.

# జెఎన్ఏఎఫ్ఏయుకి భూకేటాయింపుపై వర్సిటీ ఉద్యోగుల సమ్మె

## సమ్మె నోటీసుని రిజిస్ట్రార్‌కి ఇచ్చిన జెఏసి నేతలు

## 21 నుంచి నిరసన కార్యక్రమాలు ప్రారంభం

## నవంబర్ 11 నుంచి నిరవధిక నిరాహార దీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి చెందిన భూములను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీకి కేటాయించడంపై యూనివర్సిటీకి చెందిన బోధన, బోధనేతర సిబ్బంది భగ్గుమంటున్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీకి 10 ఎకరాల ఓపెన్ యూనివర్సిటీ స్థలాన్ని కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వర్సిటీకి చెందిన ఉద్యోగులు, సిబ్బంది సమ్మె చేయాలని జేఏసీ నేతలు నిర్ణయించారు. అందులో భాగంగా సమ్మె నోటీసును యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కి శనివారం జేఏసీ నేతలు అందజేసినట్టు జేఏసీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ పల్లవీ కాబ్డే, సెక్రటరీ జనరల్ మహేష్ గౌడ్ తెలిపారు. సమ్మెలో భాగంగా నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను సమ్మె నోటీసులో రిజిస్ట్రార్‌కి వివరించినట్టు తెలిపారు. శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో యూనివర్సిటీ పరిపాలన భవనం, అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపినట్టు చెప్పారు. 21 నుంచి నిరసన కార్యక్రమాలను కొనసాగించనున్నట్టు చెప్పారు. 21న నల్లబ్యాడ్జిలతో నిరసన, 24 నుంచి 26 వరకు భోజన విరామ సమయంలో లంచ్‌అవర్ నిరసన కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ నెల 28న పెన్‌డౌన్ చేయాలని, నవంబర్ 1న ర్యాలీ నిర్వహించాలని, నవంబర్ 2న మీడియా సమావేశం ఏర్పాటు చేసి తమ నిరసనను కొనసాగిస్తున్నట్టు మరోసారి ప్రకటించాలని నిర్ణయించారు. నవంబర్ 4న యూనివర్సిటీ మెయిన్‌గేట్ దగ్గర ధర్నా చేపట్టాలని, 5న ర్యాలీలు, 6న వంటా వార్పును చేయాలని, నవంబర్ 7న రాస్తారోకో చేయాలని, 8న భిక్షాటన చేయాలని, నవంబర్ 9న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వాలని, ఇక నవంబర్ 11 నుంచి నిరవధిక నిరాహారాదీక్షను చేపట్టాలని నిర్ణయించినట్టు వారు తెలిపారు.

# ఇక్రిశాట్ డైరక్టర్ జనరల్‌గా హిమాన్షు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** అంతర్జాతీయ పంటల పరిశోధన సంస్థ సెమీ ఎరిడ్ ట్రాపిక్స్ (ఇక్రిశాట్) డైరక్టర్ జనరల్‌గా డాక్టర్ హిమాన్షు పాఠక్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) డైరక్టర్ జనరల్‌గా పనిచేస్తున్నారు. ఇక్రిశాట్ ఆవిర్భావం తర్వాత డైరక్టర్ జనరల్‌గా నియమితులైన తొలి భారతీయుడిగా హిమాన్షు చరిత్ర సృష్టించారు. దేశంలోని పలు ఐసీఎఆర్ సంస్థల్లో వివిధ హోదాలోలన పనిచేశారు. 1994లో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ యంగ్ సైంటిస్ట్ అవార్డును తెలుచుకున్నారు. 1998లో ఇండియన్ సొసైటీ ఆఫ్ సాయిల్ సైన్స్ గోల్డెన్ జూబ్లీ మెమోరేషన్ యంగ్ సైంటిస్ట్ అవార్డు సైతం ఆయన్ను వరించింది. 2001లో ఐఆర్ఆర్ఐ అత్యుత్తమ అడ్మినిస్ట్రేషన్ సపోర్టు అవార్డు, 2007ల ఐఎస్‌సిఎ ప్రెసిడెంట్, అగ్రికల్చర్ అండన ఫారెస్ట్రీ సైన్సెస్ విభాగంలో అవార్డులను కైవసం చేసుకున్నారు. భారత్ వ్యవసాయ పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీ నుండి సాయిల్ సైన్స్, అగ్రికల్చరల్ కెమిస్ట్రీలో, న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నుండి సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీలో ఎంఎస్సీ పూర్తి చేశారు. వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి వ్యవసాయంలో బిఎస్సీ పూర్తి చేశారు.


శనివారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

# రాజ్యాంగ, రిజర్వేషన్ల స్ఫూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు

## జీవో 29తో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు అన్యాయం

## నిరుద్యోగులు, విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్న సీఎం: మాజీ మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయకుండా జీవో 29 తీసుకవచ్చి రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యా లయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ నిరుద్యోగల సంక్షేమానికి జీవో 55 అమలు చేస్తే ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి జీవో 55 రద్దు చేసి రిజర్వేషన్లను తప్పుదారి పట్టిస్తూ కొత్తగా 29 జీవో తెచ్చారని మండిపడ్డారు. జీవో 29తో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాహుల్‌గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగు తుంటే, రాజ్యాంగంలో దళిత,బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన హక్కులను కాపాడేలా మంత్రులు, ఎమ్మెల్యేలు కృషి చేయాలన్నారు.

ఎన్నికల సమయంలో అశోకన్‌నగర్‌లో నిరుద్యోగులు, విద్యార్థుల వద్దకు వెళ్లి లేనిపోని హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన సిఎం రేవంత్‌రెడ్డి దమ్ముంటే ఇప్పుడు సెక్యూరిటీ లేకుండా

ఆశోక్‌నగర్ వచ్చి విద్యార్థులతో మాట్లాడాలని సవాల్ విసిరారు. సమావేశంలో పార్టీ నాయకులు ఫారూఖ్‌హుస్సేన్ గుండు భూపేష్, రాజనర్సు, సాయిరాం, రాధాకృష్ణ శర్మ, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మాన్‌నగర్‌లో జంట రిజర్వాయర్ల ట్రయల్ రన్

## హాజరైన ఎండి అశోక్‌రెడ్డి, 1.27లక్షల మందికి లబ్ధి

## నవంబరు మొదటి వారంలోగా ప్రారంభం చేయాలని ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో విస్తరించిన గ్రామాలు, కాలనీలు, గెటెడ్ కమ్యునిటీలకు తాగునీటి సరఫరా చేసేందుకు జలమండలి చేపట్టిన ప్రాజెక్టు రెండోదశ, ప్యాకేజీ 2లో ఉన్న పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఉస్మాన్‌నగర్‌లో నిర్మిస్తున్న4.2 ఎంఎల్ సామర్థ్యం ఉన్న జంట రిజర్వాయర్ల ట్రయల్ రన్‌ను ఎండి అశోక్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లా డుతూ పటాన్‌చెరువు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలో తాగునీటిని ఈ రెండు రిజర్వాయర్ల నుంచి సరఫరా చేస్తామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్ పూర్తయి, రిజర్వాయర్ల నిర్మాణం దాదాపు చివరి దశకు చేరుకుందన్నారు. ఇప్పటికే 2ఎంఎల్ రిజార్వయర్ ఇన్‌లెట్, అవుట్‌లెట్ నిర్మాణం పూర్తికావడంతో ప్రయోగాత్మకంగా ట్రయల్ రన్ నిర్వహించామన్నారు. మిగిలిన ఎలక్ట్రికల్ పనులు, క్లోరిన్ రూం, 4ఎంఎల్ రిజర్వాయర్‌కు సంబంధించిన పెండింగ్ పనులు పూర్తిచేసి నవంబరు మొదటి వారంలోగా ప్రారంభానికి సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.30కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఈ రెండు రిజర్వాయర్లు అందుబాటులో వస్తే దాదాపు లక్షల మంది జనాభాకు శుద్ధి చేసిన తాగునీరు లభిస్తుందన్నారు.120 కనెక్షన్‌లు రానున్నట్లు, అందు కోసం ఇప్పటికే 22కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ లైన్లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తెల్లాపూర్‌లో ఎస్‌టిపి నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. తెల్లాపూర్‌లోని మేళ్ల చెరువు, వనం చెరువు పరివాహక ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా పరిస్థితులను వారికి వివరించడంతో స్థానిక ప్రజలు సూత్రప్రాయంగా అంగీకరించి,ఎస్‌టిపి నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు. నల్లగండ్లలో నిర్మిస్తున్న ఏడు ఎమ్మెల్డీ సామర్థ్యంఉన్న ఎస్‌టిపిని సైతం సందర్శించారు.

# చిరుధాన్యాలకు సబ్సిడీ, ప్రోత్సాహం: వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రం లో చిరుధాన్యాల సాగుకు తమ ప్రభుత్వం సబ్సిడీలు, ప్రోత్సాహకాలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఇప్పటికే ప్రైవేటు సంస్థలను మిల్లెట్ ఆధారిత ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పడలో ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన అంతర్జాతీయ చిరుధాన్యాల సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో ఒక్కో వ్యక్తి రోజుకు సగటున కేవలం 20 గ్రాముల చిరుధాన్యాలను మాత్రమే వినియోగిస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రోజువారీ ఆహారంలో మళ్లీ చిరుధన్యాలను తీసుకురావడానికి మన వంతు ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. చిరుధాన్యాలు కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదని, వ్యవసాయ ప్రాధాన్యతను కూడా కలిగిఉందని వెల్లడించారు. మిగిలిన వాటి కంటే చిరుధాన్యాలు 70 శాతం తక్కువ నీటిని వినియోగించుకుంటాయన్నారు. అంతేకాకుండా వీటికి రసాయన ఎరువులు, పురుగు మందులు తక్కువ పరిమాణంలో వాడితే సరిపోతుందని, మంచి దిగుబడిని కూడా సాధించవచ్చని చెప్పారు. ముఖ్యంగా వర్షాభావం, అనిశ్చిత వాతావరణ పరిస్థితులు కలిగిన ప్రాంతాల్లో చిరుధాన్యాలను సులువుగా సాగ చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

# మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు

**హైదరాబాద్,అక్టోబరు19,ప్రభాతవార్త:** ప్రస్తుత మార్కెటింగ్ సీజనులో మొక్కజొన్న కొనుగోలుకు 1,800కోట్ల రూపాయలు అవసరం ఉంటాయని రాష్ట్ర సర్కార్‌కు మార్క్‌ఫెడ్ ప్రతిపాదనలు పంపించింది. ఈ సీజనులో రాష్ట్రంలో 5.47లక్షల ఎకరాల్లో మొక్కజొనసాగు చేయగా, తద్వారా 9.63 టన్నులు దిగుబడి వస్తుందని అంచనా. రాష్ట్రంలో 102 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా 7.22 లక్షల టన్నుల మొక్కజొన్న వస్తుందని మార్క్‌ఫెడ్ ప్రతిపాదనల్లో పేర్కొంది. కాగా క్వింటాలుకు 2,225 రూపాయల మేర మద్దతు ధరను కేంద్రం ప్రకటించింది. మార్కెట్‌లోకి వచ్చే మొక్కజొన్నలో 50 వేల టన్నులు కొనుగోలు చేసేందుకు నాఫెడ్ ముందుకొచ్చింది. ఇక శనివారం నుండే రాష్ట్రంలోని జగిత్యాలలో 9 కేంద్రాలు, నిర్మల్‌లో 2, ఆదిలాబాద్‌లో 1 కలిపి తొలివిడత 12 చోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెఫెడ్ అధికారులు తెలిపారు.




## వరల్డ్ బ్యాడ్మింటన్‌లో సింధు ఓటమి

**ఢిల్లీ:** డెన్మార్క్ ఓపెన్ ఒరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్ కథ ముగిసింది. బరిలో మిగిలిన స్టార్ ప్లేయర్ పీవీ సింధు క్వార్టర్ ఫైనల్ అడ్డంకిని అధిగమించ లేకపోయింది. ఒడెన్స్‌లో జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 18వ ర్యాంకర్ సింధు 13-21, 21-16, 9-21తో ప్రపంచ 8వ ర్యాంకర్, పారిస్ ఒలిపింక్స్ కాంస్య పతక విజేత, ఇండనేషియాకు చెందిన గ్రెగోరియా మరిస్కా టున్‌జుంగ్ చేతిలో ఓడిపోయింది. 57 నిముషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు తొలి గేమ్‌ను కోల్పోయినా వెంటనే తేరుకొని రెండో గేమ్‌ను దక్కించుకుంది. అయితే నిర్ణయాత్మక మూడో గేమ్‌లో గ్రెగోరియా ధాటికి సింధు చేతులెత్తేసింది. గతంలో గ్రెగోరియాపై 10 సార్లు గెలిచిన సింధు మూడుసార్లు ఓటమిని మూడగట్టుకుంది. క్వార్టర్ ఫైనల్లో ఓడిన సింధుకు 4,675 డాలర్లు (3 లక్షల 92 వేల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 6,050 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

## పవర్‌లిఫ్టింగ్‌లో భారత్‌కు కాంస్యం



**ఢిల్లీ:** గోవా వేదికగా జరుగుతున్న ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో తెలంగాణకు పతకం లభించింది. ఈ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ లిఫ్టర్ తేజావత్ సుకన్యా భాయ్ కాంస్య పతకంతో మెరిసింది. మహిళల 76 కిలోల విభాగం ఫైనల్స్‌లో సుకన్య 100 కిలోలు ఎత్తి మూడో స్థానంలో నిలిచింది. ఇదే కేటగిరీలో మహారాష్ట్రకు చెందిన సేజల్ మోనికర్, కర్నాటకకు చెందిన వెనిజుల అన్నె వరుసగా స్వర్ణ, రజత పకాలు కైవసం చేసుకున్నారు.

## మాస్టర్స్ కప్ ఛాంపియన్‌గా అర్జున్



**ఢిల్లీ:** ఆద్యాంతం అద్భుతంగా ఆడిన భారత్ నంబర్ వన్, తెలంగాణ గ్రాండ్ మాస్టర్ అర్జున్ డబ్ల్యూ ఆర్ చెస్ మాస్టర్స్ కప్ టోర్నీలో ఛాంపియన్‌గా అవతరించాడు. 16 మంది క్రీడాకారుల మధ్య నాకౌట్ పద్ధతిలో ఈ టోర్నీ జరిగింది. ఫైనల్లో అర్జున్ అర్మగెడాన్ గేమ్‌లో ఫ్రాన్స్ గ్రాండ్ మాస్టర్ మాక్సిమి లాషక్రీర్ లగ్రేవ్‌పై విజయం సాధించాడు. అంతకు ముందు వీరిద్దరి మధ్య జరిగిన రెండు గేమ్‌లు డ్రాగా ముగిశాయి. తొలి గేమ్ 30 ఎత్తుల్లో, రెండో గేమ్ 38 ఎత్తుల్లో డ్రా అయ్యాయి. దాంతో విజేతను నిర్ణయించేందుకు అర్మగెడాన్ గేమ్‌ను నిర్వహించారు. ఈ టోర్నీ నిబంధనల ప్రకారం అర్మగెడాన్ గేమ్‌లో తెల్ల పావులతో ఆడే ప్లేయర్‌కు 10 నిముషాలు, నల్ల పావులతో ఆడే ప్లేయర్‌కు 6 నిముషాలు కేటాయిస్తారు. తెల్ల పావులతో ఆడే ప్లేయర్ కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంటుంది. నల్ల పావులతో ఆడే ప్లేయర్ కనీసం డ్రా చేసుకున్నా విజేతగా ప్రకటిస్తారు. అర్మగెడాన్ గేమ్‌లో లగ్రేవ్ తెల్ల పావులతో, అర్జున్ నల్ల పావులతో ఆడారు. అయితే అర్జున్ ఈ గేమ్‌ను డ్రా చేసుకోకుండా 69 ఎత్తుల్లో లగ్రేవ్‌ను ఓడించాడు. కాగా సెమీ ఫైనల్లో అర్జున్ 1.5-0.5తో భారత్‌కే చెందిన ప్రజ్ఞానందపై, క్వార్టర్ ఫైనల్లో 1.5-0.5తో విదిత్ సంతోష్ గుజరాతిపై గెలిచాడు. విజేతగా నిలిచిన అర్జున్ 20 వేల యూరోలు (భారత్ కరెన్సీలో 18 లక్షల 25 వేల రూపాయలు) ప్రైజ్ మనీగా లభించాయి. ఈ టోర్నీలో చేసిన ప్రదర్శన ద్వారా అర్జున్ ఎలో రేటింగ్ 2796 పాయింట్లకు చేరుకుంది.

# ఒక్క మ్యాచ్‌తో కెరీర్ ఫినిష్

### టి20 తర్వాత క్రికెట్‌కు గుడ్ బై

### ప్లేయర్ల అంచనాలన్నీ తలకిందులు



**ఢిల్లీ:** ప్రస్తుతం టీ20 క్రికెట్‌కు ఎక్కువ మక్కువ ఉంది. ప్రధానంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుండి పలువురు ప్లేయర్లు టీమ్ ఇండియాలోకి అడుగుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది క్రికెటర్లు ఐపీఎల్‌లో రాణించి భారత్ జట్టులో మంచి అవకాశాలు కూడా పొందారు. అయితే ఒక్కోసారి టీ20 క్రికెట్‌లో ఒక్క మ్యాచ్‌తోనూ అంచనాలు తలకిందులు అవుతాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్, డొమెస్టిక్ క్రికెట్‌లో అదరగొట్టి అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన కొందరు కేవలం ఒక్క మ్యాచ్‌కే పరిమితమయ్యారు. మళ్లీ టీమిండియా తరపున టీ20 కోసం ఆడే అవకాశం రాలేదు. అటువంటి వారిలో స్వింగ్ బౌలర్ సందీప్ వారియర్ ఒకే అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడాడు. 2021లో లంకపై టీ20లో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో అతడు 3 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఆ తర్వాత అతడికి మళ్లీ అవకాశం రాలేదు. అలాగే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో లెగ్ స్పిన్నర్ కరణ్ శర్మ అద్భుతంగా రాణించాడు. భారీ అంచనాలతో 2014లో ఇంగ్లండ్‌పై టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం 28 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ తీశాడు. అతడి నైపుణ్యాలు ప్రదర్శించడానికి టీమిండియాలో మరో అవకాశమే లభించ లేదు. ఇక పేస్ బౌలర్ రిషి ధావన్ డొమెస్టిక్ క్రికెట్ ద్వారా వెలుగులోకి వచ్చాడు. భారీ అంచనాలతో టీ20లో అరంగేట్రం చేశాడు. అవకాశం లభించడంతో 2016లో జింబాబ్వేపై ఏకైక మ్యాచ్ ఆడాడు. ఇందులో 4 ఓవర్లలో 42 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టాడు. రెడ్ ఆర్మ్ లెగ్ బ్రేక్ బౌలర్ మయాంక్ మార్కండే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అద్భుత ప్రదర్శనలతో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించడంతో 2019లో ఆస్ట్రేలియాపై అంతర్జాయతీ టీ20ల్లో అడుగు పెట్టాడు. ఇందులో 4 ఓవర్లలో 31 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోవడంతో మరో అవకాశం దక్క లేదు. కాగా స్టార్ బ్యాటర్ సుబ్రహ్మణ్యం బద్రీనాద్ టీ20ఐ అరగేట్రం చేసే సమయానికి డొమెస్టిక్ క్రికెట్‌లో సీనియర్ ప్లేయర్‌గా ఉన్నాడు. 2011లోనే వెస్టిండీస్‌పై టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో 37 బంతుల్లో 43 పరుగులు చేశాడు. యువ ప్లేయర్లకు ఎక్కువ అవకాశాలు లభించే టీ20లో బద్రీనాథ్ ఒకే మ్యాచ్‌కి పరిమితం కావాల్సి వచ్చింది.



## టెస్ట్ సిరీస్‌లో ముగిసిన భారత్ ఇన్నింగ్స్

### 106 పరుగుల ఆధిక్యంతో ఆలౌట్

### న్యూజిలాండ్ చివరి ఇన్నింగ్స్‌లో తేలనున్న ఫలితం



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత ఇన్నింగ్స్ ముగిసింది. తొలి టెస్టులో టీమిండియా కష్టాల్లో కూరుకుపోయింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటరులన విజృంభించినా వారి పోరాటం సరిపోయేలా కనిపించడం లేదు. భారతమంతా ఇప్పుడు బౌలర్లపైనే ఉంది. ఏదైనా అద్భుతం జరిగితేనే టీమిండియా ఈ మ్యాచ్ గెలుస్తుంది. లేదంటే రోహిత్ సేన వరుస విజయాలకు బ్రేక్ పడుతుంది. బెంగుళూరు చిన్న స్వామి స్టేడియంలో నాలుగో రోజు శనివారం నాటి మ్యాచ్‌లో భారత్ 462 పరుగులు చేసి ఆలౌట్ అయింది. భారత్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ 150 పరుగులు చేసి భారీ శతకం, రిషభ్ పంత్ 99 పరుగుల విధ్వంసక బ్యాటింగ్‌తో కోలుకున్న టీమిండియా అనూహ్యంగా ఆఖరి సెషన్‌లో ఆలౌట్ అయ్యింది. మొత్తంగా 105 బంతులు ఎదుర్కొన్న పంత్, రూర్కే బౌలింగ్ 99 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద బౌల్డ్ అయ్యాడు. వీరిద్దరూ నిష్క్రమించిన తర్వాత టీమిండియా టపటపా వికెట్లు కోల్పోయింది. కేఎల్ రాహుల్ 12 పరుగులు, రవీంద్ర జడేజా 5 పరుగులు, రవిచంద్రన్ అశ్విన్ 15 పరుగులు, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు ఒక్క పరుగూ లేకుండానే పెవిలియన్‌కు క్యూ కట్టారు. కులదీప్ యాదవ్ 6 పరుగులతో అజేయంగా నిలవగా, టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 462 పరుగులు చేసి ఆలౌట్ అయింది. న్యూజిలాండ్ పేసర్లు విలియం ఓ రూర్కే 9/23, మ్యాట్ హెన్రీ 102/3తో విజృంభణతో టీ సెషన్ తర్వాత 462 పరుగులకే రోహిత్ సేన కుప్పకూలింది. దీంతో న్యూజిలాండ్‌పై 106 పరుగుల ఆధిక్యంలో టీమిండియా ఉంది. కాగా భారత్-కివీస్ మధ్య బుధవారం మొదలు కావాల్సిన మ్యాచన తొలి రోజు వర్షం కారణంగా టాస్ పడకుండానే ముగిసిపోయింది. ఈ క్రమంలో గురువారం వాన తెరిపివ్వగా టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ చేసి బోర్లా పడింది. పేసర్లకు అనుకూలిస్తునన పిచ్‌పై పరుగులు రాబట్ట లేక 46 స్కోరుకే ఆలౌట్ అయింది. అనంతరం న్యూజిలాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా 402 పరుగులు చేసి 356 స్కోరుతో ఆధిక్యంలో నిలిచింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో భారత్ బ్యాటర్లు మెరుగ్గా రాణించారు. ఓపెనర్లలో యశస్వి జైస్వాల్ 35 పరుగులతో ఫర్వాలేదనిపించగా, కెప్టెన్ రోహిత్ శర్మ 52 పరుగులు, వన్‌డౌన్ బ్యాటర్ కోహ్లీ 70 పరుగులతో అర్ధ శతకాలు చేశారు. ఈ క్రమంలో శనివారం నాటి నాలుగో రోజు ఆటలో టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ సర్ఫరాజ్ విశ్వరూపం ప్రదర్శించాడు. ఆట పూర్తయ్యే సరికి కివీస్ విజయానికి 107 పరుగులు, టీమిండియా 10 వికెట్ల దూరంలో నిలిచాయి.


## వాణిజ్యం

## టెక్ మహీంద్రా లాభం రూ.1,250 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ప్రముఖ ఐటి సంస్థ టెక్ మహీంద్రా రెండో త్రైమాసిక ఫలితాలను శనివారం ప్రకటించింది. లాభాల్లో అదరగొట్టింది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం 153.1శాతం పెరిగి రూ.1,250 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.493.9 కోట్లుగా ఉంది. ఆదాయం కూడా పెరిగిందని టెక్ మహీంద్రా తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీఆదాయం రూ.13,313.2 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.12,863.9 కోట్లతో పోలిస్తే 3.49శాతం వృద్ధి నమోదైంది. ఈ సందర్భంగా షేర్లపై మధ్యంతర డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది. అర్హులైన షేర్‌హోల్డర్లకు ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.15 చొప్పును డివిడెండ్ చెల్లించాలని బోర్డు నిర్ణయించింది. దీని రికార్డు తేదీని ఇంకా ప్రకటించలేదు. రానున్న త్రైమాకంలోనూ మెరుగైన వృద్ధి నమోదు చేయనున్నట్లు కంపెనీ సిఇఒ మోహిత్ జోషి ధీమా వ్యక్తంచేశారు. సమీక్షా త్రైమాసికంలో టెక్ మహీంద్రా పుణె ప్రధాన కార్యాలయంలో కొత్తగా 6,653 ఉద్యోగులను నియమించింది. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 1,54,273కు చేరింది.



## గరిష్టాలను చేరిన అమెరికా ఆర్థిక లోటు!



**వాషింగ్టన్, అక్టోబరు 19:** అమెరికా దేశ బడ్జెట్ లోటు గరిష్టాలను చేరుకుంది. సెప్టెంబరు 30 నాటికి ఇది రూ.1,538 లక్షల కోట్లను చేరింది. కోవిడ్ మహమ్మారి కాలంతో పోల్చినా ఈ లోటు అధికంగా నమోదవ్వడం ఆందోళనలు కలిగిస్తుంది. రుణ వడ్డీ, విద్యార్థుల సంక్షేమానికి ఖర్చు వంటివి ఇందుకు కారణమని యుఎస్ ట్రెజరీ విభాగం తెలిపింది. అయితే ఫెడ్ ఇటీవల వడ్డీరేట్లను తగ్గించిన నేపథ్యంలో రానున్న రోజుల్లో ఈ లోటు తగ్గే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. యుఎస్ అధికారిక ట్రెజరీ డేటా ప్రకారం, సెప్టెంబరు 30 నాటికి యుఎస్ ఆర్థిక లోటు 1.83 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంది. ఇది అంతకుముందు 2020-21 కాలంలో గరిష్ఠంగా 1.7 లక్షల కోట్ల డాలర్లుగా ఉండేది. 2023 మధ్యలో బైడెన్ ప్రభుత్వ ప్రతిపాదనలతో యుఎస్‌అత్యున్నత న్యాయ స్థానం విద్యార్థుల రుణాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దాంతో ఆర్థికలోటు మరింత పెరిగినట్లయింది. యుఎస్ ఆర్థిక లోటు స్థూల దేశీయోత్పత్తిలో 6శాతానికి మించిపోయింది. ఆర్థిక మాంద్యం, అంతర్జాతీయ యుద్ధ భయాల కారణంగా 2023లో 6.2శాతం, 2024 సెప్టెంబర్ 30 నాటికి 6.4శాతానికి చేరింది. వడ్డీ చెల్లింపులు కూడా భారీగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ సారి వడ్డీ ఖర్చులు 254 బిలియన్ డాలర్లు పెరిగి 1.1 లక్షల కోట్ల డాలర్లకు చేరాయి. ఇది గతంలో కంటే 29శాతంఅధికం. జిడిపిలో ఈ వడ్డీ చెల్లింపులు 3.93 శాతంగా ఉన్నాయి. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయాలు 11 శాతం పెరిగాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు ఇటీవల కీలకవడ్డీరేట్లను 25బేసిస్ పాయింట్లు తగ్గించింది. దాంతో రానున్నరోజుల్లో కొంత వడ్డీఖర్చులు తగ్గేఅవకాశంఉంది. దేశీయంగా పెరుగుతున్న అప్పు ఆందోళనకరమే. అయితే ఆ అప్పు మౌలిక సదుపాయాల కల్పనకు వెచ్చిస్తే దాని ప్రతిఫలాలు సమీప భవిష్యత్తులోఉంటాయి. కాబట్టి దాంతో కంగారుపడాల్సిన అవసరంలేదు. దానికి సంబంధించి వడ్డీతో సహాభవిష్యత్తులో అప్పుతీర్చే ప్రణాళికలు ఉంటాయి. కానీ సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వాలు ఒకవేళ అవినీతికిపాల్పడితే దాని కోసం ఇతర సంస్థల నుంచి తీసుకొచ్చిన అప్పు భారంగా మారుతుంది.


## ఇపిఎఫ్ఒ కార్మికశాఖ కీలక నిర్ణయం..

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఉద్యోగుల డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకం కింద ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) సభ్యులందరికీ బీమా ప్రయోజనాలను పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మెరుగు పరిచిన ఈ పథకం రూ.7 లక్షల వరకు జీవిత బీమా రక్షణను అందిస్తుంది. 1976లో ప్రారంభమైన ఈ పథకం ఇపిఎఫ్ఒ సభ్యులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక రక్షణగా నిలుస్తోంది. ఈ స్కీమ్ కింద కనీసంగా రూ.1.5 లక్షలు, గరిష్ఠంగా రూ.6 లక్షల బీమా కవరేజీని 2018లో ప్రవేశ పెట్టారు. ఇది 2021 ఏప్రిల్ వరకు కొనసాగింది. మళ్లీ 2021 ఏప్రిల్ 28 నుంచి పొడిగిస్తూ కనీస బీమా ప్రయోజనాన్ని రూ.2.5 లక్షలకు, గరిష్ఠ కవరేజీని రూ.7 లక్షలకు పెంచారు. అంతేకాకుండా ఈ లబ్ధి పొందాలంటే చివరి 12 నెలలు ఒకే సంస్థలో పని చేసి ఉండాలన్న నిబంధనను కూడా ప్రభుత్వం సడలించింది. వేర్వేరు కంపెనీల్లో పనిచేసి ఉన్నా సరిపోతుంది. ఈ పథకం చెల్లుబాటు ఈ యేడాది ఏప్రిల్ 27తో ముగియగా ఈ ప్రయోజనాన్ని పొడిగిస్తున్నట్లు కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవియా ఇటీవల వెల్లడించారు. ఈ చొరవ ఇప్పుడు 6కోట్లకుపైగా ఇపిఎఫ్ఒ సభ్యులకు రూ.7 లక్షల వరకు జీవిత బీమాను అందిస్తుంది.




## సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతులు పెంపు

**ముంబై, అక్టోబరు 19:** దేశీయ సాఫ్ట్‌వేర్ కంపెనీల ఎగుమతులు పెరుగుతున్నాయి. 2023-24ఆర్థిక సంవత్సరంలో రూ.17.2 లక్షల కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ సేవలను ఇతర దేశాలకు ఎగుమతి చేశారు. దేశీయ కంపెనీలు విదేశాల్లోని వాటి అనుబంధ సంస్థలతో కలిసి ఈ ఘనత సాధించాయి. ఆర్‌బిఐ తెలిపిన వివరాల ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశీయ సాఫ్ట్‌వేర్ కంపెనీల సేవల ఎగుమతులు రూ.200.6 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. 2023-24లో ది రూ.17.2 లక్షల కోట్లకు పెరిగింది. దేశీయ కంపెనీలు విదేశాల్లోని తమ అనుబంధ సంస్థలతో కలిసి ఈ ఘనత సాధించాయి. రూ.17.2 లక్షల కోట్ల నుంచి విదేశీ అనుబంధ సంస్థల సేవలను మినహాయిస్తే కేవలం దేశీయ కంపెనీలే రూ.16 లక్షల కోట్ల విలువైన సేవలను ఎగుమతి చేశాయి. ఇది గతేడాదితో పోలిస్తే 2.8 శాతం ఎక్కువ. భారత కంపెనీలు అధికంగా అమెరికాకు ఈ సేవలను ఎగుమతి చేస్తున్నాయి. మొత్తం భారత కంపెనీల ఎగుమతుల్లో అమెరికా వాటా 53శాతం కాగా, యూరప్ వాటా 31శాతంగా ఉంది. అంతర్జాతీయ అనిశ్చితులు, భౌగోళిక అస్థిరతలు పెరగడం వల్ల యుద్ధ భయాలు నెలకొంటున్నాయి. దాంతో బ్యాంకింగ్ రంగ సంస్థలతో పాటు ఇతర కంపెనీలు సాఫ్ట్‌వేర్ సేవలను అప్‌డేట్ చేయడంలో కొంత వెనుకంజ వేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన ద్రవ్యోల్బణం రేటు కొంత స్థిరంగా కదలాడుతోంది. దాంతో సెంట్రల్ బ్యాంకులు కీలక వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. ఫలితంగా లోన్లు పెరిగి బ్యాంకింగ్ రంగ సంస్థలు తమ సాఫ్ట్‌వేర్ కేటాయింపులకు నిధులు పెంచే అవకాశం ఉంటుంది. దాంతో రానున్న రోజుల్లో సాఫ్ట్‌వేర్ ఎగుమతులు మరింత పెరుగుతాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.




## హిందుస్థాన్ జింక్ లాభాల్లో 35% వృద్ధి

**ముంబై, అక్టోబరు 19:** వేదాంత గ్రూప్ కంపెనీ అయిన హిందుస్థాన్ జింక్ తన సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. రెండవ త్రైమాసికంలో కంపెనీ నికరలాభం యేడాది ప్రాతిపదికన 34.5శాతం పెరిగి రూ.2,327 కోట్లకు చేరుకుంది. గత సంవత్సరం ఇదే సమయంలో కంపెనీ లాభం కేవలం రూ.1,729కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ ఆదాయం యేడాది ప్రాతిపదికన రూ.7,014 కోట్ల నుంచి రూ.8,522 కోట్లకు పెరిగింది. ఈ క్రమంలో కంపెనీ వెండి ద్వారా రూ.1,550 కోట్ల ఆదాయాన్ని పొందగా, ఇతర ఖనిజాల ద్వారా రూ.6,403 కోట్లను ఆర్జించింది. కంపెనీ భారీ లాభాలను చూసిన తర్వాత బ్రోకరేజీలు కూడా ఈ కంపెనీ షేర్లపై దృష్టి సారించాయి. హిందుస్థాన్ కంపెనీ షేర్లు ఈ వారం చివరి రోజుల ఒక్కోటి రూ.507.50 రేటు వద్ద స్థిరపడ్డాయి. ఈ క్రమంలో దేశీయ బ్రోకరేజీ సంస్థ ఆనంద్ రాఠీ కంపెనీ షేర్లను దీపావళికి కొనుగోలు చేసేందుకు అనుకూలంగా ఉన్నాయంటూ బై సిఫార్సును అందించింది. ఈ క్రమంలో బ్రోకరేజ్ కంపెనీ షేర్ల టార్గెట్ ధరను రూ.680-750గా నిర్ణయించింది. ఇదే క్రమంలో షేర్లకు స్టాఫ్ లాస్ ధరను రూ.380గా ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీ ప్రపంచంలో రెండవ అతిపెద్ద జింక్ ఉత్పత్తిదారుగా కొనసాగుతోంది. అలాగే వెండి ఉత్పత్తిలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఉత్పత్తిదారు స్థానాన్ని పొందింది. ఇదే క్రమంలో కంపెనీ బోర్డు సెరెంటికా రెన్యూవబుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థల్లో కనీసం 26శాతం వాటా కొనుగోలుకు రూ.327 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆమోదం తెలిపింది. హిందుస్థాన్ జింక్ దీర్ఘకాలిక విద్యుత్ అవసరాలను తీర్చడానికి పునరుత్పాదక ఇంధన విద్యుత్ ప్రాజెక్టును అమలు చేయడానికి సెరెంటికా రెన్యూవబుల్ స్థాపించబడింది.




## హెచ్‌డిఎఫ్‌సి నికర లాభం రూ.16,821 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ప్రైవేట్ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో స్టాండలోన్ ప్రాతిపదికన రూ.16,821 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. గతేడాది ఇదే సమయంలో రూ.15,976 కోట్లతో పోలిస్తే ఇది 5శాతం మేర వృద్ధి చెందింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంకు మొత్తంఆదాయం కూడా రూ.78,406 కోట్ల నుంచి రూ.85,500కోట్లకు పెరిగినట్లు బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. వడ్డీ ఆదాయం రూ.67,698 కోట్ల నుంచి రూ.70,017 కోట్లకు పెరిగినట్లు పేర్కొంది. నికరంగా రూ.30,110 కోట్లు వచ్చినట్లు తెలిపింది. బ్యాంకు స్థూల ఎన్‌పిఎలు 1.34 శాతం నుంచి 1.36శాతానికి పెరగ్గా, నికర ఎన్‌పిఎలు కూడా 0.35శాతం నుంచి 0.41శాతానికి చేరినట్లు తెలిపింది. ఏకీకృత ప్రాతిపదికన బ్యాంకు 6శాతం వృద్ధితో రూ.17,826 కోట్లు లాభాన్ని నమోదు చేసింది. అదేవిధంగా ప్రైవేట్ బ్యాంకు అయిన కోటాక్ మహీంద్రా బ్యాంకు రెండో త్రైమాసికంలో 5శాతం వృద్ధిని నమోదు చేసింది. స్టాండలోన్ ప్రాతిపదికన రూ.3,344 కోట్ల లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో బ్యాంకు లాభం రూ.3,191 కోట్లుగా ఉంది. మొత్తం ఆదాయం కూడా రూ.13,507 కోట్ల నుంచి రూ.15,900 కోట్లకుపెరిగినట్లు తెలిపింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.